21-11Pg1exHMNWJQETV 1 ONG_21-11Pg1exHMNWJQETV.qxd 21/Nov/25 12:15 AM Page 1

వాణిజ్య నవలలు మా సంస్కృతి

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు

కపిల్ చిట్స్ తోడుంటే కనక మహాలక్ష్మి మీ వెంటే

KAPIL GROUP కపిల్ చిట్స్ 45 Years

Visit Us: www.kapilchits.com

కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

21-11-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 290 పేజీలు: 12 వెల: 6.50

## రాష్ట్రపతి, గవర్నర్‌లకు గడువు విధించలేం



### బిల్లుల ఆమోదంపై స్పష్టం చేసిన సుప్రీంకోర్టు

### రాష్ట్రపతి రిఫరెన్స్‌పై విచారణ జరిపిన ధర్మాసనం

### బిల్లులు దీర్ఘకాలం పెండింగ్ సరికాదు.. పునః పరిశీలనకు పంపకుండా నిలిపివేయరాదు.. అత్యవసరమైతేనే సుప్రీం జోక్యం: సిజెఐ గవాయ్ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, నవంబరు 20:** పార్లమెంట్ లేదా అసెంబ్లీలు తీర్మానం చేసిన బిల్లులను ఆమోదించడానికి రాష్ట్రపతి లేదా గవర్నర్లకు నిర్దిష్ట గడువు విధించలేమని దేశ అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. రాష్ట్ర శాసనసభలు ఆమోదించి పంపిన బిల్లులకు సమ్మతి తెలిపే విషయంలో గవర్నర్లకు, రాష్ట్రపతికి న్యాయస్థానం గడువు విధించడంపై.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 143 కింద దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము సంధించిన ప్రశ్నలకు సుప్రీంకోర్టు సమాధానమిచ్చింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200/201 కింద బిల్లులకు అనుమతి ఇవ్వడంపై రాష్ట్రపతి, గవర్నర్ నిర్ణయాలకు న్యాయస్థానం >>2

## పద్మావతి అమ్మవారిని దర్శించిన రాష్ట్రపతి ముర్ము

**తిరుచానూరు, నవంబరు 20 ప్రభాతవార్త :** తిరుచానూరు పద్మావతి అమ్మవారిని భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న రాష్ట్రపతిని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత, టిటిడి ఇఒ అనిల్ కుమార్ సింఘాల్, దేవాదాయ శాఖ కార్యదర్శి శ్రీహరి జవహర్‌లాల్, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడు, జెఇఒ వీరబ్రహ్మం, సివిఅండ్ఎస్ఓ మురళీకృష్ణ, అర్చకులు బాబుస్వామి ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతంపలికారు. ముందుగా ధ్వజస్తంభానికి నమస్కరించి అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. తర్వాత ఆశీర్వాద మండపంవద్ద దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ రాష్ట్రపతికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, అనంతపురం డిఐజి సీమోషీ ఘోష్, టిటిడి బోర్డు సభ్యులు జి.భానుప్రకాశ్ రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్, డిఎస్పీ ప్రసాద్, సిఐ సునీల్ కుమార్, ఎవియస్ ధాకృష్ణమూర్తి ఎస్సై సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.




గురువారం తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్రపతి ముర్ము

# 24 నుంచి 'రైతన్నా.. మీకోసం'

### వ్యవసాయంలో పంచసూత్రాలపై ఏడురోజులపాటు కార్యక్రమాలు

### అగ్రిటెక్‌పై రైతుల్లో చైతన్యం తెద్దాం

### వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులతో సిఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్



**విజయవాడ, నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయ రంగంలో పెనుమార్పుల ద్వారా సాగును లాభసాటి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోంది. ఇందులో భాగంగా పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాలపై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో ఈ నెల 24 నుంచి కార్యక్రమాలు చేపట్టనుంది. 24వ తేదీ నుంచి 29వ ప్రతీరైతు ఇంటికి ప్రజా ప్రతినిధులు, అధికారులు వెళ్లనున్నారు. డిసెంబర్ 3వ తేదీన రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్ షాపులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాలు, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొననున్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతో పాటు రైతు సేవా కేంద్రాల సిబ్బంది సహా 10 వేలమందితో ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నదాతల సంక్షేమం కోసం, సాగు విధానంలో తీసుకురావాల్సిన మార్పులపై ముఖ్యమంత్రి ప్రకటించిన పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించే అంశంపై టెలీకాన్ఫరెన్స్‌లో ఆయా శాఖలకు దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలో క్షేత్ర స్థాయిలో నిర్వహించాల్సిన కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి మీకోసం రైతన్నా పేరుతో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ఈ కార్యక్రమంలో కీలక భూమిక పోషించనుంది.

ఈ సందర్భంగా టెలీకాన్ఫరెన్స్‌లో సిఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. "17 నెలలుగా రైతుల్ని, వ్యవసాయాన్ని ముందుకు ముందుకెళ్తున్నాం. ఇప్పటికే అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ కింద దాదాపు 46.50 లక్షల మందికి పైగా రైతులకు రెండు విడతలుగా రూ.14 వేలు జమ చేశాం. రెండు విడతల్లో కలిపి రూ.6,310 కోట్లు రైతులకుచెల్లించాం. బిందుసేద్యానికి అధిక ప్రాధాన్యంఇస్తున్నాం. పొలం పిలుస్తోంది కార్యక్రమం కూడా చేపడుతున్నాం. ఇలాంటి >>2

## టెండర్లు ఎలా కేటాయించారు?

### కల్తీనెయ్యి వచ్చినా కేసు ఎందుకు నమోదు చేయలేదు?

### మాజీ చైర్మన్ సుబ్బారెడ్డిని ప్రశ్నించిన సిట్



**తిరుపతి,నవంబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో లడ్డూల తయారీకి 2020-24మధ్యకాలంలో టెండర్లు ఏ ప్రాతిపదికన పిలిచారు,టెండర్లలో పాల్గొన్న డెయిరీ యాజమాన్యం, కాంట్రాక్టర్లు ఎవరు అనే కోణంలో టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని సిబిఐ సిట్ అధికారులు ప్రశ్నించినట్లు తెలిసింది. ఇప్పటికే నిందితుల రిమాండ్ రిపోర్టు ఆధారాలతో గురువారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోని నివాసంలో సుబ్బారెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించడంవిశేషం. లడ్డూప్రసాదంతయారీలో కల్తీనెయ్యి >>2

# సమర్థ నాయకుడు మోడీ

### ఆయన సహకారంతోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి

### నితీష్ నేతృత్వంలో బీహార్ కూడా అదే తీరు

### కొత్త సర్కార్ ప్రమాణ స్వీకారానికి హాజరైన సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్



గురువారం పాట్నాలో ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తదితరులతో సిఎం చంద్రబాబు

**విజయవాడ, నవంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని మోడీ సహకారంతో ఎపి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మోడీ బలమైననాయకుడు అనే భావన ప్రపంచమంతా ఉందన్నారు.. దేశంలో సుస్థిర ప్రభుత్వం ఉంది, పెట్టుబడులు పెట్టొచ్చనే ధైర్యాన్ని పారిశ్రామికవేత్తల్లో కలిగించారన్నారు. బీహార్‌లో ప్రజలు ఇటీవల ఇచ్చిన ఎన్నికల తీర్పు ప్రధాని నాయకత్వాన్ని మరింత బలపరుస్తుందన్నారు. ప్రధాని సహకారంతో నితీష్‌కుమార్ నేతృత్వం బీహార్ అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. ఎన్డీఏ కూటమి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వాలన్ని పరస్పర సహకారంతో అభివృద్ధి సాధిస్తాయనే ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. 2024 ఎన్నికల్లో ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారు. విధ్వంస పాలనకు చరమగీతం పలికారు. 94శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమి ప్రభుత్వాన్ని గెలిపిం >>2



గురువారం హైదరాబాద్‌లోని సిబిఐ కోర్టుకు హాజరైన మాజీ సిఎం వైఎస్ జగన్

## హైదరాబాద్‌లో సిబిఐ కోర్టుకు హాజరైన జగన్

**విజయవాడ, నవంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హైదారాబాద్‌లోని సిబిఐ స్పెషల్ కోర్టుకు విచారణ కోసం హాజరయ్యారు. గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో బేగంపేట ఎయిర్‌పోర్టుకు వచ్చిన ఆయన నేరుగా అక్కడి నుంచి నాంపల్లిలోని కోర్టుకు చేరుకున్నారు. జగన్ కోర్టు హాల్‌లో కేవలం ఐదు నిమిషాలు మాత్రమే కూర్చున్నారు. న్యాయమూర్తి ముందు హాజరయ్యారు. ఈ సందర్భంగా మీరేమైనా చెప్పదల్చు >>2

# 5 జిల్లాల్లో టెక్స్‌టైల్ పరిశ్రమలు


### - రాష్ట్ర చేనేత, జౌళి మంత్రి సవిత



**విజయవాడ, నవంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఐఐ భాగస్వామ్య సదస్సులో కుదిరిన 8 ఒప్పందాలతో ఐదు జిల్లాల్లో టెక్స్‌టైల్స్ పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. విశాఖ, చిత్తూరు, గుంటూరు, శ్రీసత్యసాయి, అనకాపల్లి జిల్లాల్లో పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడిదారులు ముందుకొచ్చారన్నారు. వీటి ద్వారా 6,460 మందికి ఉద్యోగాలొచ్చే అవకాశాలున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించారు.

టెక్నికల్ టెక్స్‌టైల్స్, రీసైక్లింగ్, గార్మెంట్స్, సిల్క్, అపెరల్ రంగాల్లో పెట్టుబడులు రానున్నాయన్నారు. విశాఖపట్నంలో ఫిన్లాండ్‌కు చెందిన ఇన్ఫినిటెడ్ ఫైబర్ సంస్థ రూ.4వేల కోట్లు,ఎంవీఆర్ టెక్స్‌టైల్స్ రూ.105.38 కోట్లు, చిత్తూరు జిల్లా గంగ్రాజుపల్లిలో బెంగుళూరుకు చెందిన జీనియస్ ఫిల్టర్స్ సంస్థ రూ.120 కోట్లు, శ్రీసత్యసాయి జిల్లా, హిందూపురంలో అరవింద్ అపెరల్ పార్క్ సంస్థ రూ.20 కోట్లు,గుంటూరులో వామిని ఓవర్సీస్ ప్రైవేటు లిమిటెడ్ రూ.35 కోట్లు,అనకాపల్లిలో బీక్యూ టెక్స్‌టైల్స్ సంస్థ రూ.10 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయని పేర్కొన్నారు.





గురువారం తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించడానికి వచ్చిన రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలకటానికి వచ్చిన హోంమంత్రి అనిత, మంత్రి రామనారాయణ రెడ్డి, టిటిడి ఇఒ సింఘాల్ తదితరులు

# సమర్థ నాయకుడు మోడీ

>> చారు. ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. రాష్ట్ర సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామన్నారు. బీహార్ సిఎంగా నితీష్ కుమార్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల సిఎంలు, కేంద్ర మంత్రులు, బిజెపి అగ్రనేతలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఉత్తరప్రదేశ్, మహరాష్ట్ర సిఎంలు యోగి ఆదిత్యనాథ్, దేవేంద్ర ఫడ్నవిస్‌లను మర్యాద పూర్వకంగా కలిశారు. కేంద్ర మంత్రి అర్జున్ రాం మేఘావాల్, బిజెపి అగ్ర నేత రవిశంకర్ ప్రసాద్, బీహార్ రాష్ట్రంలోని బిజెపి, జెడియూకు చెందిన పలువురు నేతలతో సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సమావేశమయ్యారు ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఎపి అభివృద్ధిలో అందరి సహకారం అవసరమన్నారు. సిఐఐ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సును జయప్రదమైందన్నారు. 45 దేశాల్లో మన సమ్మిట్ చర్చనీయాంశమైందంటే, విశాఖ పేరు మార్మోగుతోందంటే టీం వర్క్‌తోనే ఇది సాధ్యమైంది. ఈ సదస్సులో అర్ధవంతమైన, విజ్ఞానవంతమైన చర్చలు జరిపామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నాటి నుంచే పారిశ్రామికాభివృద్ధి మీద దృష్టిపెట్టి పనిచేస్తున్నామన్నారు. వివిధ సంస్థలకు పెద్ద ఎత్తున అనుమతులు ఇచ్చింది. ఈ క్రమంలో విశాఖ భాగస్వామ్య సదస్సుతో సంబధం లేకుండానే సుమారుగా రూ. 10 లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఎపిపై పారిశ్రామిక వర్గాల్లో నమ్మకం కలగడానికి ఇదే నిదర్శనం అని అన్నారు.. వివిధ దేశాల వారు రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందాల విలువ రూ. 13 లక్షల కోట్లకు పైగా చేరడంతో అంచనాలను 100 శాతం చేరుకోవడంతోపాటు... అదనంగా మరో 30 శాతం మేర పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చేలా మార్గం సుగమం అయిందని సిఎం చంద్రబాబు అన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం సహకారం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కింజరపు రామ్మోహననాయుడు పాల్గొన్నారు. నితీష్ కుమార్ ప్రమాణ స్వీకారానికి పట్నాకు ప్రత్యేక విమానం చేరుకున్న సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కే అక్కడి ఎన్‌డిఎ కూటమి పక్షాలు ఘన స్వాగతం పలికాయి,.రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారు సాదరంగా కార్యక్రమానికి ఆహ్వానించారు.

## తెలుగులో మాట్లాడండి: కలెక్టర్‌కు తెలంగాణ సిఎం రేవంత్ సూచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు20:** వీడియో కాన్ఫరెన్స్ జరుగుతుండగా ఒక కలెక్టర్ ఆంగ్లంలో వివరాలు తెలియజేస్తుండగా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగులో మాట్లాడాలని సూచించారు. మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా మహిళా సమాఖ్యలు, స్వయం సహాయక సంఘాల సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆంగ్లంలో వివరాలు వెల్లడించే ప్రయత్నం చేయగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలుగజేసుకుని తెలుగులో మాట్లాడాలని అన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో స్వయం సహాయక సంఘాల సభ్యులు కూడా ఉన్నారని, వారందరికీ అర్థమయ్యేలా వీలైనంత వరకు తెలుగులో మాట్లాడాలని ఆయన సూచించారు. దీంతో కలెక్టర్ గరిమ తెలుగులో వివరాలు వెల్లడించారు.

## ప్రియాంక భర్త రాబర్ట్ వాద్రాపై ఇడి ఛార్జిషీట్

**న్యూఢిల్లీ, నవంబరు 20:** యూకేకు చెందిన ఆయుధ వ్యాపారి సంజయ్ భండారీ కి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ప్రముఖ వ్యాపార వేత్త, వయనాడ్ ఎంపీ ప్రియాంకా గాంధీ భర్త రాబర్ట్ వాద్రా పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీట్ దాఖలు చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఛార్జిషీట్‌ను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టుకు సమర్పించింది. కాగా, యూకేకు చెందిన ఆయుధాల కన్సల్టెంట్ సంజయ్ భండారీ కి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో రాబర్ట్ వాద్రాను ఈడీ విచారించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది జులైలో ఆయన వాంగ్మూలాన్ని రికార్డు చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా వాద్రాపై ఛార్జిషీట్ దాఖలు చేసింది.

# 24 నుంచి 'రైతన్నా.. మీకోసం'

>> వాటితో పాటు వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా అన్నదాతలకు మరింత మేలు చేకూర్చేలా పంచ సూత్రాలను ప్రకటించాం. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్ధతు అనే అంశాలతో పంచ సూత్రాల విధానాన్ని చేపట్టాం. ఈ పంచసూత్రాలను ప్రతి రైతుకే కాకుండా రైతు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలి. రైతులతో పాటు పాడి రైతులు, పౌల్ట్రీ, గొర్రెల పెంపకం దారులు, ఆక్వా, ఉద్యాన, సెరీ కల్చర్ రైతలకూ అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమాన్ని రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది ముందుండి చేపట్టాలి. దీంతో పాటు వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించాలి. ప్రతి రైతు సేవా కేంద్రాల్లో యాక్షన్ ప్లాన్ చేయాలి" అని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**ప్రకృతి సేద్యం... అగ్రిటెక్ విధానాలతో కలిగే లాభాలు వివరించాలి**

"రైతులకు వ్యవసాయం గిట్టుబాటు అయ్యేలా ఆధునిక పద్ధతుల ద్వారా పంటలకు మరింత విలువ జోడించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇంటింటికీ వెళ్లి వివరించాలి. శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతుకు గిట్టుబాటు అవుతుంది. ప్రకృతి సేద్యాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నాం. దీని వల్ల భూసార రక్షణతో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఇప్పటికే ఆయా ఉత్పత్తులకు సర్టిఫికేషన్‌తో పాటు ట్రేసబిలిటీ చేస్తున్నాం. రైతు బజార్లలోనూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మరింత ప్రమోట్ చేయాలి. కడపలో ప్రకృతి సాగును కూడా పరిశీలించాను... ఆ సాగు రైతులు చాలా సంతృప్తిగా ఉన్నాయి. ప్రైవేట్ ఎరువుల షాపుల కంటే గ్రోమోర్ కేంద్రాల్లోని ఎరువుల ధర తక్కువగా ఉంది. రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తే ఉత్పత్తులకు మేలు కలుగుతుంది. రైతుల ఏ పంటలు సాగు చేశారు... వారికి ఎటువంటి సాయం కావాలనేది నేరుగా తెలుసుకోవాలి. సాగులో పురుగుమందుల వినియోగం వల్ల జరిగే నష్టాలను రైతులకు స్పష్టంగా అర్థమయ్యేలా వివరించాలి. దీంతో పాటు తక్కువ వినియోగం వల్ల కలిగే లాభాలను, సేంద్రీయ సేద్యం ద్వారా పండించిన ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్ ఏ స్థాయిలో ఉందనేది వివరించాలి. పూర్తి వాటర్ మేనేజ్మెంట్ ద్వారా రిజర్వాయర్లను నింపగలిగాం. అలాగే సమర్థ నీటి నిర్వహణ, భూసార పరీక్షలు, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం ఇస్తున్న మద్దతు వంటి విషయాలను రైతులకు చెప్పాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గడువు విధించలేం

>> ఎటువంటి గడువులను విధించలేమని పేర్కొంది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ నేతృత్వంలోని జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ ఎ.ఎస్. చందూర్‌కర్ ధర్మాసనం.. బిల్లుల ఆమోదంపై గడువును విధించడం రాజ్యాంగానికి వ్యతిరేకం అవుతుందని స్పష్టం చేసింది. బిల్లులను ఆమోదించే విషయంలో గవర్నర్ల చర్యలు న్యాయ సమీక్ష పరిధిలోకి రావని, ఆ బిల్లు చట్టంగా మారిన తర్వాతే న్యాయ సమీక్షను అభ్యర్థించవచ్చని కోర్టు ఉద్ఘాటించింది. తమిళనాడు గవర్నర్ కేసులో సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం గతంలో ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఈ రాజ్యాంగపరమైన చిక్కులు తలెత్తాయి. ముఖ్యంగా ఆ తీర్పు ద్వారా రాష్ట్రపతి, గవర్నర్లకు బిల్లులు ఆమోదించడానికి గడువు విధించింది. దీంతో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రాజ్యాంగంలోని ఆర్టికల్ 143 కింద సుప్రీం కోర్టు అభిప్రాయాన్ని కోరుతూ రిఫరెన్స్ పంపారు. ఆర్టికల్ 361 ప్రకారం రాష్ట్రపతి లేదా గవర్నర్‌లు తమ అధికారాల నిర్వహణ విషయంలో ఏ కోర్టుకు జవాబుదారీగా ఉండరని ఉదహరించారు. అలాగే ఆర్టికల్ 200 కింద బిల్లును తన ముందు ఉంచినప్పుడు.. మంత్రుల మండలి అందించే సహాయం, సలహాకు గవర్నర్ కట్టుబడి ఉంటారా? అని కోర్టును ప్రశ్నించారు.

**గవర్నర్లకు విచక్షణ.. కానీ అపరిమిత అధికారం కాదు**

దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం గురువారం రోజు కీలక తీర్పును ఇచ్చింది. ముఖ్యంగా సుప్రీంకోర్టు తన తీర్పులో.. పెండింగ్ బిల్లుల ఆమోదానికి సంబంధించి గడువు విధించడం రాజ్యాంగానికి విరుద్ధమని తేల్చి చెప్పింది. అలాగే గవర్నర్ల అధికారాలపై పూర్తి స్పష్టతను ఇచ్చింది. కారణం చెప్పకుండా గవర్నర్లు బిల్లులను వెనక్కి పంపలేరని ధర్మాసనం వివరించింది. "గవర్నర్లు తమ అపరిమిత అధికారాలను వినియోగించలేరు. ఆర్టికల్ 200 కింద వారికి విచక్షణ అధికారం ఉంటుంది. కానీ ఆ విచక్షణ హేతుబద్ధంగా ఉండాలి" అని కోర్టు వివరించింది.

# టెండర్లు ఎలా కేటాయించారు?

>> వినియోగించారనే సంచలనంపై సిట్ చేపట్టిన లోతైన విచారణలో క్లైమాక్స్‌లో మాజీ ఛైర్మన్ వైవిని ప్రశ్నించారు. ఏమేరకు నిబంధనలు పాటించి నెయ్యిసరఫరాకు టెండర్లు పిలిచారు, టెండర్లలో పాల్గొన్న ఐదుసంస్థలు, కాంట్రాక్టర్లతో ఎలా పరిచయాలు, ఆ తరువాత కల్తీ నెయ్యి వచ్చిందని తెలిసినా ఎందుకు కేసు నమోదు చేయలేదు అనే కోణంలో ప్రశ్నలు వేసి సమాచారం రాబట్టినట్లు తెలిసింది. ఇప్పటికే సిట్ బృందం టిటిడి మార్కెటింగ్, కొనుగోలు విభాగం, పోటు విభాగం నుండి సేకరించిన సమాచారంతోబాటు వైవి పిఎ చిన్నఅప్పన్న నుండి రాబట్టిన కీలక ఆధారాలతో ఆరుగంటలకుపైగా విచారణ చేశారు. కొన్ని వివరాలు సేకరించారనేది తెలిసింది. చిన్నఅప్పన్నను టిటిడి వ్యవహారాల్లో ఎందుకు కలగజేసుకోమ్మన్నారు, దాని వెనుక లబ్ధి ఏపాటిది అనేవిచారణ చేయడంతో సుబ్బారెడ్డి సాధారణ సమాధానాలు ఇచ్చారనేది తెలిసింది. లడ్డూప్రసాదాల తయారీకి ఎంత కాలంగా కల్తీనెయ్యి వినియోగించారు?అసలు నెయ్యిసరఫరా చేయాల్సిన సంస్థలు, కాంట్రాక్టర్ల స్థానంలో మరొకరు సరఫరా చేశారనేది తెలిసినా ఎందుకు ఉదాసీనంగా ఉన్నారనే ప్రశ్నలకు అధికారులు పర్యవేక్షించే వాటిపై బోర్డు కలగజేసుకోలేదనేది ట్విస్ట్ వచ్చిందనేది తెలుస్తోంది. మౌనంగా కల్తీనెయ్యినే లడ్డూలకు వినియోగించాల్సిన అవసరం ఏముందనేది విచారణ చేపట్టినట్లు సమాచారం. మరీ ఇప్పుడు సిట్ తీసుకోబోయే చర్యలు ఏంటనేది ఉత్కంఠగా మారింది.



సిబిఐ కోర్టునుంచి బయటకు వస్తున్న జగన్ అభిమానులకు అభివాదం చేస్తున్న దృశ్యం

# సిబిఐ కోర్టుకు హాజరైన జగన్

>> కున్నారా అని జగన్‌ను సిబిఐ కోర్టు న్యాయమూర్తి అడిగారు. అందుకు జగన్ తరఫు న్యాయవాది నో అని జవాబు చెప్పారు. ఆపై జగన్ వ్యక్తిగత హాజరును న్యాయస్థానం రికార్డు చేసింది. అటెండెన్స్ పూర్తి అయిన తరువాత కోర్టు నుండి జగన్ బయటకు వెళ్లిపోయారు. జగన్ రాక నేపథ్యంతో హైదరాబాద్ నాంపల్లి కోర్టు వద్ద పోలీసులు భారీగా భద్రత ఏర్పాటు చేశారు. కోర్టుకు వచ్చే 2 మార్గాలను ఆధీనంలోకి తీసుకుని.. న్యాయవాదులకు మాత్రమే లోపలికి అనుమతించారు. కోర్టు ప్రక్రియ పూర్తి కావడంతో ఆయన లోటస్‌పాండ్‌కు బయల్దేరారు. ఈ కేసులో 2013 సెప్టెంబరు నుంచి జగన్ మధ్యంతర బెయిల్‌పై ఉన్న విషయం తెలిసిందే. కోర్టుకు వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని జగన్ చేసిన అభ్యర్థనను సిబిఐ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆరేళ్లుగా జగన్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరవడం లేదని, ఈ కేసుల్లో డిశ్చార్జి పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందున ప్రత్యక్షంగా హాజరవ్వాలని సిబిఐ తెలిపింది. దీంతో ఈ నెల 21లోగా వ్యక్తిగతంగా హాజరవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఒకరోజు ముందే ఆయన కోర్టుకు హాజరయ్యారు.

## కోర్టు తీర్పులను కేంద్రం ఉల్లంఘించడం సరికాదు

### సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్

**న్యూఢిల్లీ, నవంబరు 20:** కోర్టు తీర్పులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చట్టాలు తీసుకురావడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పుబట్టింది. కోర్టు తీర్పులను పక్కనబెట్టే అధికారం పార్లమెంట్ కు లేదని పేర్కొంది. ఈమేరకు 2021 లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ట్రైబ్యునళ్ల సంస్కరణ చట్టంపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చట్టంతో ఫిల్మ్ సర్టిఫికేషన్ ట్రైబ్యునల్‌తో పాటు పలు ట్రైబ్యునళ్లు రద్దయ్యాయని మద్రాస్ బార్ అసోసియేషన్ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ట్రైబ్యునళ్ల సంస్కరణ చట్టం అమలును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వాదనలు వినిపించింది. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో న్యాయస్థానం కొట్టివేసిన చట్టాలకు వాటి నిబంధనల్లో స్వల్ప మార్పులు చేసి కొత్త చట్టాలు తీసుకురావడం రాజ్యంగ విరుద్ధమని అన్నారు. ఈ కేసును విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని ప్రభుత్వం తరఫున వాదనలు వినిపిస్తున్న న్యాయవాది కోరగా సీజేఐ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసు ప్రాధాన్యతను బట్టి అవసరమైతే తామే విస్తృత ధర్మాసనానికి బదిలీ చేస్తామని చెప్పారు. దీంతో ప్రభుత్వ న్యాయవాది విచారణకు వాయిదా కోరగా సిజెఐ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నేను పదవీ విరమణ పొందే వరకూ ఈ కేసులో తీర్పు రావద్దని కోరుకుంటున్నారా?' అంటూ ప్రభుత్వ న్యాయవాదిని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం కోర్టు తీర్పులను ఉల్లంఘించడం సరికాదని పేర్కొంటూ.. ట్రైబ్యునళ్ల సంస్కరణ 2021 చట్టంలోని కీలక నిబంధనలను కొట్టివేస్తూ సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్ తీర్పు వెలువరించారు.

## కట్టలు తెంచుకున్న జగన్ మద్దతుదారుల అభిమానం

**బేగంపేట నవంబరు 20,ప్రభాతవార్త:** అక్రమాస్తుల కేసులో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గురువారం నగరానికి వచ్చిన వేళ బేగంపేట విమానాశ్రయం వద్ద వైఎస్సార్సీ శ్రేణులు పెద్ద ఎత్తున హంగామా చేసారు. కట్టలు తెంచుకున్న అభిమానంతో వారు విమానాశ్రయానికి ఊహించని స్థాయిలో చేరుకోవడం, సిఎం, సిఎం అంటూ నినాదాలు చేస్తూ విమానాశ్రయంలోనికి చొచ్చుకుని వెళ్లేందుకు ప్రయత్నించడంతో ముందుగా పోలీసులు, వైఎస్సార్సీ శ్రేణుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. అయినా వైఎస్సార్సీ శ్రేణులు రెచ్చిపోవడంతో పోలీసులు స్వల్పంగా లాఠీ ఛార్జి చేయాల్సి వచ్చింది. గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో బేగంపేట చేరుకున్న వైఎస్ జగన్ గురువారం ఉదయం గం 10.51నిలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనతో పాటు ప్రత్యేక విమానంలో మాజీ మంత్రులు పేర్నివెంకట్రామయ్య(నాని), ధర్మాన కృష్ణదాస్ తదితరులు రాగా బేగంపేట విమానాశ్రయంలో మాజీ మంత్రులు రామచంద్రారెడ్డి, మేరుగ నాగార్జున, విడదల రజనీ, ఎంపీ ఎస్ వి మోహన్ రెడ్డి, ఎమ్మెల్యేలు పి. రామకృష్ణారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ తదితరులు జగన్‌కు ఘన స్వాగతం పలికారు. జగన్ నాంపల్లిలోని సిబిఐ ప్రత్యేక న్యాయస్థానానికి హాజరవుతున్నారంటూ వైసీపీ నాయకులు క్యాడర్‌కు సమాచారం అందించడంతో పెద్ద ఎత్తున శ్రేణులు బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని జై జగన్, సీఎం, సీఎం, రప్పా రప్పా వంటి నినాదాలు చేసారు. ఉదయం గం 10.51నిలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉదయం గం11.11నిలకు బేగంపేట విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో నాంపల్లిలోని సిబిఐ ప్రత్యేక న్యాయస్థానానికి బయలు దేరి వెళ్లారు.

## చుక్కా రామయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని నిరూపించిన విద్యావేత్త చుక్కా రామయ్య అని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. ఐఐటి శిక్షణ ద్వారా దశాబ్దాల పాటు ఎందరో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది ఐఐటి రామయ్యగా గుర్తింపు పొందారన్నారు. చుక్కా రామయ్య పుట్టినరోజు సందర్భంగా ఆయనకు సిఎం శుభాకాంక్షలు తెలియచేశారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో మరెన్నో పుట్టిన రోజులు చేసుకోవాలని ఆకాంక్షించారు.

## దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి మా వద్ద లేరు

### హైకోర్టుకు తెలిపిన పోలీసులు

**విజయవాడ, నవంబరు 20,ప్రభాతవార్త ప్రతినిధి:** మావోయిస్టులు దేవ్‌జీ,మల్లా రాజిరెడ్డిని కోర్టులో హాజరుర్చేలా పోలీసులను ఆదేశించాలంటూ దాఖలైన హెబియస్ కార్పస్ పిటీషన్‌పై హైకోర్టుకు విచారణ జరిగింది. వారిద్దరూ తమ వద్ద లేదని పోలీసులు ఉన్నత నాయస్థానానికి తెలిపారు. అరెస్ట్ చేసిన ఇతర మావోయిస్టులను సంబంధిత మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చినట్లు పేర్కొన్నారు. దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి పోలీసుల వద్ద ఉన్నారనేందుకు ఆధారాలను కోర్టు ముందు ఉంచాలని పిటీషనర్లను హైకోర్టు ఆదేశించింది. మావోయిస్టు కీలక నేతలు తమ ఆధీనంలో ఉన్నారని పోలీసులు ప్రెస్ స్టేట్ మెంట్ ఇచ్చారని పిటీషనర్‌తరపు న్యాయవాది తెలిపారు. ప్రెస్ స్టేట్‌మెంట్‌ను కోర్టు ముందు ఉంచుతామన్నారు. ఇరువైపులా వాదనలువిన్న హైకోర్టు తదుపరివిచారణను శుక్రవారం వాయిదా వేసింది.

## నేడు పుట్టపర్తి రానున్న మహారాష్ట్ర సిఎం ఫడ్నవిస్

**పుట్టపర్తి, నవంబరు 20, ప్రభాతవార్త:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలలో పాలుపంచుకునేందుకు శుక్రవారం పుట్టపర్తికి రానున్నట్లు అధికార వర్గాలు తెలియజేశాయి. ఆయన ప్రత్యేక విమానంలో ఉదయం 09:15 గంటలకు పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి విమానాశ్రయంకు చేరుకుంటారని, అక్కడి నుండి ప్రత్యేక కాన్వాయ్‌లో 09:25 గంటలకు సత్యసాయి ప్రశాంతి నిలయం చేరుకుంటారన్నారు. 09:30 గంటలకు భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకొని శతజయంతి ఉత్సవాలలో పాల్గొననున్నట్లు తెలియజేశారు. అనంతరం ఉదయం 11:00 గంటలకు సత్యసాయి విమానాశ్రయం చేరుకొని ముంబాయికి తిరుగు ప్రయాణం కానున్నట్లు అధికారులు తెలియజేశారు.

## రేపు బంగాళాఖాతంలో అల్పపీడనం!

**విజయవాడ,నవంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి తుఫాను ముప్పు పొంచి ఉంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో శనివారం అల్పపీడనం ఏర్పడే అవకాశముందని విజయవాడ (అమరావతి) వాతావరణ శాఖ తెలిపింది. ఆ తర్వాత 48గంటల్లో ఇది పశ్చిమ వాయవ్యదిశగా కదులుతూ వాయుగుండంగా బలపడే అవకాశముందని పేర్కొంది. నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో గురువారం ప్రకాశం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో శుక్ర,శని ఆదివారాల్లో ఓ మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు, వచ్చే మంగళవారం కొన్ని చోట్ల భారీవర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం పేర్కొంది.

# కెటిఆర్‌పై విచారణకు అనుమతించిన గవర్నర్

### ఫార్ములా ఇ-కార్ రేసులో ఎ-1గా కెటిఆర్, ఎ-2గా అర్వింద్ కుమార్

### విచారణ అనంతరం చార్జిషీటు దాఖలు

**హైదరాబాద్,నవంబర్20:** ఫార్ములా ఈకార్ రేసు కేసుకు సంబంధించి మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారించడానికి గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ గురువారం అనుమతి ఇచ్చారు. నిధుల దుర్వినియోగంపై విచారణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఏసీబీ త్వరలో కేటీఆర్‌పై అభియోగాలు నమోదు చేయనుంది. విచారణ తర్వాత చార్జిషీట్ దాఖలు చేసే అవకాశం ఉంది. కేటీఆర్ ప్రజాప్రతినిధిగా ఉన్నందున్న ఆయనపై చర్యలకు గవర్నర్ అనుమతి కోరుతూ ఇటీవల ప్రభుత్వం లేఖ రాసింది. ఆ లేఖపై గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సానుకూలంగా స్పందించారు. కేటీఆర్‌పై విచారణకు అనుమతి ఇచ్చారు. కొన్ని రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటీఆర్ అరెస్ట్‌పై మీడియాతో మాట్లాడుతూ..2018లో ప్రివెన్షన్ ఆఫ్ కరెప్షన్ యాక్ట్‌ను అమెండ్ చేశారు. ఏ మంత్రిమీద విచారణ చేయలన్నా.. విచారణకు ముందు గవర్నర్ అనుమతి తీసుకోవాలి. విచారణ తర్వాత ఛార్జ్‌షీట్ వెయ్యాలన్నా గవర్నర్ అనుమతి తీసుకోవాలి. విచారణకు ముందు గవర్నర్ అనుమతి తీసుకున్నాం. ఛార్జ్‌షీట్ ఫైల్‌చేయడానికి గవర్నర్ ఆమోదం కోసం పంపించాం. 3 నెలలు అవుతున్నా గవర్నర్ అనుమతి ఇవ్వలేదు. గవర్నర్ అనుమతి లేకుండా కెటిఆర్‌ను అరెస్ట్‌చేసినా.. కేసుపెట్టినా పది నిమిషాలల్లో ఆయనకు బెయిల్ దొరుకుతుంది. కేసు నుంచి తప్పించుకోవడానికి దారి దొరుకుతుంది అని అన్నారు. ఇప్పుడు కెటిఆర్‌పై విచారణకు గవర్నర్ అనుమతి లభించింది. ఫార్ములా ఈకార్ రేసింగ్‌పై 2022 అక్టోబరు 25న ఒప్పందం కుదిరింది. ఫార్ములాఈ ఆపరేషన్స్, ఏస్ నెక్స్ట్ జెన్, మున్సిపల్ శాఖలు ఒప్పందం కుదుర్చుకున్నాయి.

9, 10, 11, 12వ సీజన్ల కార్ రేస్‌లు హైదరాబాద్‌లో నిర్వహించేలా ఒప్పందం కుదిరింది. 2023 ఫిబ్ర వరి 10,11 తేదీల్లో నెక్లెస్‌రోడ్‌లో తొమ్మిదో సీజన్ రేసింగ్ నిర్వహించారు. తదుపరి ఏడాది 10వ సీజన్ నుంచి ఏస్ నెక్స్ట్ జెన్ అకస్మాత్తుగా తప్పుకుంది. దాంతో ప్రమోటర్ గా హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ)నే పాత్ర పోషించాలని అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో 2023 అక్టోబరు 54.88 కోట్లను ఫార్ములాఈ ఆపరేషన్స్ సంస్థకు హెచ్‌ఎండీఏ నేరుగా బదిలీ చేసింది. ఈ వ్యవహారమే ఇప్పుడు ఈ మొత్తం వివాదానికి తెరలేపింది.

### రాష్ట్రంలో ఫిన్లాండ్‌లోని 'ఆట ఆధారిత అభ్యాసం'

# ప్రయోగాత్మకంగా అమలు

### జిల్లాకో అంగన్‌వాడీలో చేపట్టనున్న విద్యాశాఖ

## ఫిన్లాండ్‌లో పర్యటన వివరాలు వెల్లడించిన ఐఎఎస్ అధికారుల బృందం

**విజయవాడ,నవంబరు 20,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఫిన్లాండ్ లోని 'ఆట ఆధారిత అభ్యాసం' విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు విద్యాశాఖ ప్రకటించింది. జిల్లాకు ఒక అంగన్‌వాడీలో ఫిన్నిష్ పూర్వ శిశువిద్య అమలుకు సహకారం అందించేందుకు ఫిన్నిష్ నేషనల్ ఏజెన్సీ ఫర్ ఎడ్యుకేషన్(ఈడీయూఎఫ్ఐ)ఆమోదం తెలిపినట్లు పేర్కొంది. మానవ వనరుల అభివృద్ధి శాఖ కార్యదర్శి కోన శశిధర్ అధ్వర్యంలో ఐఏఎస్‌లు నారాయణ, భరత్‌గుప్తా, విజయరామరాజు, బి.శ్రీనివాసరావు, గణేష్‌కుమార్‌లతో కూడిన బృందం ఇటీవల ఫిన్లాండ్ పూర్వ శిశువిద్య విధానం అమలుతో భవిష్యత్ తరాలకు మెరుగైన పునాదులు వేయడానికి మార్గం సుగమం అవుతుందని అధికారుల బృందం పేర్కొంది. ఆంధ్రా మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌కు ఈ విధానం దోహదపడుతుందని వెల్లడించింది. 'ఫిన్లాండ్‌లో ప్రాథమిక ఉపాధ్యాయులకు ఐదేళ్ల మాస్టర్ డిగ్రీ విద్యార్హత తప్పనిసరి. తనిఖీలు, ర్యాంకింగ్ లాంటి వ్యవస్థలు ఉండవు. ఉపాధ్యాయులు తమ భోధనా విధానాలు, మూల్యాంకనాలను వారే నిర్ణయించుకునే స్వయం ప్రతిపత్తి ఉంది. ప్రామాణిక పరీక్షలు లేని మూల్యాంకన విధానం లాంటి అంశాలు విద్యార్థి మనోవికాసానికి ప్రాధాన్యం ఇస్తున్నాయి. హెల్సింకి విశ్వవిద్యాలయం లోని ప్లేఫుల్ లెర్నింగ్ సెంటర్, వర్జియోక్యాలా డేకేర్ సందర్శనలు'ఆట అనేది అభ్యాసానికి మాధ్యమం, విరామం కాదు.'అనే సూత్రాన్ని రుజువు చేశాయి. పూర్వ శిశువిద్యలో 'డాన్సింగ్ మౌస్ ఎమోషన్ బోర్డు' లాంటి సాధనాలు పిల్లల భావోద్వేగ పరిశీలనకు అద్భుతంగా ఉపయోగపడుతున్నాయి.

ప్రిన్సిపల్‌కు పూర్తి పరిపాలనా అధికారం ఉంటుంది. మున్సిపాలిటీలు కేవలం నిధులు, మౌలిక సదుపాయాలకే పరిమితమవుతాయి'అని పేర్కొంది. 'హెల్సింకిలోని ఊడి గ్రంథాలయం అమరావతిలో ఏర్పాటు చేసే నాలెడ్జ్ హబ్‌కు ఒక బెంచ్ మార్కుగా నిలుస్తుంది. ఫ్యాకల్టీ అభివృద్ధి కార్యక్రమాలు, ఇన్నోవేషన్ స్ప్రింట్‌లు, డిజైన్ ఫ్యాక్టరీ నమూనా ఆధారంగా ప్రయోగాత్మకంగా ప్రోటోటైపింగ్ హబ్‌లన ఏర్పాటు చేయడానికి సంస్థలను గుర్తించాం.

ఫిన్నిష్ నేషనల్ ఏజెన్సీ ఫర్ ఎడ్యుకేషన్ మద్దతుతో అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధిలో మార్పులు తీసుకురానున్నాం. యూనివర్సిటీ ఆఫ్ ఆర్ట్స్ హెల్సింకిలో కళల విద్యలో ఉత్తమ పద్ధతులు, స్టూడియో ఆధారిత భోధన, మెంటార్‌షిప్ శిక్షణ, ఆల్టో యూనివర్సిటీలో డిజైన్ ఫ్యాక్టరీలో విభాగాల అనుసంధానం, ఓపెన్ ప్రోటోటైపింగ్ ల్యాబ్స్, స్టార్టప్‌లకు మెంటారింగ్ వ్యవస్థలపైన అధ్యయనం చేశాం' అని తెలిపింది.

## వారం - వర్జ్యం

21-11-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
కృ.పాడ్యమి మ.2.47
అనూరాధ మ.1.55, అనూరాధ కార్తె
వర్జ్యం : రా.9.11-9.58
దు.ఉ.8.14-8.59,
2) మ.12.17-1.02
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ప్రత్యర్థి వర్గం బలహీనపడుతుంది. భూవివాదాల నుండి బయట పడతారు. వస్త్రలాభం కల్గుతుంది.

**వృషభం:** కొత్త వ్యాపారాలకు శ్రీకారం చుడతారు. చిన్ననాటి మిత్రులతో ఇష్టా గోష్టిని సాగిస్తారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మిథునం:** వివాహ యత్నాలు ఫలిస్తాయి. పెద్దవారికి సంబంధించిన విషయాలను పునః పరిశీలించుకుంటారు.

**కర్కాటకం:** సెంటిమెంట్లకు ప్రాధాన్యత నిస్తారు. దీర్ఘకాలిక సమస్యలకు గాను పరిష్కార మార్గాలు లభిస్తాయి.

**సింహం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. ముఖ్యమైన కార్యక్రమాలు సాఫీగా సాగుతాయి. వాహన సౌఖ్యం కల్గుతుంది.

**కన్య :** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి పథంలో ఉంటాయి. ఉద్యోగులకు కార్యాలయంలో అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుంది.

**తుల :** రాజకీయ, కళారంగాల వారికి ప్రభుత్వం నుండి ఆహ్వానాలు అందుతాయి. నూతన ప్రయత్నాలలో పురోగతి ఉంటుంది.

**వృశ్చికం:** ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. నిష్కారణమైన చికాకులు తప్పకపోవచ్చు. మిత్రుల నుండి సాయం పొందుతారు.

**ధనుస్సు:** నూతన ఉద్యోగావకాశాలు పొందుతారు. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. ప్రయాణాలు లాభిస్తాయి.

**మకరం:** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు సమర్థవంతంగా ఎదుర్కొంటారు. పన్నులను సకాలంలో పూర్తి చేస్తారు.

**కుంభం:** అహంభావ ధోరణిని విడనాడి సహోద్యోగులతో స్నేహభావంతో మెలగండి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**మీనం:** వివాహాది శుభకార్యాలలో పాల్గొంటారు. సమయానికి నిద్రాహారాలు వుండవు. కొన్ని నిబంధనలను అతిక్రమిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## సికింద్రాబాద్ నుండి భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్

**విజయవాడ,నవంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ మీదుగా సికింద్రాబాద్ నుంచి అయోధ్య కాశీ బైద్యనాథ్ ధామ్ పుణ్యక్షేత్ర పేరుతో ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ మరో టూర్ ప్యాకేజీని ప్రకటించింది. పూరీ కోణార్క్ గయ వంటి ప్రఖ్యాత పుణ్య క్షేత్రాలు ఈ ప్యాకేజీలో ఉన్నాయి. భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఆయా పుణ్యక్షేత్రాలను భక్తులు దర్శించుకోవచ్చు. తొమ్మిది రాత్రులు/ 10 పగళ్ల సాగే యాత్రా స్పెషల్ ఇది.జనవరి 21వ తేదీన సికింద్రాబాద్ నుండి ఈ భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరి వెళ్తుంది. మొత్తం 714 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఇందులో స్లీపర్ 237, 3ఏసీ 425, 2ఏసీ 52. సికింద్రాబాద్ నుంచి బయలుదేరే ఈ ఎక్స్‌ప్రెస్ కు ఖాజీపేట్, వరంగల్, ఖమ్మం, విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం స్టేషన్‌లల్లో హాల్ట్ సౌకర్యం ఉంది. ఆయా స్టేషన్లల్లో ప్రయాణికులు బోర్డింగ్/డీబోర్డింగ్ అవ్వొచ్చు.తొలుత పూరీ జగన్నాథుడిని దర్శించుకోవచ్చు. అక్కడ ప్రత్యేక పూజలు చేయవచ్చు. కోణార్క్ సూర్య దేవాలయాన్ని సందర్శించవచ్చు. అనంతరం గయాకు వెళ్తుంది ఈ ఎక్స్ ప్రెస్. ఇక్కడ విష్ణుపాద ఆలయాన్ని దర్శించుకునే వెసలుబాటు ఉంది. ఆ తర్వాత వారణాశి వెళ్తుంది. కాశీ విశ్వనాథుడు, విశాలాక్షి , అన్నపూర్ణేశ్వరి అమ్మవారి ఆలయాల్లో పూజల్లో పాల్గొనవచ్చు. అక్కడి కారిడార్ సందర్శనం కూడా ఈ టూర్ ప్యాకేజీలో ఉంది. సాయంత్రం గంగా హారతిని తిలకించవచ్చు. దీని తర్వాత అయోధ్య. చారిత్రాత్మక బాలరాముడి ఆలయం, హనుమాన్ గర్హి ఆలయాలను దర్శించవచ్చు. అక్కడి సరయూ నది హారతిలో పాల్గొనవచ్చు.

# సాయి సన్నిధిలో ఘనంగా 11వ ప్రపంచ సదస్సు

### పాల్గొన్న 125 దేశాల ప్రతినిధులు

### ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరి

**పుట్టపర్తి రూరల్ నవంబర్ 20 ప్రభాతవార్త** ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో సత్యసాయి సేవా సంస్థల 11వ ప్రపంచ సదస్సు ఘనంగా ప్రారంభమైంది. ఈ వేడుకలకు కేంద్ర జాతీయ రహదారులు మరియు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి పాల్గొని సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. ఈ సదస్సు రెండు రోజులపాటు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వివిధ దేశాల నుంచి ప్రశాంతి నిలయం చేరుకున్న ప్రతినిధులు వారి దేశ పతాకాన్ని చేత పట్టుకొని సత్యసాయి మహాసమాధి చెంతకు ఊరేగింపుగా వచ్చి దర్శనం చేసుకున్నారు. అనంతరం ధన్యవాదములు శ్రీ సత్యసాయి అను గీతాన్ని బృందంగా చేరి ఆలపించారు. అనంతరం సదస్సు కార్యాచరణను మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ , ట్రస్టు సభ్యులు ఎస్ఎస్ నాగనంద్, డాక్టర్ మోహన్‌లతో కలిసి ప్రారంభించారు. స్వాగత ఉపన్యాసాన్ని శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు ఎస్.ఎస్.నాగానంద్ మాట్లాడుతూ శతవర్ష జన్మదిన వేడుకలలో భాగంగా నేషనల్ లీడర్షిప్ ప్రోగ్రాంలో యూఎస్ఏ, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ,ఫీజీ, నేపాల్, శ్రీలంక, చైనా, జపాన్, ఇండోనేషియా, యూరోప్ , మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా మొదలకు దేశాలలో సేవాదళ్ సభ్యులు ఆసుపత్రులు, వృద్ధాశ్రమాలలో, ప్రకృతి విలయ సమయాలలో అనేక సేవలను నిర్వహిస్తున్నారన్నారు. శ్రీ సత్యసాయి సేవా సంస్థల జాతీయ అధ్యక్షుడు నిమిష్ పాండ్య మాట్లాడుతూ సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ పరిధిలోని 10 జోన్ల నుండి 135 దేశాల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం ముఖ్య అతిథి అయిన నితిన్ గడ్కరీ పాల్గొని సత్యసాయి చేస్తున్న నిస్వార్థ సేవలను గురించి ప్రసంగించారు. కేంద్ర మంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు సత్య కుమార్ యాదవ్, సవితమ్మ, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఈ సదస్సు పూర్ణచంద్ర ఆడిటోరియంలో కొనసాగింది. ఈ సదస్సుకు విదేశాల నుండి దాదాపు 3000 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. తిరిగి సాయంత్రం సాయి కుల్వంత్ సభ మండపంలో గ్లోబల్ కౌన్సిల్ పరిధిలోని యువతి యువకులు అద్భుతమైన సంగీత గాన కచేరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూరోప్ భక్తులు ఆలపించిన "శివ.. శివ.. శివ... వినరాద..." అను గీతం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.



మహా సమాధిని దర్శిస్తున్న కేంద్ర మంత్రి గడ్కరీ

## దివిసీమ వికృతతాండవ ఘటన జీవితాన్నే మార్చేసింది

### - హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



**విజయవాడ,నవంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** దివిసీమ తన కర్మ భూమి అని, ఇక్కడ పొందిన ప్రేరణ మరువలేనిదని హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. కృష్ణాజిల్లా అవనిగడ్డలో ఎంఎల్‌ఏ మండలి బుద్ధప్రసాద్ అధ్వర్యంలో 1977 దివిసీమ ఉప్పెన 48వ వార్షిక సంస్మరణ సభ,మానవతామూర్తులకు దివ్యవందన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దత్తాత్రేయ విచ్చేశారు. మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శతజయంతి సందర్భంగా స్థానిక వంతెన కూడలి లోని ఆయన విగ్రహానికి రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారంతా 1977 ఉప్పెన చిత్ర ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా గాంధీక్షేత్రంలో ఏర్పాటు చేసిన సభలో దత్తాత్రేయ మాట్లాడుతూ...ఉప్పెన సమయంలో నాగాయలంక మండలం పర్రచివర,దిండి.సొర్లగొంది, మూలపాలెం,కోడూరు మండలంలో చేసిన సేవల జ్ఞాపకాలు తన హృదయానికి దగ్గరగా ఉంటాయని చెప్పారు. సహాయక చర్యల కోసం 6 నెలలు గడిపిన కాలం తన జీవితంలో గొప్ప మార్పు తెచ్చిం దన్నారు. ఆ ప్రేరణ మరువలేనిదన్నారు.ఎక్కడ చూసినా కుప్పలుగా ఉన్న శవాలు చూసి చలించి పోయానని, సామూహిక శవ దహన కార్యక్రమం నిర్వహించానని చెప్పారు. మండలి వెంకట కృష్ణారావు మంత్రిహోదాలో ఉన్నా రోజూ ముళ్ళబాటలో నడిచి,...కాళ్ళకు పుండ్లు పడినా లెక్కచేయకుండా సహాయక కార్యక్రమాల్లో ప్రజలకు అండగా నిలిచారు.

## రాష్ట్రంలో మద్యంపై గణనీయంగా తగ్గుతున్న ఆదాయం

**విజయవాడ,నవంబరు19,ప్రభాతవార్తప్రతినిధి** :రాష్ట్ర ఖజానాకు మద్యం ద్వారా వచ్చే ఆదాయం భారీగా తగ్గుతోంది. ప్రభుత్వ వర్గాల సమాచారాన్ని అనుసరించింది, ఈ ఏడాది మద్యం ఆదాయం అక్టోబర్లో 56 శాతం తగ్గినట్లు తేలింది.ఆయా ఆదాయార్జన వర్గాలకు సంబంధించి ప్రభుత్వం తాజా విడుదల చేసిన సమాచారాన్ని అనుసరించి మద్యం విక్రయాలపై గత నెలల్లో ఆదాయం తక్కువగా ఉంది.గత ఏడాది అక్టోబర్లో రు.4,409 కోట్లు రాగా, ఈ అక్టోబర్లో కేవలం రు. 1,956 కోట్లు మాత్రమే రావడం గమనార్హం. ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు ఏడు నెలల్లో రు. 16,288 కోట్లు రాగా, ఈ ఏడాది అదే ఏడు నెలల్లో రు. 15,275 కోట్లు ఖజనాకు చేరాయి. అంటే, అంటే ఆరు శాతం తక్కువగా వచ్చినట్లు తేలింది. ఇలా భారీగా ఆదాయం తగ్గడానికి గల కారణాలను కూడా అధికారులు విశ్లేషిస్తున్నారు. ఇక మొత్తం ఆదాయం కూడా ఆందోళన కలిగించేదిగానే కనిపిస్తోంది. గతేడాది అక్టోబర్ వరకు రు. 57,528 కోట్లు రాగా, ఈ ఏడాది అక్టోబర్ వరకు కేవలం మూడు శాతం వృద్ధితో రు. 57,392 కోట్లు వచ్చింది. అయితే ఒక్క అక్టోబర్ నెల గణాంకాలు పరిశీలిస్తే 20 శాతం తక్కువగా వచ్చినట్లు తేలింది. గత ఏడాది అక్టోబర్లో రు. 10,235 కోట్లు రాగా, ఈ ఏడాది అక్టోబర్ లో రు. 8,203 కోట్లు మాత్రమే రావడం విశేషం. మిగిలిన ఆదాయ విభాగాలను పరిశీలిస్తే వాణిజ్య పన్నుల విభాగంలో గతేడాది కన్నా కేవలం నాలుగు శాతం వృద్ధి మాత్రమే నమోదైంది. వాహనాల పన్నుద్వారా కూడా నాలుగు శాతమే వృద్ధి కనిపించింది.

## గ్రామపంచాయతీలు, జిల్లా పరిషత్తులకు నిధులు విడుదల చేయండి

### - సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు

**విజయవాడ,నవంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ లోని గ్రామపం చాయ తీలు, మండల జిల్లా పరిషత్తులకు 15 వ ఆర్థిక సంఘం నిధులు 998 కోట్లు విడుదల చేయాలని కేంద్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ రామ్ ప్రతాప్‌కు అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్య క్షులు, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు డాక్ట ర్ జాస్తి వీరాంజనేయులు విజ్ఞప్తి చేసారు.ఢిల్లీలోని కేజీ మార్గ్ లో గల ఆయన కార్యాలయంలో ఆయనను గురువారం కలిసి వినతిపత్రాన్ని జాస్తి అందించారు. కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు రాజీవ్ రంజన్ లలన్ సింగ్ కార్యాలయ ఆఫీసర్ ఆన్ డ్యూటీ బీరేంద్ర కుమార్ మిశ్రా కు కూడా అందించారు కేంద్రం 2025-2026 వ ఆర్థిక సంవత్సరం 15వ ఆర్థిక సంఘం నిధులు రెండవ విడత 998 కోట్ల రూపాయలను గత నెల అక్టోబర్ లో విడుదల చేయవలసి ఉన్నదని ఆ నిధులను త్వరగా విడు దల చేయాలని వినతి పత్రాన్ని డాక్టర్ జాస్తి వీరాంజనేయులు అం దించారు. రాష్ట్ర వ్యాప్తంగా 13, 340కి పైగా గ్రామపం చాయతీలు, స్థానిక సంస్థలు ఉన్నాయి చాలా గ్రామపం చాయ తీలకు ఆదాయ వనరులు నిధులు లేక జీతాలు, అంబాసిడర్ జీతాలు విద్యుత్ బకా యిలు చెల్లించలేకుండా ఉన్నారన్నారు.



రామ్‌ప్రతాప్‌కు వినతి పత్రం ఇస్తున్న జాస్తి వీరాంజనేయులు

## పరకామణి చోరీ కేసులో వీడని ట్విస్ట్

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు మొక్కుబడుల రూపంలో సమర్పించుకునే కానుకల్లో అమెరికన్ డాలర్లు చోరీకేసులో తొలిసారి నమోదైన కేసు విచారణలో తాజాగా ట్విస్ట్‌నెలకొంది. 2023 ఏప్రిల్‌లో జరిగిన 920 అమెరికన్ డాలర్లు చోరీ కేసుపై పరకామణి పూర్వ ఏవిఎస్ఓ వైవి సతీశ్‌కుమార్ భౌతికంగా లేకపోవడం, దర్యాప్తు సాగుతున్న ఈ కేసులో అడ్డంకులు రాకుండా కొత్తగా మరో కేసును నమోదు చేయాలని టిటిడి బోర్డు ఇటీవల నిర్ణయించింది.


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-I, 3rd Floor, Triveni Complex, Abids, AT HYDERABAD**

**O.A.No. 268 of 2025**

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules,1993.

STATE BANK OF INDIA
VS
MR. VIJAYABABU BEZAWADA

**Mr. Vijayababu Bezawada**
S/o. Ramakrishna Bezawada, 5-3a, Inkollu Road, Marturu Mandalam Kolalapudi, Podili, Prakasham District, Andhra Pradesh-523 261

**SUMMONS**

WHEREAS O.A. No.268 of 2025 was listed before Hon'ble Presiding Officer on **22-10-2025.**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.34,43,321/-** (application along with copies of documents etc. annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:

(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;

(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;

(v) You shall be liable to account for the sale proceeds realised by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer on **22-10-2025** at 10:30A.M. Failing which the application shall be heard and decided in your absence.

Given under my hand and the seal of this Tribunal on this date **16-09-2025**

**REGISTRAR**
**DEBTS RECOVERY TRIBUNAL-I**
**Alluri Krishnam Raju, Advocate**


## సాంస్కృతిక కళా సంపదను కాపాడుకుందాం: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**.విజయవాడ,నవంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** ఆధునిక జీవనశైలిలో మసకబారుతున్న కళలు, సాంస్కృతిక కళా సంపదను పరిరక్షించుకుంటూ వాటిని భావితరాలకు అమూల్యమైన వారసత్వ సంపదగా అందించేందుకు కవులు, రచయితలు, కళాకారులను ప్రోత్సహించేలా జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి, ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కొహాన్స్ సంస్థ సహకారంతో విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో కలెక్టర్ లక్ష్మీశ గురువారం కలెక్టరేట్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కవులు, రచయితలు, కళాకారులు, కార్టూనిస్టులను ప్రోత్సహించేందుకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కథలు, కవితలు, కార్టూన్ల విభాగంలో పోటీలు కూడా నిర్వహించడం జరిగిందని.. 500కు పైగా ఎంట్రీలు వచ్చాయని, ఉత్తమ రచనలకు నగదు బహుమతులు ప్రదానం చేయనున్నామన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల యువతకు సరైన దిశానిర్దేశం లభిస్తుందని, సానుకూల దృక్పథంతో ముందుకు వెళ్లేందుకు చేయూత, నూతనోత్సాహం లభిస్తుందన్నారు. స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి జిల్లాలో వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని.. ఇందులో భాగంగా మరో ముందడుగుగా సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రసిద్ధ సాహితీవేత్తల ప్రసంగాలు, సాహితీ సేవామూర్తులకు సత్కారాలు, కథ, కవిత, కార్టూన్ల పోటీ విజేతలక నగదు బహుమతుల ప్రదానం తదితరాలు ఉంటాయన్నారు. ప్రతిఒక్కరూ భాగస్వాములై ఉత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశకోరారు నిరంతర సాధనకు పుస్తక పఠనం ఏకైక మార్గం.గ్రంథాలయాలు జీవన వికాసం సామాజిక పురోగతికి సోపానాలు ప్రజల జీవన వికాసం సామాజిక పురోగతికి గ్రంథాలయాలు సోపానాలుగా నిలుస్తాయని, గ్రంథాలయ విశిష్టతను నేటి తరానికి చాటి చెప్పి ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం చేసేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. 58వ జాతీయ గ్రంథాల వారోత్సవాల సందర్భంగా స్థానిక ఠాగూర్ స్మారక జిల్లా గ్రంథాలయంలో గురువారం ఏర్పాటు చేసిన వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ హాజరైయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశ గ్రంథాలయ ఉద్యమ పితామహుడు ఎస్ ఆర్ రంగనాథన్ సేవలకు గుర్తుగా ఆయన జన్మదినం రోజున జాతీయ గ్రంథాలయ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆధునిక దేవాలయాలైన గ్రంథాలయాల అవశ్యకతను నేటి తరానికి తెలియచేయాల్సిన అవసరం ఉ ందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఈ బుక్స్, ఆడియో బుక్స్ వంటివి ప్రజలకు అందుబాటులోకి రావడంతో ప్రతి ఒక్కరూ కంప్యూటర్, మొబైల్స్, ల్యాప్టాప్ వంటి అధునాతన పరికరాల ద్వారా కావాల్సిన సమాచారాన్ని పొందగలుగుతున్నప్పటికి గ్రంథాల ద్వారా అందే సమాచారానికి మించినది లేదన్నారు. పుస్తక పఠనం మేదో వికాసానికి దోహదపడుతుందన్నారు. కంప్యూటర్ పఠనం ద్వారా నేత్రాలు త్వరగా దెబ్బతినే అవకాశం ఉంటుందన్నారు. పుస్తక పఠనం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. పుస్తక పఠనం ద్వారా పొందే విజ్ఞానం, సమాచారం ఎల్లపుడు గుర్తు ఉండిపోతుందన్నారు. పుస్తక పఠనం నిరంతర అధ్యాయనం వంటిందని, గ్రంథాలయ అవశ్యకతను నేటి తరానికి చాటిచెప్పెందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# మావోయిస్టు అగ్రనేతలు హిడ్మా, టెక్ శంకర్‌లు ఎదురు కాల్పుల్లోనే మరణించారు

### - వారిని వేరే చోట చంపామనడం నిజం కాదు, మిగిలిన 11మంది ఆ పార్టీ కీలకనేతలే:డిజిపి హరీష్‌కుమార్



**విజయవాడ. నవంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** మావోయిస్టు పార్టీ అగ్రనేతలు హిడ్మా,టెక్ శంకర్‌లను ముందుగానే అదుపులోకి తీసుకుని చిత్రహింసలు పెట్టి చంపామంటూ పోలీసులపై దుష్ప్ర చారం చేయడం సరికాదని ఏపీ డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా వ్యాఖ్యానించారు.వారు మారేడుమిల్లి ప్రాంతంలో ఎదురుకాల్పుల్లో మరణించారన్నారు.వీరితో 13మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మరణించారని తెలిపారు. మృతుల దగ్గర లభించిన డైరీ ఆధారంగా 50మందికిపైగా మావోయిస్టు లను అరెస్ట్ చేసామన్నారు.ఆంధ్రఒడిశా బోర్డర్ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు, పార్టీ టెక్నికల్ టీమ్‌కు ఇన్‌ఛార్జి, ఇంప్రువైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్ లు, మందు పాతరల తయారీలో దిట్టని టెక్ శంకర్ అని వివరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలోని జీఎంవలస వద్ద బుధవారం జరిగిన ఎదురుకాల్పుల్లో మృతి చెందిన మెట్టూరు జోగారావు ఎలియాస్ టెక్ శంకర్ ఎలియాస్ బాబు పరిచయమిది. కొన్ని ఏళ్లలో దేశ వ్యాప్తంగా మావోయిస్టులు అమర్చిన అనేక ల్యాండ్‌మైన్లు, ఐఈడీల తయారీలో కీలక భాగస్వామిగా మంగళవారం ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన అగ్ర నేత హిడ్మా జరిపిన దాడులు, ఆపరేషన్లు అన్నింటిలో సాంకేతిక పాత్రధారిగా శంకర్ వ్యవహరించారు.ఏవోబీలో సుదీర్ఘకాలం పాటు శంకర్ పని చేశారు. ఆ తర్వాత ఛత్తీస్‌గఢ్‌లోని మాడ్ ప్రాంతానికి వెళ్లారు. ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గాజర్ల రవి ఎలియాస్ ఉదయ్ మరణించిన తర్వాత మావోయిస్టు పార్టీ పునర్నిర్మాణానికి టెక్ శంకర్ చేస్తున్నారు.

# తిరుమల సమాచారం

## తిరుమలలో రాష్ట్రపతి ముర్ము

### - అత్యంత భద్రత నడుమ పద్మావతిలో బస - నేటి ఉదయం దర్శనం



**తిరుమల,నవంబర్ 20ప్రభాత వార్తప్రతినిధి:** అఖిలాండ కోటిబ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులందుకోవడానికి భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము గురువారం సాయంత్రం తిరుమల చేరుకున్నారు. అత్యంత భద్రత నడుమ ఘాట రోడ్డు మార్గంలో సాగిన రాష్ట్రపతి ముర్ముపర్యటన తిరుమలలో పద్మావతిఅతిథిగృహంకు విచ్చేశారు. ఇక్కడ టిటిడి బోర్డు ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పుష్పగుచ్చాలతో సాదర స్వాగతం పలికారు. అనంతరం ముర్ము పద్మావతిఅతిథిగృహం గదికి వెళ్ళి విశ్రాంతి తీసుకున్నారు. రాత్రికి తిరుమలలోనే బసచేస్తున్న ఆమె శుక్రవారం ఉదయం తొలుత వరాహస్వామిని అనంతరం శ్రీవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోనున్నారు. రాష్ట్రపతి రాకతో తిరుమల పూర్తిగా భద్రత వలయంలో ఉంది. తిరుమలలో రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో రాష్ట్రమంత్రులు వంగలపూడి అనిత, ఆనం రామ నారా యణ రెడ్డి, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, పనబాకలక్ష్మి, జానకీదేవి, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఓ కెవి మురళీకృష్ణ ఉన్నారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో శుభాలు కలగాలి: మంత్రి అచ్చెన్నాయుడు



**తిరుమల,నవంబర్ 20ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశేష కృషి చేస్తున్నారని, ప్రజలకు అవసరమైన ఆర్థిక, సామాజిక మౌళిక వసతులు కల్పించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్రమంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. కలియుగప్రత్యక్షదైవవ్ం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని, ప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు మంత్రి తెలి పారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబంతో కలసి అచ్చెన్నాయుడు స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులువేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తప్పుదోవపట్టించే సంస్థలకు విరాళాలివ్వొద్దు

### - టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు విజ్ఞప్తి



**తిరుమల,నవంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** పలు రకాల పేర్లతో తిరుమలతిరుపతిదేవస్థానం పేరును వినియోగించుకుని భక్తులను తప్పుదోవపట్టిస్తున్న సంస్థలకు విరాళాలివ్వొద్దని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు విజ్ఞప్తి చేశారు. ఆ సంస్థలకు ఎట్టిపరిస్థితుల్లోనూ భక్తులు నమ్మవద్దని కోరారు. గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్, సేవ్‌టెంపుల్స్. ఓఆర్‌జిపేర్లతో వ్యవహరిస్తున్న కొందరు వ్యక్తులు తిరుమల, తిరుపతి,తిరుచానూరు ప్రాంతాలను పుణ్యక్షేత్రాలుగా ప్రకటించేందుకు నవంబర్ 29న ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తప్పుడు ప్రచారం మొదలుపెట్టారు.ఈ మోసపూరిత చర్యలతో విరాళాలు సేకరించేందుకు భక్తులను తప్పుదారిపట్టిస్తున్నారని టిటిడి దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ విధమైన అనుమానాస్పద సంస్థలకు విరాళాలివ్వకుండా, వారి మోసపూరిత వలలో పడకుండా భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో తిరుమల పవిత్రతను కాపాడేందుకు,భక్తుల విశ్వాసం నిలబెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఛైర్మన్ నాయుడు స్పష్టం చేశారు.

## తిరుమలలో అన్యమతచిహ్నాం స్టిక్కర్ వాహనం

### -వాహన డ్రైవర్ ,యజమానిపై కేసు నమోదు



**తిరుమల,నవంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ పుణ్యక్షేత్రం తిరుమలలో అన్యమత స్టిక్కర్ ఉన్న వాహనం గురువారం ఉదయం రావడంతో పెద్ద కలకలం రేగింది. తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రం దాటుకుని ఈ వాహనంలో భక్తులను తీసుకురావడంతో పెద్ద అపచారం జరిగింది. తిరుమలలో ఈ వాహనం రామ్‌భగీచా బస్టాండ్ సమీపంలోని అగ్నిమాపక కేంద్రం కార్యాలయం సమీపంలో పార్కుచేయడంతో స్థానికులు గుర్తించారు. ఏకంగా వాహనం ముందుభాగంలో పైన అన్యమత లోగోలు ఉండటం, వెనుకభాగంలో అన్యమత స్టిక్కర్‌అతికించడం, డ్రైవర్ భాగంలో అన్యమతానికి సంబంధించిన మరోలోగో దండ ఉండటంతో భక్తులు ఆందోళన చెందారు. ఈ విషయంపై స్థానికులు టిటిడి విజిలెన్స్‌కు ఫిర్యాదు చేశారు. తమిళనాడురాష్ట్రానికి చెందని వాహనంగా గుర్తించడం, అన్యమత స్టిక్కర్లు, లోగోలు అతికించిఉండటంతో ఆ వాహనాన్ని అలిపిరి తనిఖీ కేంద్రం 9వ లేన్‌లో గమనించకుండా పంపేశారు.తిరుమలలో విజిలెన్స్ సిబ్బంది ఆ స్టిక్కర్లను తొలగించారు. తిరుమల 2టన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమిళనాడు కరూర్ జిల్లాకు చెందిన వాహనడ్రైవర్ గోబి, యజమానిపై ఏపి ఛారిట బుల్‌ట్రస్ట్, హిందూ మత సంస్థల ,దేవాదాయశాఖ చట్టం 1987క్రింద కేసు నమోదు చేశారు.

## జీతాలకోసం కార్మికుల నిరసన

### - కాంట్రాక్టర్ కారు అడ్డగింత

**తిరుమల,నవంబర్ 20ప్రభాత వార్తప్రతి నిధి:** చేసిన పనికి మూడునెలలుగా జీతాలు ఇవ్వలేదని ఆందోళనతో కార్మికులు నిరసన చేశారు. ఏకంగా ఆ సంస్థ కాంట్రాక్టర్ కారును అడ్డగించి కార్మికులు రోడ్డుపై ధర్నాచేయడంతో సమస్య ఎదురైంది. తిరుమలలో పారిశుధ్యపనులు చేపట్టే ఎస్ఎంఎస్ ఏజెన్సీ సంస్థ కార్మికులకు మూడునెలలుగా జీతాలు ఇవ్వలేదు. దీంతో కార్మికులు ఒక్కసారిగా గురవారం ఉదయం తిరుపతిలోని కపిలతీర్థం మార్గంలో ఆ కాంట్రాక్టర్ కారును అడ్డగించారు. తమకువేతనాలు ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. రాష్ట్రపతి పర్యటన రోజు ఈనిరసనతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వెంటనే కార్మికులకు సర్దిచెప్పి నిరసన విరమించడంతో ఆందోళన తగ్గింది.


**NOTICE** MAHADHAN

In order to make the Indian Farmers internationally competitive, Mahadhan Agritech Limited, brings to you the following imported & Indigenous 100% Water Soluble Mixture of Fertilisers as per order dated 24.10.2015, issued by Ministry of Agriculture & Farmers Welfare, Govt. of India, New Delhi.

| Sr. No. | Particulars / Grade | NPK 10-30-13 | NPKS 10-05-31-7 |
|---|---|---|---|
| 1 | Moisture percent by weight, maximum | 0.5 | 0.5 |
| 2 | Total Nitrogen percent by weight, minimum | 10 | 10 |
| 3 | Total Phosphorous and water soluble phosphorous (as $P_2O_5$) percent by weight, minimum | 30 | 5 |
| 4 | Water Soluble Potassium (as $K_2O$) percent by weight, minimum | 13 | 31 |
| 5 | Sulphur (as S) percent by weight, minimum | 0 | 7 |
| 6 | Total Chloride per cent by weight, maximum | 1.5 | 1.5 |
| 7 | Matter insoluble in water per cent by weight, maximum | 0.5 | 0.5 |
| 8 | Sodium (as NaCl) per cent by weight, maximum | 0.5 | 0.5 |
| 9 | Lead (as Pb) per cent by weight, maximum | 0.003 | 0.003 |
| 10 | Cadmium (as Cd) per cent by weight, maximum | 0.0025 | 0.0025 |
| 11 | Arsenic (as As) per cent by weight, maximum | 0.01 | 0.01 |

**Salient Features:**
1. 100% Water Soluble.
2. Improves Quality and yield of the produce.
3. Suitable to use through drip irrigation and foliar application.

**Packing:** Available in 500 gm, 1 Kg, 5 Kg, 10 Kg and 25 Kg Packing.

**Supply and sales of above Mahadhan WSF grades will be done after 30-35 days.**

*Manufactured / Imported & Marketed by -*
**MAHADHAN AGRITECH LIMITED**
**Registered Office** : Sai Hira, Survey No. 93, Mundhwa Road, Mundhwa, Pune - 411036.
www.mahadhan.co.in

వార్త

మీలో మార్పు రావడం అన్నది ఎంత కఠినమైన విషయమో తెలుసుకోండి. అప్పుడు ఇతరుల్ని మార్చడం అన్నది ఎంత కష్టమైనదో మీకు తెలిసొస్తుంది.

-జాకబ్ బ్రౌడీ

# సంక్షోభంలో యువజనం!


యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి బాలలు, యువతీయువకులే రేపటి దేశభవిత నిర్ణేతలు. యువజనశక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలంటూ ఉపన్యాసాలిస్తూ, కోట్లాది రూపాయలు వారి సంక్షేమం,అభ్యుదయం కోసం వెచ్చిస్తున్నట్లు ప్రకటిస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లోరోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువకులే కాదు, ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. నగరాలు, పట్టణాల్లో ఉన్న యువతీయువకుల పరిస్థితి ఇందకు మినహాయింపు కాకపోయినా దేశ ప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి రానురాను అత్యంత దయనీయంగా తయారవుతున్నది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా, జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోలేని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది అర్థాకలితో అల్లాడిపోతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేట్ చివరకు ఇంజినీరింగ్‌లాంటి ప్రొఫెషనల్ కోర్సులు చేసిన విద్యార్థులు సైతం గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలీకి వెళ్లలేక, ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశంలో కోట్లాది మంది యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీ,ఇన్నీ కావు. నగరాలకు చేరుకొని ఒక పూటే తింటూ పోటీ పరీక్షలకు తయారవుతున్న కోట్లాది మంది విద్యార్థుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. పని చేసే శక్తి ఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేధాశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. సంఘంలో తమకు ఒక స్థానం సంపాదించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక నిరుత్సాహంగా అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఏ చిన్న ఆధారం దొరికినా కష్టపడి పనిచేయడానికి వెనుకాడడం లేదు. ఇకపోతే మెడికల్, ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులుచేసిన యువతీయువకులు నిన్నమొన్నటివరకు విదేశీ బాటపట్టేవారు. ఇప్పుడు రానురాను అవి కూడా ముగిసిపోతున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు రెండోసారి స్వీకరించిన తర్వాత దాదాపు దారులు మూసేశారనే చెప్పొచ్చు. ఇందులో బాగానష్టపోయింది, పోతున్నది భారతదేశం నుంచి వెళ్లిన, వెళ్తున్నవారేనని చెప్పొచ్చు. వాస్తంగా అక్కడికి వెళ్లి చదువును మరింత పెంచుకొని, జీవనోపాధి సంపాదించాలని మనస్ఫూర్తిగా వారికి లేదు. కేవలం డబ్బు సంపాదన కోసమే అధికశాతం మంది వెళ్తున్నారు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి, ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడి ప్రజలకు సేవలు అందించడానికి ఆరాటపడడంలో ఉన్న అంతర్థానాన్ని అర్థం చేసుకోవాలి. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో భారతదేశం అగ్రస్థానంలోఉంటే అందులో తెలుగురాష్ట్రాలు మొదటి వరుసలో ఉన్నాయని చెప్పొచ్చు. వీరంతా ఒకవేళ ఇక్కడే సేవలు అందిస్తారనుకున్నా వారికి తగిన వసతులు, వేతనాలు చెల్లించడంలో కేంద్రప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ఫలితంగా ఏదో ఒక జీవనోపాధి కోసం విదేశీ బాటలు పడుతున్నారు.ఇలా పడుతున్నవారిని మోసం చేసేవారు ఇటీవలకాలంలో పెరిగిపోతున్నారు. లక్షలాది రూపాయలు తలతాకట్టుపెట్టి అప్పుతెచ్చి దళారులకు ఇచ్చి మోసపోయిన నిరుద్యోగులు దేశంలో లక్షల్లోనేఉంటారు. ఇక నిరుద్యోగుల కోసంకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. స్వయం ఉపాధిపథకాల కింద కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతోశాస్త్రసాంకేతిక రంగాల్లో పురోగమిస్తున్నాయి.ఆధునిక మానవుడు అపూర్వమైన మేధాశక్తిని సంపాదించుకొని శక్తియుక్తులు ప్రతిభా సామర్థ్యాలతో విశ్వాంతరాలపై సాధిస్తున్న విజయాల వెనుక యువశక్తి పాత్ర అత్యంత కీలకమైందని తెలియనివారు ఎవరూ లేరు. నవ భారత నిర్మాణానికి ఉద్యమించి దేశకీర్తి ప్రతిష్టలను ఇనుమడింపవలసిన పవిత్ర బాధ్యత యువజనుల భుజస్కంధాలపై ఉన్నదని సమాజాన్ని ముందుకు నడిపేది, కొత్త మార్గాలకు జాతి వికాసానికి చేతులు కలిపి దోహదం చేసేది యువజనులేననేది నిర్వివాదాంశం. ఇలాంటి ఉపన్యాసాలు వింటూనే ఉంటాం.ఆ ఉపన్యాసాలు చేస్తున్న ప్రకటనలు పరిశీలిస్తుంటే దేశంలో యువజన సంక్షేమం ఆశ్చర్యం గొలిపేలా పయనిస్తున్నదని భావిస్తాం. ఇన్నికోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా యువజనుల అభ్యున్నతే ధ్యేయంగాపనిచేస్తున్నామని పాలకులు ప్రకటిస్తున్నా ఇంతటి నిరుత్సాహం, నిస్పృహల్లో ఎందుకు యువజనులు మునిగిపోతున్నారనే అనుమానాలు రాకతప్పదు.అటు గ్రామాల్లో యువత,ఇటు నగరాల్లోని యువజనం కుల,మత, వర్గ,బేధాలులేకుండా అందరిలోనూ ఈ అసంతృప్తులు వ్యక్తమవుతూనే ఉన్నాయి.ఇవి పాలకులకు తెలియవని అంటే నమ్మశక్యంకాదు. అసలు యువజన సంక్షేమం కోసం చేపడుతున్నపథకాలు ఏమేరకు నిజమైన అర్హులకు అందుతున్నాయి? అందులో రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రిత పక్షపాతం వంటివి ఎందుకు నిరోధించలేకపోతున్నారు? ఇలాంటి కారణాలు ఎన్నో నిజమైన అర్హులకు దూరం చేస్తున్నాయి. అటు ఉద్యోగాలు రాక, స్వయం ఉపాధి పథకాలు కళ్లముందే అనర్హులపాలవుతుంటే నిరాశానిస్పృహలకు లోనవుతూ ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నవారు లేకపోలేదు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి.యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి. పాలకుల వైఖరిలో మార్పురావాలి. ఉద్యోగాల భర్తీకి సంబంధించి నిర్దిష్టమైన కాలపరిమితిలో పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి. యువజన సంక్షేమ కార్యక్రమాలు త్రికరణశుద్ధిగా అమలు చేయాలి.

ఎంత సైంటిస్ట్ అయినా ఫార్ములాస్‌తో మాట్లాడలేడు కదా! ప్రధానంగా భాష సహాయంతోనే మాట్లాడాలి.



ఐన్‌స్టయిన్

ఓ మర్రిగింజ మహావృక్షమైనట్లే, చిత్తశుద్ధితో చేసే చిన్న సత్కార్యం మహాఫలితాలనిస్తుంది.



కె. స్టాన్ స్లావిస్కి

# అభివృద్ధికి తూట్లు పొడుస్తున్న అవినీతి

**చట్టాలు బలహీనంగా ఉంటే, నిఘా సంస్థలు నిద్రపోతే, ప్రజలు మౌనంగా ఉంటే అవినీతి పెరుగుతుంది. దీనికి నివారణ ఒకటే సామాజిక మేలుకొలుపు. దేశం మారాలంటే ప్రజల్లో సహనం పెరగాలి.రాజకీయ నాయకులు ఆత్మవిమర్శ చేసుకోవాలి. పోలీస్ వ్యవస్థలో రాజకీయ జోక్యం పూర్తిగా తగ్గాలి. దర్యాప్తు సంస్థలకు సంపూర్ణ స్వేచ్ఛ ఇవ్వాలి.కఠినశిక్షలు తప్పనిసరి చేయాలి. పారదర్శక పాలన వ్యవస్థలను ప్రతిష్టించాలి. విద్యార్థులకు బాల్యంనుంచే నీతిపాఠాలు బోధించాలి. లంచం తీసుకున్నవారే కాదు, ఇచ్చిన వారికీ శిక్షలుండాలి. ఎన్నికల సమయంలో ఎంపీలు, ఎమ్మెల్యేలపై పటిష్ఠ నిఘా ఉంటే ఓట్ల కు డబ్బుపంచడం ఆగిపోతుంది.అధికారులు తమను తాము శుభ్రపరుచుకుంటే వ్యవస్థ మెరుగుపడుతుంది. ప్రజలు నిరసిస్తే పాలకులు వణికిపోతారు. అవినీతి రహిత భారతదేశం ఒక కలగానే మిగిలిపోతుంది అనేది ఒక నగ్న సత్యం. అందుకే మార్పు మన దగ్గర నుంచే ప్రారంభం కావాలి.**



మన్నారం నాగరాజు

ప్రపంచం మొత్తం క్యాన్సర్‌లా వ్యాపించిన ఒక వ్యాధి ఉంది శరీరానికి కాదు, సమాజానికి.రక్తప్రసరణకు కాదు,పరిపాలనకు.దేశాల భవిష్యత్తును క్షీణింపజేసే ఓ భయంకర జాడ్యం అదే అవినీతి. నాగరికతలు అభివృద్ధి చెంది,ప్రజాస్వామ్యాలు బలపడుతున్నాయని మనం చెప్పుకుంటున్నా, ఈ దుర్భందానికి ప్రపంచంలో ఇప్పటికీ శాశ్వత ఔషధం దొరకలేదు. దేశం ఎంత అభివృద్ధి చెందినదైనా, ప్రజాస్వామ్యం ఎంత పెద్దదైనా, నిబంధనలు ఎంత కఠినమైనా ఈ కలుషిత లావా మన వ్యవస్థలను మన కళ్ల ముందే కాల్చేస్తూనే ఉంది. 2003లో ఐక్యరాజ్యసమితి తీసుకున్న నిర్ణయం ప్రపంచ దేశాల పాలనలో పారదర్శకత అవసరాన్ని స్పష్టంగా చెబుతోంది. అవినీతి తాకిడికి విపరీతంగా బాధపడుతున్న ప్రపంచ ప్రజలకు ఓ మేల్కొలుపు పిలుపు. డెన్మార్క్, ఫిన్లాండ్, న్యూజిలాండ్, సింగపూర్ వంటి దేశాలు అధిక పారదర్శకతతో, కఠిన చట్టాలతో అవినీతిని చాలా వరకు అదుపులో పెట్టాయి. మరో వైపు సిరియా, దక్షిణ సూడాన్, సోమాలియా, నార్త్ కొరియా వంటి దేశాలు అవినీతి అగాధంలో పూర్తిగా కూరుకుపోయి ప్రపంచ దృష్టిలో అత్యంత అపఖ్యాతిని మూటగట్టుకున్నాయి. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ సంస్థ 1995 నుంచి ప్రకటిస్తున్న అవినీతి సూచీలో భారత్ స్థానమే మనకు అత్యంత చేదు నిజాన్ని చెబుతోంది. 180 దేశాల్లో మన దేశం 85వ స్థానంలో మాత్రమే ఉంది. ఇది మన అభివృద్ధి లక్ష్యాలకు పెద్ద అడ్డంకే కాదు, ప్రజాస్వామ్య వ్యవస్థకు దెబ్బకు దెబ్బ. అవినీతి భారతదేశంలో నిన్న మొన్నటి సమస్య కాదు. స్వాతంత్ర్యం వచ్చిన రెండేళ్లకే 1948లో జీపుల కుంభకోణం వెలుగుచూసింది. అప్పటి మన హైకమీషనర్ వి.కె.కృష్ణమీనన్, అన్ని ప్రభుత్వ ప్రోటోకాల్స్‌ను పక్కనబెట్టి 80 లక్షల రూపాయల విలువైన జీపుల కొనుగోలుకు విదేశీ కంపెనీతో అక్రమ ఒప్పందం చేసుకోవడం దేశంలో అవినీతి వ్యవస్థకు తొలి అధ్యాయం అయింది. ఆ రోజు నుంచే మన దేశంలో అవినీతి కేసులు వరదలా వస్తూనే ఉన్నాయి. ప్రభుత్వం మారినా, నాయకులు మారినా, ఆశలు మారినాకానీ అవినీతి మాత్రం ప్రతి కాలంలో రెక్కలు విప్పి ఆకాశంలో ఎగిరింది. భారతదేశ చట్టాలు, న్యాయ వ్యవస్థ, పరిపాలనలో అనేక లోపాలు ఉండటం వల్ల ఈ అవినీతి రాక్షసానికి మరింత బలం వచ్చింది. ఉన్నతాధికారులకు ఇచ్చిన విస్తృత విచక్షణాధికారాలు, నిఘా సంస్థల నిద్రలేపకపోవడం, ఫైల్ ప్రాసెసింగ్‌లో ఉన్న అడ్డంకులు, పారదర్శకత లేకపోవడం, వ్యవస్థలో పాతుకుపోయిన పనితీరు ఇవన్నీ అవినీతికి కారణమయ్యాయి. అది ఒక మొక్కలా పెరిగి చెట్టుగా మారింది. చెట్టుగా మారి అడవిగా వ్యాపించింది. చివరకు న్యాయ వ్యవస్థ ద్వారాల దగ్గరికి కూడా చేరేసుకుంది. 2021లో అత్యధిక అవినీతి ఉన్న రాష్ట్రాల జాబితాలో మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ పేర్లు చేరుకోవడం మనకు ఒక పెద్ద హెచ్చరిక. ప్రజాస్వామ్యంలో ప్రజల ప్రతినిధులుగా ఎన్నికైన ఎమ్మెల్యేలూ, ఎంపీలూ కూడా అవినీతి పాలై సమాజాన్ని తప్పుదోవ పట్టించడం దురదృష్టం. ఒకప్పుడు రాజకీయాలను సేవగా భావించేవారు. ఇప్పుడు రాజకీయాలు అత్యంత లాభదాయక వ్యాపారంగా మారిపోయాయి. ఎన్నికల్లోడబ్బు, మద్యం, బహుమతులు పంచడం సాధారణ ప్రక్రియగా మారిపోయింది. 50సంవత్సరాల క్రితం ఓటర్లకు డబ్బులివ్వాలని ఎవరూ అనలేదు. ఇప్పుడు శాసనసభ ఎన్నికలకు



100 కోట్లు, పార్లమెంటు ఎన్నికలకు 200 కోట్లు ఖర్చు చేస్తున్నారంటే ఆ డబ్బు ఎక్కడి నుంచి వస్తోంది? స్పష్టమే అవినీతి ద్వారానే. తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఓటుకు 10,000 రూపాయలు వరకూ ఇవ్వడం సాధారణంగా మారిపోయింది. ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికల్లో ఓ పార్టీ గోనెసంచుల్లో నోట్ల కట్టలతో కాలనీల్లో తిరుగుతూ ఇంటింటికి వెయ్యి రూపాయలు పంచిన ఘటన ప్రజాస్వామ్య పతనానికి చిహ్నం. ఇది కేవలం ఓట్ల కొనుగోలుకాదు. ప్రజాస్వామ్య విలువలకే ఖనన. ఇదంతా రాజకీయ నాయకులకే పరిమితం కాదు. పరిపాలన వ్యవస్థలోని ఉన్నతాధికారులు, ముఖ్యంగా ఉన్నతస్థానాల్లో ఉన్నవారు, ప్రతిష్టాత్మక పదవులలో ఉన్నవారు కూడా లంచాల్లో మునిగిపోయిన ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. 2018-19లో 643 ఫిర్యాదులు, 2019-20లో 753, 2020-21లో 581 ఫిర్యాదులు ఉన్నతాధికారులపై రావడం బాధాకరం. కాని అత్యంత భయంకరమైన పరిస్థితి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో నమోదు అవుతోంది. మొత్తం 1,15,000 మందిపై అవినీతి ఆరోపణలు రావడం దేశ పరిపాలనా దౌర్బల్యానికి స్పష్టమైన ప్రతీక. అందులో ప్రభుత్వ ఉద్యోగులపై మాత్రమే 11,000కేసులు రావడం ఆశ్చర్యం. కేవలం ప్రభుత్వ ఉద్యోగులే కాదు మౌలిక సదుపాయాలు, రియల్ ఎస్టేట్, మైనింగ్, ఏరోస్పేస్, డిఫెన్స్, విద్యుత్, ఆరోగ్య రంగాలు ప్రతి రంగంలోనూ అవినీతి శిరాకేసి కూర్చుంది. 2013లో ఎర్నెస్ట్ యంగ్ సంస్థ ఇచ్చిన నివేదిక దీనికి ధృవీకరణ. ఇప్పుడు తెలంగాణ విషయానికి వస్తే ,రిజిస్ట్రేషన్ శాఖలో జరుగుతున్న అవినీతి గురించి చెప్పాలంటే, మాటలు సిగ్గుపడతాయి. రెండు సంవత్సరాల్లో మూడు సార్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై ఏసీబీ దాడులు జరగడం కూడా ఇదే కథ చెబుతోంది. రెవెన్యూ, మున్సిపల్, పోలీస్, రిజిస్ట్రేషన్, ఏ శాఖ చూసినా లంచాల బజారుగా మారిపోయింది. భూముల రిజిస్ట్రేషన్లకు 25,000 నుంచి60,000 వరకు బహిరంగంగా లంచం తీసుకుంటున్నారంటే సాధారణ మధ్యతరగతి ప్రజలపై పడుతున్న భారాన్ని ఊహించుకోవచ్చు. చిన్నపాటి వివాదాలున్న భూములైతే లక్షల్లో డిమాండ్లు చేస్తున్నారు. అధికారులకు అండగా కొన్ని డాక్యుమెంట్ రైటర్లు, దళారులు, రాజకీయ నాయకులు కలిసిఒక వ్యవస్థీకృత అక్రమ అండర్‌వల్డ్‌ను ఏర్పరుచుకున్నారు.కొందరు రోజుకు లక్షలు సంపాదిస్తున్నట్లు ఏసీబీ విచారణల్లో బయటపడింది. వెంటనే స్పందించాల్సిన పరిస్థితి ఇది.కానీ అవినీతి అధికారులు దాడులు చేయొద్దని, లేని పక్షంలో ఉద్యోగాలకు రాకుండా సమూహంగా సెలవులు తీసుకుంటామని ప్రభుత్వానికే బెదిరింపులు పెడుతున్నారు!అవినీతిఇంత బలవంతం అవడం మన పాలనా వ్యవస్థ పతనానికి సంకేతం. హెచ్‌ఎండీఏ, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖల్లో ఆస్తుల అక్రమకేసులు, ట్రాప్‌లు,ఇవన్నీ చూస్తుంటే తెలంగాణలో ప్రతి నాలుగు రోజులకు ఒక అవినీతి కేసు నమోదవుతోంది. ఇది కేవలం అంకెల సమస్య కాదు. ఇది ప్రజాస్వామ్యానికి వచ్చిన పగుళ్లు. ఈ అన్ని ఉదాహరణలు మనకు ఒక స్పష్టమైన నిజం చెబుతున్నాయి. చట్టాలు బలహీనంగా ఉంటే, నిఘా సంస్థలు నిద్రపోతే, ప్రజలు మౌనంగా ఉంటే అవినీతి పెరుగుతుంది. దీనికి నివారణ ఒకటే సామాజిక మేలుకొలుపు.దేశం మారాలంటే ప్రజల్లో సహనం పెరగాలి. రాజకీయ నాయకులు ఆత్మవిమర్శ చేసుకోవాలి. పోలీస్ వ్యవస్థలో రాజకీయ జోక్యం పూర్తిగా తగ్గాలి.దర్యాప్తు సంస్థలకు సంపూర్ణ స్వేచ్ఛఇవ్వాలి.కఠినశిక్షలు తప్పనిసరి చేయాలి. పారదర్శక పాలన వ్యవస్థలను ప్రతిష్టించాలి. విద్యార్థులకు బాల్యంనుంచే నీతిపాఠాలు బోధించాలి. లంచం తీసుకున్నవారే కాదు, ఇచ్చిన వారికీ శిక్షలుండాలి. ఎన్నికల సమయంలో ఎంపీలు, ఎమ్మెల్యేలపై పటిష్ఠ నిఘా ఉంటే ఓట్లకు డబ్బుపంచడం ఆగిపోతుంది.అధికారులు తమను తాము శుభ్రపరుచుకుంటే వ్యవస్థ మెరుగుపడుతుంది. ప్రజలు నిరసిస్తే పాలకులు వణికిపోతారు. అవినీతి రహిత భారతదేశం ఒక కలగానే మిగిలిపోతుంది అనేది ఒక నగ్న సత్యం. అందుకే మార్పు మన దగ్గర నుంచే ప్రారంభం కావాలి. ●

# యువతకు ఆత్మస్థైర్యమే ఆయుధం

డాక్టర్. వై.సంజీవ కుమార్

నేడు యువత మేధస్సులో పదును తగ్గింది, ఆలోచనలో లోతు తగ్గిపోయింది. ఆవేశంలో వేగం పెరిగింది. కానీ వెళ్లాల్సిన గమ్యం ఏది అనేదే తెలియకుండానే పరుగెడుతున్నారు. జీవితాన్ని సార్థకం చేసుకునే వయస్సులో, తప్పటడుగులతో జీవితాన్ని నాశనం చేసే నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఆధునిక పోకడలు అధికమయ్యాయి. విలువలు, బాధ్యతలను వదిలేసేస్తున్నారు. సంతోషం, ఎంటర్టైన్మెంట్, ఎంజాయ్ అనే పేర్లతో నా జీవితం నా ఇష్టం అనే క్షణికానందంతో జీవితాలను అతలాకుతలం చేసుకుంటున్నారు. వాళ్ళ జీవితానికి ఇవ్వాల్సిన విలువ, పెద్దలకు, సమాజానికి ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వలేక సర్వస్వం కోల్పోతున్నారు. సామజిక స్పృహ, ధైర్యం లేని చోట, అవకాశాలు కనిపించవు. ఆత్మస్థైర్యం వదిలేసినప్పుడు, ప్రతి సమస్య పెద్ద కొండలా అనిపించేలా ఉంటుంది. భయంతో, అయోమయంతో, ఒక్క తప్పు అడుగు జీవితాన్ని తప్పు దిశలో నడిపేస్తోంది. విద్యార్థి దశ అభివృద్ధి కాలం, అభివృద్ధికి అన్వేషణ సమయం, జీవితానికి పునాది వేసే వయస్సు. కానీ ఈ దశలోనే యువత. దిశ మార్చి,దారితప్పి, తమలో ఉన్న అద్భుతమైన శక్తిని మరచిపోతున్నారు. వాళ్లలో కొరత ప్రతిభలో కాదు, ధైర్యాన్ని నిలబెట్టే మనసులోవారికి లోపం బుద్ధిలో కాదు. యువత ఇప్పటికైనా గ్రహించాలి. జీవితం ఒక్క రోజులో సార్థకం కాదు. కానీ తీసుకునే ఒక్క నిర్ణయం మాత్రం జీవితాన్ని మార్చిపెట్టగలదు. మనస్సులో పదును పెరిగితేనే, జీవితంలో వెలుగు పుడుతుంది. జీవితాన్ని అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తే చుట్టూ సమాజంలో కనిపించేవాటిలో ఎన్నో విషయాలను నేర్చుకోవచ్చు, అనేక సంఘటనల నుంచి గ్రహించవచ్చు, విజయం సాధించిన



ఎందరో మీ ముందు కనిపిస్తున్నారు, మీకు తెలియని వాళ్ళ జీవితాలకన్నా, మీకు కనిపిస్తున్న వాళ్ళ జీవితాలను గ్రహించండి. చిన్నస్థాయి ఉద్యోగం నుంచి అత్యున్నతమైన స్థాయికి చేరుకునేవాళ్ళు, వీధిలో వ్యాపారం నుంచి విదేశాలలో ఎగుమతులు చేసే స్థాయికి వచ్చినవాళ్లు, రీసెంట్‌గా చిన్న వయస్సులోనే శాసనసభ్యురాలిగా ఎన్నికైన మైథిలీ ఠాకూర్ ఇలా ఇందరో ఉన్నారు. వ్యాపారాలలో విజయపరంపర సాగిస్తున్న వ్యాపార వేత్తలు, ఇంకా ముఖ్యంగా ఐఏఎస్, ఐపీఎస్‌లు ఇలా ఎందరో మీ చుట్టే ఉన్నారు. వాళ్ళ జీవితాలను పరిశీలించండి, ఎన్ని ఒదిగుడుకులు ఎదుర్కొని సాధించారో అర్థం అవుతుంది. విజయం సాధించినవాళ్ళు మొదటి ప్రయత్నంలోనే గెలుపు సాధించలేదు.లక్ష్యాన్ని ఏర్పరచుకొని అహర్నిశలు కష్టపడ్డారు. ఆకలి బాధలను ఓర్చుకున్నారు. కన్నీళ్లను దిగమింగుకున్నారు. ఓడిపోయినా పట్టు విడువ లేదు, లక్ష్యాన్ని సాధించేవరకు యుద్ధమే చేసారు. జీవిత ఆశయాన్ని నిలబెట్టుకున్నారు. జీవితాన్ని సార్థకం చేసుకోవడం ఒక కల, ఆ కలను సాధిస్తే మీరే ఎందరికో మార్గదర్శకులు అవుతారు. జీవితం ఎడారి, రహదారిని నిర్మించుకో వలసింది మీరే, తప్పటడుగు వేస్తె జీవితం అగాధంలోకే వెళ్తుంది, మనిషి బానిసగా మార్చే వ్యసనాలను దరి చేర నీయకపోతే మీరు రహదారిలోనే వెళ్తునట్టే. ఎవ్వరో వచ్చి మేల్కొల్పరు.మీ జ్ఞానమే మీకు మేలుకొలుపు అవ్వాలి. జీవితం అత్యంత విలువైనది. కోల్పోవడం క్షణమే, కానీ నిలుపుకోవడం సాధించుకోవడం సాగిపోవడం జీవితాన్ని సార్థం చేసుకోవడమే. మనస్సును సానుకూలమైన వాటి పట్ల కేంద్రీకరిస్తే శక్తివంతంగా మారుతుంది. మీ దశ మార్చే వెలుగు రేఖ అవుతుంది. మీ దిశనే మార్చేస్తుంది. ఆలోచన ఓ విత్తనం, ఆచరణే దానికి జీవం. సాధిస్తే మహా వృక్షమే అవుతుంది, కావలసింది మీలో దృఢమైన సంకల్పం. ఆత్మస్థైర్యమే ఆయుధంగా మారాలి. దృఢమైన ఆచరణ కొనసాగిస్తే మీరే విజేత. ●

# ప్రజావాక్కు



## రైతులకు పెరుగుతున్న సవాళ్లు

పత్తి పంటభారత వ్యవసాయంలో కీలకపాత్ర పోషిస్తుందనే విషయం తెలిసిందే.అయితే ఇటీవలి కాలంలో పింక్ బాల్‌వార్మ్ దాడులు పత్తి రైతులను తీవ్రసవాళ్లను ఎదుర్కొనే పరిస్థితికి నెడుతున్నాయి. పత్తి కాయల లోపలికి చేరి గింజలు, నూలు రెండింటినీ పాడుచేసే ఈ పురుగు వల్ల కాయలు బయటకు ఆరోగ్యంగా కనిపించినా లోపల పూర్తిగానాశనం అవుతుంటాయి.ఫలితంగాకోత సమయంలోనే రైతులకు అసలు నష్టం తెలుస్తుంది. ఈ దాడుల కారణంగా పత్తి దిగుబడులు గణనీయంగా తగ్గిపోవడం, నాణ్యత తగ్గడం వంటి సమస్యలు ఉత్పత్తి వ్యయాలను తిరిగి పొందే అవకాశాన్నే తగ్గిస్తున్నాయి. విత్తనాలు, ఎరువులు,పురుగుమందులు, కూలీలకు భారీగా ఖర్చు పెట్టిన రైతులుచివరికిలాభం కాకుండానష్టాలతో నిలబెట్టుకోవాల్సి వస్తోంది. దీంతో రుణభారం, మార్కెట్ అనిశ్చితి, వంటి ఆర్థిక ఇబ్బందులు పెరుగుతున్నాయి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## మీసేవ సిబ్బంది సమస్యలు ఎన్నో

రాష్ట్రంలోని ప్రభుత్వ మీ సేవ కేంద్రాలలో పని చేస్తున్న సిబ్బందివారికి కనీస వేతనాలు పెంచాలి. సర్కార్ కొత్తగా ప్రవేశ పెడుతున్న సేవలవల్ల వారికి పనిభారం పెరుగుతున్నది. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రంలోని మీ సేవ కేంద్రాలుప్రజలకు అన్నిరకాల సేవలను అందిస్తున్నాయి. అయినప్పటికి గత రెండేండ్లుగా మీ సేవ కేంద్రాల కనీస వేతనాలు పెంచలేదు. వార్షిక బోనస్ ఇన్సెంటీవ్ చెల్లించలేదు. పీఎఫ్‌ఖాతాలను బ్రేక్ లేకుండా కొనసాగించడంతో పాటు హెల్త్ ఇన్సూరెన్స్ స్కీం విధివిధానాలు రూపొందించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## వికలాంగులకు డిప్యూటేషన్ రద్దు చేయాలి

వికలాంగుల ఉద్యోగులువారి ఇష్టప్రకారం వారు కోరుకొంటేనే డిప్యూటేషన్‌లో పంపాలి.కానీ బలవంతంగా పంపవద్దు.వారు దృష్టిలోపంతో వివిధ రకాల వైకల్యంతో బాధపడుతున్నారు. ఒక సంవత్సర కాలం కూడా పూర్తి కాకముందే డిప్యూటేషన్ అనిఅధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వికలాంగులు గదులు కిరాయికి తీసుకొని పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపడం జరుగుతుంది.

- రాపాక రవీందర్, జనగాం

## సోషల్ మీడియా ప్రభావం

ఆస్ట్రేలియా ప్రభుత్వం 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా వాడకాన్ని నిషేధించే దిశగా ముందడుగు వేయడం, ప్రపంచ వ్యాప్తంగా దృష్టిని ఆకర్షించింది. ఇది కేవలం నియంత్రణ చర్య మాత్రమే కాకుండా పిల్లల మానసిక ఆరోగ్యం, భద్రత, అభివృద్ధినికాపాడేందుకు తీసుకున్నసమయోచిత నిర్ణయం. భారత దేశం వంటి పెద్ద జనాభా కలిగిన దేశాల్లో ఈ చర్య మరింత అవసరం. సాంకేతిక వినియోగం పెరుగుతున్న కొద్దీ పిల్లలపై దానిదుష్ప్రభావాలు వేగంగావిస్తరిస్తున్నాయి. అందువల్ల భారత ప్రభుత్వం కూడా ఈ దిశగా ఆలోచించి, వయసు నియంత్రణ, ధృవీకరణ వంటి చర్యలను అమలు చేయడం అత్యవసరం. సోషల్ మీడియా పిల్లలపై కలిగించే హానికర ప్రభావాలు అనేకం. మొదటగా, మానసిక ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. నిరంతరం లైక్‌లు, ఫాలోవర్లు, కామెంట్ల కోసం ఎదురు చూడటం వల్ల ఆందోళన, డిప్రెషన్, తక్కువ స్వీయగౌరవం వంటి సమస్యలు పెరుగుతాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## బంగ్లాతో స్నేహం

బంగ్లా చరిత్ర ఒక మలుపు వైపుగా ప్రయాణం చేస్తున్నది. దక్షిణాసియాలోనే మూడో దేశాధినేతగా వ్యవహరించిన వ్యక్తికి మరణ దండన పడిన నేపథ్యం చూస్తున్నాం. 1971 బంగ్లా లిబరేషన్‌లో పుట్టుకొచ్చిన అంతర్జాతీయ క్రిమినల్ కోర్ట్ హసీనాకు మరణ దండన విధించింది. ఇకపోతే ఈ బంగ్లా పరిణామాలు భారత్ పైన కచ్చితంగా ప్రభావం చూపిస్తాయి. ఎలా భౌగోళికంగా భారత్ 4000 కిలోమీటర్ల పై బడి సరిహద్దును పంచుకుంటున్నది. సాంస్కృతిక స్నేహశీలతను ఆ దేశంతో కలిగి ఉంది. బంగ్లా విముక్తి పోరాటానికి భారత్ సహాయం చేసింది. అంటే భౌగోళికంగా, చారిత్రకంగా చూసిన భారత్ బాంగ్లాదేశ్ తో ఒక గొప్ప చారిత్రక నేపథ్యం కలిగి ఉంది.

-భారత అవినాష్, జనగామ

## లక్ష్మణ్‌ని హెడ్‌కోచ్‌గా నియమించాలి

వి.వి.ఎస్.లక్ష్మణ్‌ను భారత జట్టుకు హెడ్ కోచ్‌గా నియమించడం సముచితం. ఆయనకు అంతర్జాతీయ క్రికెట్‌లో విశాలమైన అనుభవం,నిశ్చల స్వభావం, ఆటగాళ్లను ప్రేరేపించే నాయకత్వ లక్షణాలుఉన్నాయి. భారతజట్టుకు ఎన్నో మరుపురాని విజయాల్ని అందించారు.ఎన్.సి.ఏ. హెడ్‌గా అనేక యువ ఆటగాళ్ల ప్రతిభనువెలికితీసిజట్టుకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతున్నారు.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

మన వి | ఎడిట్ పేజీకి..


ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# నైపుణ్య విద్యతోనే ఉద్యోగ కల్పన సాధ్యం

సొప్పరి నరేందర్

విద్య అనేది మనిషి జీవితాన్ని మార్చే జ్ఞాన ప్రక్రియ. అది కేవలం పాఠశాలల్లో, కళాశాలలో పుస్తకాలు చదవడం మాత్రమే కాదు,మనస్సును, ఆలోచనలను, ప్రవర్తనను, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే అతి పెద్ద జీవనపద్ధతి. విద్య అనేది మనిషిని లోపల నుంచి మార్చే మహోన్నత మార్గం. నైపుణ్యంతో ముందుకు నడిపిస్తుంది. నీతి విలువలతో సరైన మార్గం చూపిస్తుంది. నవచైతన్యంతో ప్రపంచాన్ని మార్చే ధైర్యం ఇస్తుంది. ఈమూడు లక్షణాలు కలిసినప్పుడే వ్యక్తి సంపూర్ణంగా ఎదుగుతాడు.సమాజం అభివృద్ధి చెందుతుంది. దేశం ముందుకు సాగుతుంది. విద్య అనేది వ్యక్తి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే శక్తివంతమైన సాధనం. ఇది కేవలం పుస్తకాల జ్ఞానం లేదా పరీక్షల మార్కుల వరకే పరిమితం కాదు. నిజమైన విద్య అంటే మనిషి ఆలోచనా విధానాన్ని మార్చే శక్తి, జీవితాన్ని సార్థకం చేసే మార్గదర్శకం. నేటి వేగవంతమైన ప్రపంచంలో నైపుణ్యాలు, నీతి,నవ చైతన్యం వంటి మూడు ముఖ్యాంశాలు ప్రతి ఒక్కరికి అత్యంత అవసరమైనవి. ఇవన్నీ కలిగినప్పుడు మాత్రమే వ్యక్తి సంపూర్ణ వికాసం సాధ్యమవుతుంది. ఈ పరిపూర్ణతను అందించే మార్గమే సమగ్ర విద్య. నైపుణ్యం ఆధునిక ప్రపంచానికి పునాది, ప్రపంచం మారుతోంది. జ్ఞానం కంటే నైపుణ్యాలే నేటి ఉద్యోగ విపణిలో ముఖ్యం అవుతున్నాయి.కంప్యూటర్ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, టీమ్‌వర్క్, సమస్య పరిష్కరణ, నాయకత్వ లక్షణాలు వంటి అనేక నైపుణ్యాలు వ్యక్తిని విజయవంతుడిగా నిలబెట్టే మెట్లు. సాంప్రదాయ విద్యలో నైపుణ్యాల మీద పెద్దగా దృష్టి ఉండలేదు. కానీ పుస్తకాల్ని కంఠస్థం చేసే విద్యతో ఉద్యోగాలు కూడా రాకపోవడం, ఆత్మవిశ్వాసం తగ్గిపోవడం వంటి సమస్యలు ఏర్పడ్డాయి. కాబట్టే విద్యావ్యవస్థ నైపుణ్యాల పెంపు వైపు మళ్లాలి. పాఠశాలస్థాయి నుండే ప్రాజెక్టు ఆధారిత అభ్యాసం, ప్రయోగాలు, ప్రాక్టికల్ శిక్షణ, డిజిటల్ లిటరసీ వంటి అంశాలను బలపరచాలి. నైపుణ్యం ఉన్న విద్యార్థి ప్రపంచంలో ఎక్కడైనా అవకాశాలను సృష్టించగలడు.నీతి వ్యక్తిత్వ వికాసానికి నిత్యావసరం, నైపుణ్యాలు ఉన్నప్పటికీ విలువలు లేకపోతే వ్యక్తి సమాజానికి హానికరుడు అయిపోతాడు. నీతి అనే విలువ మనిషిని లోపలి నుంచి మార్చుతుంది నిజాయితీ, దేశభక్తి, బాధ్యతా భారతం, పరస్పర గౌరవం, కరుణ, సేవాభావం ఇవన్నీ నీతి ద్వారా వచ్చే అంశాలు. ప్రస్తుత కాలంలో విలువలు తగ్గిపోతున్నాయని మనం ప్రతిరోజూ చూస్తున్నాం. సాంకేతికత పెరుగుతున్న కొద్దీ మానవత్వం తగ్గిపోకుండా చూసుకోవడం కూడా విద్యా వ్యవస్థ బాధ్యతే. విలువల పాఠాలు, కథలు, సమాజ సేవా కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన, గురుశిష్య సంబంధాల పట్ల గౌరవం ఇవన్నీ విద్యార్థుల్లో నీతిని పెంపొందించగల అంశాలు. మంచి విలువలతో ఉన్న విద్యార్థి భవిష్యత్తులో మంచి పౌరుడిగా మారతాడు.నవ చైతన్యం అభివృద్ధికి కొత్త



దారి, భవిష్యత్తు నవచైతన్యాన్ని కోరుతోంది. కొత్త ఆలోచనలు, కొత్త ప్రయోగాలు, కొత్త పరిష్కారాలే ప్రపంచాన్ని ముందుకు నడిపిస్తున్నాయి. విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనను ప్రోత్సహించడం అనేది సమగ్ర విద్యలో కీలక అంశం. కేవలం పాఠాలు నేర్పించడం సరిపోదు. ఆ పాఠాలపై సందేహాలు అడగడం, కొత్త ప్రయోగాలు చేయడం,వైఫల్యం భయపడకుండా ముందుకు సాగడం వంటి ధైర్యం విద్యార్థికి ఉండాలి. ల్యాబ్‌లు, ఇన్నోవేషన్ క్లబ్‌లు, సైన్స్ ఫెయిర్‌లు, స్టార్టప్ ఆలోచనలకు ప్రోత్సాహం ఇవన్నీ నవ చైతన్యాన్ని పెంపొందించే మార్గాలు. నవ చైతన్యంతో ఉన్న విద్యార్థి ఉద్యోగం కోసం వెతకడు, ఉద్యోగాలను సృష్టించే సామర్థ్యం కలిగి ఉంటాడు. సాంకేతిక రంగం నుంచి వ్యవసాయం వరకు ప్రతిచోటా ఈ సృజనాత్మక ఆలోచనకు అవసరం పెరిగింది. సమగ్ర విద్య అనేది విద్యార్థిని ఒకే కోణంలో కాకుండా పలు కోణాలలో ఎదగనిచ్చే ప్రక్రియ. అందులో విద్యా జ్ఞానం, సృజనాత్మకత, నైతికత, సామాజిక బాధ్యత, శారీరక ఆరోగ్యం, భావోద్వేగ పరిపక్వత అన్నీ సమపాళ్లలో ఉండాలి. పుస్తకాల జ్ఞానంతో పాటు జీవితానికి అవసరమైన విలువలను నేర్పడం, నైపుణ్యాలను పెంపొందించడం, సమస్యలను సృజనాత్మకంగా పరిష్కరించే ఆలోచనను పోషించడం ఇవన్నీ సమగ్ర విద్యాలక్ష్యాలు. సమగ్ర విద్య ఎందుకు అవసరం అంటే సమాజంలో మార్పులు వేగంగా జరుగుతున్న ఈ యుగంలో సమగ్ర విద్య అనేది చాలా కీలకం. ఎందుకంటే ఇది వ్యక్తిని జ్ఞానం కలిగిన వాడిగా, నైపుణ్యం ఉన్నవాడిగా, విలువలు పాటించే పౌరుడిగా, సృజనాత్మక ఆలోచకుడిగా మారుస్తుంది. దేశ అభివృద్ధికి ఇలాంటి పౌరులే అవసరం. పాఠశాలల నుండి ఉన్నత విద్యా సంస్థల వరకు సమగ్ర విద్యను అమలు చేయడం వల్ల ఆరోగ్యవంతమైన, ఆత్మవిశ్వాసంతో నిండిన, బాధ్యత గల,ఆవిష్కరణాత్మక యువత పెరిగి దేశాన్ని ముందుకు నడిపించగలుగుతుంది. విద్య అనేది వ్యక్తిని మాత్రమే కాకుండా, సమాజాన్ని, దేశాన్ని కూడా మార్చగల మహాశక్తి. నైపుణ్యం, నీతి, నవ చైతన్యం ఈ మూడు అంశాలు ఏ ఒక్కరి జీవితాన్నైనా సార్థకంగా మార్చగలవు. కానీ ఇవన్నీ ఒకే చోట పొందాలంటే సమగ్ర విద్య తప్పనిసరి. దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థలో మార్పులు వేగం పుంజుకుంటున్నాయి. నూతన యుగ అవసరాలకు అనుగుణంగా పాఠశాలల నుండి ఉన్నత విద్య వరకు సమగ్ర విద్య, నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ అభ్యాసం వంటి అంశాలు ప్రముఖ స్థానం సంపాదిస్తున్నాయి. విద్యా నిపుణుల అభిప్రాయం ప్రకారం, విద్య అంటే కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా,విద్యార్థి వ్యక్తిత్వాన్ని అన్నికోణాల్లో అభివృద్ధి చేసేసమగ్ర ప్రక్రియకావాలని సూచిస్తున్నారు. ఇటీవలి సంవత్సరాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా విధానాల్లో కూడా ఈ మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పాఠశాలల్లో కొత్త కార్యక్రమాలు, నైపుణ్య ఆధారిత కోర్సులు,సాంకేతిక పరికరాల వినియోగం పెరగడంతో విద్యార్థుల అభ్యాస పద్ధతుల్లో గణనీయమైన మార్పులు చోటు చేసుకున్నాయి.ప్రాజెక్టుఆధారిత అభ్యాసం,కమ్యూనికేషన్ స్కిల్స్, జీవన నైపుణ్యాలు, విలువల విద్య వంటి అంశాలను తరగతులలోకి తీసుకువస్తూ పాఠశాలలువిద్యార్థులను భవిష్యత్తువైపు తీర్చిదిద్దుతున్నాయి. నేటితరం ఉద్యోగాలకేకాదు, జీవితానికి సిద్ధమవ్వాలి. అందుకోసం నైపుణ్యం, నీతి, సృజనాత్మకత కలిసి నడిచే విద్య అవసరం. ●

5_5.qxd 11/21/2025 12:06 AM Page 1



ప్రకాశం
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## జ్ఞానసముపార్జనకు గ్రంధాలయాలు దోహదం

### - జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ





**ఒంగోలు, ప్రభాతవార్త**

జ్ఞానాన్ని సంపాదించుకోవడానికి గ్రంధాలయాలు దోహదపడతాయని జాయింట్ కలెక్టర్, జిల్లా గ్రంధాలయ పర్సన్ ఇన్‌చార్జి గోపాలకృష్ణ రోణంకి పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా గ్రంధాలయ సంస్థ ఆధీనంలో ఉన్న జిల్లా కేంద్ర గ్రంధాలయం ఒంగోలు నందు 58వ జాతీయ గ్రంధాలయ వార్షికోత్సవ వేడుకలలో చివరి రోజు ముగింపు వేడుకల సందర్భంగా ముఖ్య అతిధిగా జాయింట్ కలెక్టర్, పర్సన్ ఇన్‌చార్జి జిల్లా గ్రంధాలయ సంస్థ గోపాలకృష్ణ రోణంకి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వారు విద్యార్థినీ, విద్యార్థులకు కొన్ని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా చినిగిన చొక్కా అయినా వేసుకో కానీ ఒక మంచి పుస్తకాన్ని కొనుక్కో సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం చెప్పారు. అనగా పుస్తకం జ్ఞానాన్ని పెంపొందిస్తుంది. వారంలో ఒక్క రోజు అయినా గ్రందాలయాన్ని సందర్శించి మీరు ఏదో ఒక ఆక్టివిటీని అలవర్చుకొని అది పేపర్ చదవడం డ్రాయింగ్ వేయడం మొదలగు ఆక్టివిటీలో పాల్గొని మీ జ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిందిగా సూచించారు. సెల్ ఫోన్ కు దూరంగా ఉండి వార్తా పత్రికలను పుస్తకాలను చదవడం అలాగే మీ కలలను డెవలప్ చేసుకోవాలని, మీకు నచ్చిన కలలు సంగీతం నృత్యం డ్రాయింగ్ పెయింటింగ్ మొదలగు డెవలప్ చేసుకొని ఒక్క చదువుకే ప్రాధాన్యత ఇవ్వకుండా కలలను కూడా ప్రోత్సహిస్తూ ముందుకు వెళ్తూ మీ గమ్యాన్ని మీరు చేరుకోవాల్సిందిగా సూచించారు. ఈ వారోత్సవ కార్యక్రమంలో పాల్గొనినందుకు విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు. వారం రోజుల పాటు జరిగినటువంటి పోటీలలో పాల్గొని విజేతలుగా పొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి జీవీ శివారెడ్డి, ఇన్‌చార్జి డిప్యూటీ లైబ్రేరియన్ కే.సంపూర్ణమ్మ, సందీప్ అనిల్, శివకుమారి, గోవిందమ్మ, కార్యాలయ సిబ్బంది సాంసన్, కృష్ణవేణి, మృదుల్ కుమార్, గ్రంధాలయ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బూటకపు ఎన్ కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలి

### - సీపీఐ జాతీయ కార్యదర్శి కే.రామకృష్ణ డిమాండ్



**ఒంగోలు, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం చేస్తున్న బూటకపు ఎన్‌కౌంటర్లపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కే.రామకృష్ణ డిమాండ్ చేశారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రామరాజ్యం పేరుతో రాక్షస పాలన సాగిస్తున్నారన్నారు. ప్రతి రోజు నక్సలైట్లను దారుణంగా కాల్చి చంపటమే పనిగా పెట్టుకున్నారన్నారు. నక్సలైట్లు వద్ద పోలీసులు ఉన్నారని, పారా మిలిటరీ దళాలు ఉన్నాయని, ఆయుధాలు ఉన్నాయనే పేరుతో కేంద్ర బలగాలు అమాయకులైన గిరిజన ప్రజలను ఎన్‌కౌంటర్ల పేరుతో చంపటం ఎంత వరకు సబబు అన్నారు. తాము చర్చలకు సిద్ధమని ఒక పక్కా నక్సలైట్లు ప్రకటనలు చేస్తున్నప్పటికీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మానవ మారణ కాండను కొనసాగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరి పుత్రులను చర్చలకు పిలిచి వారి సమస్యలను చర్చించి, వాటికి పరిష్కార మార్గం చూపాల్సిన కేంద్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా మారణ కాండను సృష్టిస్తుందన్నారు. ప్రధాని మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాలు పూర్తి స్థాయిలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన, ఒక హంతక ప్రభుత్వాన్ని కొనసాగిస్తున్నారన్నారు. దీనిని ప్రజలు సహించరని, ప్రజాస్వామ్య వాదులంతా దీనిని ఖండించాలని పిలుపునిచ్చారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎన్‌కౌంటర్లు ఖండించే వారిపై కూడా కేసులు ఉంటాయని, తమ నెక్స్ట్ టార్గెట్‌లు అర్బన నక్సలైట్లని పేర్కొనటం దుర్మార్గమన్నారు. నేడు నక్సలైట్లు, రేపు కమ్యూనిస్టులు, ఆ తర్వాత లౌకికవాదులు, ప్రజాస్వామ్య వాదులపై కూడా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాడులు జరిపి ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజాస్వామ్య వాదులు తమ గళాన్ని మరింత విప్పాలని పిలుపునిచ్చారు. బూటకపు ఎన్‌కౌంటర్లపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, ఒంగోలు నగర కార్యదర్శిశ్రీరామ్ శ్రీనివాసులు, ఇన్సాఫ్ రాష్ట్ర నాయకులు ఎంఏ సాలార్ తదితరులు పాల్గొన్నారు.

## వినికిడి లోపంతో బాధపడుతున్న బాలుడికి ఎన్7 స్పీచ్ ప్రాసెసర్ పంపిణీ

**ఒంగోలు, ప్రభాతవార్త**

5వ తరగతి చదువుతున్న మహమ్మద్ ఫర్హాన్ కబేళా బజార్, ఒంగోలు వయసు 11 సంవత్సరాలు వారికి వినికిడి లోపంతో బాధపడుతున్నారని ఎన్-7 స్పీచ్ ప్రాసెసర్ మంజూరు కొరకు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు, కలెక్టర్‌కి అభ్యర్ధన చేశారు. వారి అభ్యర్ధనను సానుకూలంగా పరిశీలించి, ఎంపీ లాడ్స్ నిధుల నుండి రూ.4,05,400 ఎన్-7 స్పీచ్ ప్రాసెసర్‌కు మంజూరు చేసి యంత్రమును అందజేయడమైంది. ఎన్-7 స్పీచ్ ప్రాసెసర్ పొందిన లబ్దిదారుడు మహమ్మద్ ఫర్హాన్ వారి తల్లి షేక్ సబిహా, సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు సీహెచ్ సువార్త వారితో పాటుగా జిల్లా కలెక్టర్‌ని కలిసి తన కుమారునికి అందించిన అమూల్య సహాయానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ బాలుడితో వినికిడి యంత్రం పని తీరుపై అడిగి తెలుసుకున్నారు.

## కంభం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని 2 షాపులలో చోరీ

### - షట్టర్లు పగలగొట్టి లోనికి ప్రవేశించిన వైనం



**కంభం, నవంబరు 20, ప్రభాతవార్త**

కంభం ఆర్టీసి బస్టాండ్ సమీపంలో నిత్యం ప్రయాణికులు, ప్రజలతో రద్దీగా ఉండే ప్రాంతంలో బుధవారం రాత్రి మూడు షాపుల షట్టర్లు పగలగొట్టిన దొంగలు రెండు షాపులలో సుమారు పదివేలకు పైగా నగదును దోచుకెళ్లిన సంఘటన జరిగింది. వివరాల్లోకి వెళితే కంభం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో సాయి బాలాజీ ట్రేడర్స్ నారాయణ ఏజెన్సీసీస్ టెక్సమో మోటార్ షాపు ,నంది పైపుల షాపుల తాళాలను పగులగొట్టిన దొంగలు షట్టర్లను ధ్వంసం చేసి నారాయణ ఏజెన్సీ షాపులలో రూ.5వేల నగదు మల్లికార్జున ఎలక్ట్రికల్ షాపులో కౌంటర్లో దాచిన రూ.6వేల నగదును దొంగలు ఎత్తుకెళ్లారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో దొంగలు నిర్భయంగా షట్టర్ తాళాలు పగలగొట్టి దొంగతనం చేయడంపై ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. బాధిత షాపుల యజమానులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు నాగిరెడ్డి పల్లెలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**కొమరోలు, నవంబర్ 20 ప్రభాతవార్త**

మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. తాటిచెర్ల మోటు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోగల, నాగిరెడ్డిపల్లె ఫీడర్లోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఉదయం 9గంటల నుండి, సాయంత్రం 6గంటల వరకు ఆర్డిఎస్ఎస్ కొత్త లైన్ వేయడం జరుగుతుందని కావున విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాల్సిందిగా తెలిపారు.

## మంత్రివర్యులు పొంగూరు నారాయణను మర్యాదపూర్వకంగా కలిసిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల



**ఒంగోలు - ప్రభాతవార్త**

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్‌శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ సచివాలయం లోని వారి కార్యాలయంలో గురువారం సాయంత్రం మర్యద పూర్వకంగా కలసి ఒంగోలు నియోజక వర్గంలోని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకోని వెళ్లిన స్థానిక శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన్ రావు ఈ సందర్భంగా జనార్ధన్ తెలియజేస్తూ ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌లో అభివృద్ధి పనులుకు పోతురాజు కాలవ,నల్ల వాగుల అభివృద్ధికి నిధులు మంజూరు గురించి ప్రతిపాదనలు, మెప్మాలో గతంలో జరిగిన మరియు ప్రస్తుతం జరుగుతున్న అవినీతి పైన లోత్తిన విజిలెన్స్ ఎంక్వయిరీ వేయాలి అన్ని,మున్సిపల్ కార్పొరేషన్‌కి రావలిసిన నిధులు సుమారు 79 కోట్లు ,కాంట్రాక్టర్‌లకు రావల్సిన పెండింగ్ బిల్స్ మంజూరు విషయం గురించి మాట్లాడినట్లు తెలియజేసారు.

## కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది

### - మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు

**చీరాల టౌన్, నవంబర్ 20, ప్రభాతవార్త**

చీరాల నియోజకవర్గంలోని టీడీపీ కార్యకర్తలు అధైర్య పడవద్దని ప్రతి కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే కొండయ్య అండగా ఉంటారని మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు అన్నారు.ఇటీవల మృతి చెందిన టీడీపీ సీనియర్, కార్యకర్త జగ్గారపు శ్రీనివాసరావు కుటుంబాన్ని చైర్మన్ పరామర్శించారు. కార్యకర్త మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. మృతుని చిత్రపటానికి నివాళులర్పించి,ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.చైర్మన్ వెంట పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# పెద్దమంతనాలలో గిరిజనుడు హత్య

### - నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు

**పెద్దదోర్నాల, నవంబర్ 20, ప్రభాతవార్త**

పెద్దదోర్నాల మండలం పెద్దమంతనాలలో గురువారం చెంచు గిరిజనుడు హత్యకు గురయ్యారు. ఈ సంఘటనలో పెద్ద మంతనాల చెంచు గూడానికి చెందిన ఆర్తి అంకన్న(25) మృతి చెందాడు. సమాచారం అందుకున్న యర్రగొండపాలెం సీఐ అజయ్ కుమార్, ఎస్సై వి.మహేష్, సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి నిందితుని కోసం గాలింపు చర్యలు చేపట్టారు. యర్రగొండపాలెం సీఐ అజయ్ కుమార్ తెలిపిన వివరాల మేరకు నాగన్న చేతి కట్టెలు అమ్ముకునేందుకు కుంటకు వెళ్లి తిరిగి ఇంటికి రాగా అప్పటికే భార్య మద్యం తాగి ఉంది. ఎవరు నీకు మద్యం తాపారని భర్త నాగన్న భార్యను అడుగగా అంకన్న తాపాడని ఆమె తెలిపింది. దీంతో కోపగించిన నాగన్న కమ్యూనిటీ హాల్ దగ్గర అంకన్న ఉన్నట్లు తెలుసుకుని అక్కడికి వెళ్లి అంకన్నపై నాగన్న బోడ్లో ఉన్న కత్తితో గుండెలపై దాడి చేశాడు. తీవ్ర గాయాలతో నేలకొరిగిన అంకన్నను ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. యర్రగొండపాలెం సీఐ అజయ్ కుమార్ పర్యవేక్షణలో ఎస్సై వి.మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్కాపురం ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం సీఐ కే.అజయ్‌కుమార్ మాట్లాడుతూ మారుణాయుధాలు (కత్తులు, గొడ్డళ్లు అంబులు) కలిగి ఉండడంచట్టరీత్య నేరమని హెచ్చరించారు.





# రహదారిపై గ్రానైట్ డస్ట్ పడితే చర్యలు తప్పవు





**బల్లికురవ, నవంబర్ 20, ప్రభాతవార్త**

నివేశన స్థలాలు ఖాళీగా ఉన్న స్థలాలలో గ్రానైట్ కర్మగారాల నుండి దస్టును తరలిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహారిస్తూ రహదారుల నిండా గ్రానైట్ వ్యర్థాలు పడితే చర్యలు తప్పవని ఎస్సై నాగరాజు హెచ్చరించారు. గత రెండు రోజులుగా మండల కేంద్రమైన బల్లికురవలో గ్రానైట్ ఫ్యాక్టరీల నుండి దస్టును తరలించే క్రమంలో ట్రాక్టర్ టక్కుల నుండి రహదారిపై మట్టి పడిపోవడం, బస్సులు లారీలు వచ్చే క్రమంలో, దుమ్ము కమ్మేసి, ప్రజలకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. ప్రజల నుండి ఫిర్యాదులు అందిన నేపధ్యంలో ఎస్సై నాగరాజు సత్వరం స్పందించారు. ట్రాక్టర్ యజమానులతో మాట్లాడి రహదారిపై వాటర్ ట్యాంకుతో నీటిని చల్లించే పక్రియను గురువారం రాత్రి ఆరంభించారు. కూడలి నాలుగు వైపులా నీటిని చల్లించారు. రోడ్డుపై గ్రానైట్ వ్యర్థాలు పడే విధంగా ట్రాక్టర్లు నడిపితే చర్యలు తప్పవని, మట్టి తోలుకునే వారు రహదారిపై నీటిని చల్లించే బాధ్యతను కూడా తీసుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాలతో పరిహాసలాడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు దూళిపాల హనుమంతరావు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## గిరిజనులకు అండగా రిటైర్డ్ ఉద్యోగులు

**పెద్దదోర్నాల, నవంబర్ 20, ప్రభాతవార్త**

నల్లమల అటవీ ప్రాంతం లింగంవారిపల్లెకు చెందిన 30 గిరిజన కుటుంబాలకు నిత్యవసర సరుకులు వస్త్రాలను కర్నూలుకు చెందిన రిటైర్డ్ ఉద్యోగి దంపతులు సంజ పోగు అబ్రహం, సతీమణి కమలమ్మలు కలిసి గురువారం జరిగిన కార్యక్రమంలో గిరిజనులకు పంపిణీ చేశారు. సమాజ సేవలో ఇలాంటి చిన్న సహాయమే పెద్ద ఆశగా మారుతుందని భావించిన ఈ దాతలు గిరిజనులకు పంపిణీ చేశారు. ఈ సహాయం గిరిజన కుటుంబాలలో ఆనందం నింపాయి. ఈ కార్యక్రమం ఇమ్మానియేలు ట్రైబల్ మినిస్ట్రీస్ పాస్టర్ వై.ఇమ్మానియేలు ఆధ్వర్యంలో జరిగింది.



## కార్తీక వనభోజన మహోత్సవం ఘనంగా నిర్వహణ

### - మొక్కలు నాటిన ఎమ్మెల్యే ఉగ్ర



**కనిగిరి, నవంబర్ 20, ప్రభాతవార్త**

కనిగిరి-కంభం ప్రధాన రహదారిలో ఉన్న అటవీ నగరవనంలో గురువారం అటవీశాఖ ఆధ్వర్యంలో కార్తీక వన భోజన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రముఖఅతిధిగా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరై మొక్కలను నాటి పర్యావరణ సంరక్షణ ప్రాధాన్యత చాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర వనాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఆహ్లాదాన్ని అందించే పచ్చదన కేంద్రంగా ఈ నగర వనాన్ని తీర్చిదిద్దేందుకు అవసరమైన నిధులు మంజూరుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందిస్తాయని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ పి.శ్రీనివాసరావు, కనిగిరి రేంజ్ అధికారి ఉమామహేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, తహసీల్దార్ జయలక్ష్మీ, విద్యుత్ శాఖ ఈఈ ఉమాకాంత్,ఎస్సై తుళ్లూరి శ్రీరామ్,టీడీపీ పట్టణ అధ్యక్షుడు షేక్‌ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.



## లింకు రోడ్డు బాగు చేస్తే.. ట్రాఫిక్‌కి చెక్..!

### - ఉగ్ర ఆదేశించిన ఓనగూరని లింకు రోడ్డు సౌకర్యం



**కనిగిరి, నవంబర్ 20, ప్రభాతవార్త**

కనిగిరి పట్టణంలో వాహనాల రద్దీ రోజు రోజుకు పెరుగుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. పట్టణంలో ప్రధాన రహదారులపై ట్రాఫిక్ జాం సమస్య తీవ్రతరమవుతున్న తరుణంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ట్రాఫిక్ సమస్యను తగ్గించే దిశగా లింక్ రోడ్ల అభివృద్ధి కార్యక్రమాలకు ముందడుగు వేశారు. ఇటీవల కాలంలో 8వ వార్డులోని రైస్ మిల్లు వీధి- కొత్తూరు రోడ్డు మధ్య నున్న లింక్ రోడ్డును జేసీబీ సహాయంతో శుభ్రపరిచే పనులు ప్రారంభమయ్యాయి. గత 25 సంవత్సరాలుగా చెట్లతో మూసుకుపోయిన ఈ మార్గాన్ని, ఎమ్మెల్యే ఉగ్ర ఆదేశాల మేరకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు సుసిద్ధం చేశారు. ఈ రహదారి అభివృద్ధి పూర్తయితే ఒంగోలు బస్టాండ్ నుంచి కొత్తూరు చేరుకునే వాహనదారులకు సౌకర్యం కలుగుతుంది. ఇప్పటి వరకు ఉప్పు రోడ్డు, పామూరు బస్టాండ్ మార్గం ద్వారా కొత్తూరుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండగా, ఈ లింక్ రోడ్డు ద్వారా తక్కువ సమయంలో, రద్దీ లేకుండా సులభంగా ప్రయాణం సాధ్యమవుతుంది. అయితే ప్రస్తుతం ఈ లింకు రోడ్డు కొంత మేర ఆక్రమణకు గురైందని తెలిసింది. దీంతో ప్రజలు, అధికారులను వెంటనే స్పందించి రోడ్డును మరమ్మత్తులు చేయించి, ఆక్రమణలు తొలగించి వావాహనదారులకు శాశ్వత సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పట్టణ అభివృద్ధి పట్ల ఎమ్మెల్యే ఉగ్ర చూపుతున్న కృషి పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నూతన గృహ నిర్మాణం కోసం దరఖాస్తుల స్వీకరణ

**వేటపాలెం, నవంబర్ 20, ప్రభాతవార్త**

నూతన గృహ నిర్మాణం కోసం ఎదురు చూస్తున్న వారు మీ పరిధిలోని గ్రామ వార్డు సచివాలయాల నందు పేరు నమోదు చేసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఒక ప్రకటన వెలువడింది. గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ తమప రిధిలోని గ్రామం నందు సర్వే నిర్వహించుచున్నారని, పక్కా



గృహంలేని ప్రతి ఒక్కడు ఈ సర్వేలో తమ వివరాలు నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ సర్వే గడువు నవంబర్ 30వ తేదీతో ముగియనుందని, కనుక ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే సహకారాలు, ఇతర సంప్రదింపులు కొరకు గృహ నిర్మాణ సంస్థ ఏఈ వేటపాలెం వారిని సంప్రదించాల్సిందిగా తెలియజేశారు.

## కాలభైరవ స్వామి పూజలు నిర్వహించిన శిద్దా లక్ష్మి పద్మావతి





**ఒంగోలు - ప్రభాతవార్త**

శ్రీ స్వర్ణాకర్షణ కాలభైరవ సేవా సమితి ఒంగోలు వారి ప్రథమ వార్షిక మహోత్సవం ఒంగోలు మంగమూరు రోడ్డు గాయత్రి మందిరంలో ఘనంగా జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి,శిద్దా రాఘవరావు సతీమణి శ్రీమతి శిద్దా లక్ష్మీ పద్మావతి మరియు ప్రముఖ పారిశ్రామికవేత్త శిద్దా సూర్యప్రకాశరావు, జయశ్రీ దంపతులు హాజరై శ్రీ స్వర్ణాకర్షణ కాలభైరవ స్వామి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శిద్ధా లక్ష్మీ పద్మావతిచే ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా కాలభైరవ చిత్రపటాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా వచ్చిన ముఖ్య అతిథులకు శ్రీ స్వర్ణాకర్షణ కాలభైరవ కమిటీ సభ్యులు ఈ కాలభైరవ చిత్రపటాలను అందజేశారు అనంతరం సుమారుగా 400 మందికి అన్న ప్రసాద వితరణ వచ్చిన ఆదిత్య అతిథులుచే లక్ష్మీ పద్మావతి చేతుల మీదుగా ప్రారంభించారు కార్యక్రమంలో గాయత్రి మందిర సెక్రటరీ తూనుగుంట మల్లికార్జునరావు మందిర వైస్ ప్రెసిడెంట్ పివి.శేఖర్ ఆలపాటి సీతారామయ్య మరియు గాయత్రి మందిర కమిటీ సభ్యులు,శిద్దా వెంకట ప్రసాద్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉమ్మడి పోరాటాలతోనే కార్మికుల సమస్యల పరిష్కారం

### - విశాఖపట్నం బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపు



**చీరాల టౌన్, నవంబర్ 20, ప్రభాతవార్త**

వర్క్ అవుట్‌సోర్సింగ్ పేరిట మున్సిపల్ కార్మికులపై మళ్లీ ప్రైవేటీకరణ ముప్పు ఎత్తిపోతలవుతున్న నేపధ్యంలో అన్ని మున్సిపల్ కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటానికి సిద్ధమవాలని సీఐటీయు రాష్ట్రప్రధాన కార్యదర్శి కే.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. నెల్లూరు మున్సిపల్ పరిధిలో వర్క్ అవుట్ సోర్సింగ్ అమలుపై ప్రభుత్వం చేసిన ప్రయత్నాలను కార్మికుల ఐక్య పోరాటం తిప్పి కొట్టిందని ఆయన గుర్తు చేశారు. గతంలో 2014-19 లో టీడీపీ ప్రభుత్వం జీవో 279 ద్వారా కార్మికులను మున్సిపాలిటీల నుండి గెంటి వేయాలని చూసినప్పుడు నాలుగున్నరేళ్ల నిరంతర పోరాటం చేశామని, ఆ పోరులో ఐదుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయి, వందలాది మందికి లాఠీ దెబ్బలు తగిలాయని 250 మందికి పైగా జైలు పాలయ్యారని తెలిపారు. ఆ సమయంలో ఆరు నెలల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వర్క్ అవుట్ సోర్సింగ్‌ను ఉపసంహరించుకోవడానికి కార్మికుల పోరాటమే కారణమైందని అన్నారు. ఇప్పుడు టీడీపీ కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తికాకమునుపై అదే విధానాన్ని పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తోందని, నెల్లూరులో ప్రభుత్వ అణిచివేతనుఎదుర్కొని కార్మికులు టెండర్లను అడ్డుకున్నారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సంఘీభావ ర్యాలీలు, ధర్నాలు నిర్వహించడం ఐక్యతకు నిదర్శనమని అన్నారు. ఈ ఏడాది జులైలో జరిగిన సమ్మెలో ఇంజనీరింగ్ కార్మికుల జీతాల పెంపు సాధ్యమైందని వివరించారు. 2026 జనవరి 4న విశాఖ పట్టణంలో జరగనున్న సీఐటీయు అఖిల భారత మహాసభల ర్యాలీ, బహిరంగ సభను ఘన విజయవంతం చేయాలనిఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా అధ్యక్షుడు ఎం.వసంతరావు, ఎన్.బాబురావు, మున్సిపల్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి గుంటగాని ఇమ్మానియేలు,యెండ్లూరి సింగయ్య, నూతలపాటి రాజు, కోటేశ్వరమ్మ, మరియమ్మ, నాగరాజు, రాజేశ్వరి, ఏశోద, దానమ్మ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో ప్రకృతి వ్యవసాయ కషాయాలు



**సంతమాగులూరు, నవంబర్ 20, ప్రభాతవార్త**

సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామంలో గడ్డం వీరారెడ్డి ఆర్‌బీసీ కేంద్రంలో రసాయన మందులకు బదులుగా ప్రకృతిలో సహజంగా తయారు చేసిన అన్ని రకాల కషాయాలను అందుబాటులో ఉంచినట్లు ఎఫ్ ఎంటీ శిరీష తెలిపారు. అందులో బాగంగా రైతులకు అవగాహన కలిగే విధంగా గురువారం 50 లీటర్ల అగ్ని అస్త్రం రైతుల సమక్షంలో తయారు చేసినట్లు తెలిపారు. మండలంలో రైతులందరికి కావాలసిన అన్నిరకాల తెగుళ్ళ ,పురుగుల నివారణకు అన్నిరకాల కషాయాలు అందుబాటులో ఉంచడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ టీఎం శిరీష,యూనిట్ ఇన్‌చార్జి నాగూర్‌వలి, షేక్ బాజి ,రైతులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంధాలయ వారోత్సవాలు

**- వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేత**



**సంతమాగులూరు ,నవంబర్ 20, ప్రభాతవార్త**

గ్రంధాలయ వారోత్సవాలు గురువారంతో ముగిసినట్లు సంతమాగులూరు గ్రందాలయ పాలకుడు బాదం విజయ భాస్కరరెడ్డి తెలిపారు. గత వారంగా జరిగిన వారోత్సవాలలో పాల్గొన్న విద్యార్థులు యువకులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు 58వ గ్రందాల వారోత్సవాల ముగింపు సంధర్బంగా బహుమతులు ప్రధానం చేశామన్నారు. ముగింపు కార్యక్రమానికి మండల పరిషత్ అద్యక్షులు ఎనుబర్ల యల్లమంద, సంతమాగులూరు సర్పంచ్ పుచ్చకాయల నాగేశ్వరరావు,కార్తికేయ విద్యా సంస్థల అదినేత పి. యసోద శివారెడ్డి,బీసీ వసతి గృహ వార్డెన్ వై.చెన్నకేశవులు,పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్బంగా గ్రందాలయాన్ని ప్రతి రోజు సందర్శించే నిత్య పాఠకుడు బోడ్డు గోవిందరాజులు ను ఘనంగా సన్మానించారు. చివరి రోజు 45 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని బహుమతులు స్వీకరించారని గ్రంధాలయ పాలకుడు బాదం విజయ భాస్కరరెడ్డి తెలిపారు.

## రేపు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం

**సంతమాగులూరు ,నవంబర్ 20 ,ప్రభాతవార్త**

సంతమాగులూరు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఈనెల 22న శనివారం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ది అధికారి గద్దల జ్యోతిర్మయి తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు ఎనుబర్ల యల్లమంద అద్యక్షతన ఉదయం 11గంటలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించడం జరుగతుందన్నారు. ఈ సమా వేశానికి ఎంపీటీసీ సభ్యులు, అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు అన్ని శాఖల అధికారులు తగిన సమాచారంతో హాజరుకావాలని ఎంపీడీఓ తెలిపారు. సమావేశానికి హాజరుకాని శాఖ అధికారులపై క్రమశిక్షణా చర్యలకు సంభందిత శాఖల ఉన్నతాధికారులకు సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు.

## వైయస్సార్‌సీపీ కార్యకర్తలకు చింతలపూడి భరోసా





**బల్లికురవ, నవంబర్ 20, ప్రభాతవార్త**

అద్దంకి వైకాపా ఇన్‌చార్జి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ గురువారం మండలంలోని వైదన గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా సమస్యలు ఎదుర్కొన్న ప్రతి కార్యకర్త ఇంటికి వెళ్లి భుజం తట్టి భరోసా ఇచ్చారు. ముందుగా నాగిపోగు యేసుదాసు దశదినకర్మ కార్యక్రమానికి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న అద్దగిరి బలరాంని వారి నివాసంలో కలుసుకుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుండి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కె.ఆంజనేయులును పరామర్శించారు. పార్టీ సానుభూతిపరులు నాగిపోగు దయామణి నివాసానికి వెళ్లి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ దేవినేని కృష్ణబాబు,స్థానిక నేతలు ఉన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన, ఆటల పోటీలు



**వెలిగండ్ల, నవంబర్ 20, ప్రభాతవార్త**

58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా వెలిగండ్ల కస్తూరిబా గాంధీ బాలికల కళాశాల, మండల ప్రాథమిక పాఠశాల, శ్రీ సాయి వికాస్ స్కూల్, శ్రీకృష్ణ అప్పర్ ప్రైమర్ స్కూల్‌లో విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన పోటీ, కర్రల ఆట, డ్రాయింగ్ స్కిప్పింగ్, తదితర పోటీలు నిర్వహించి గ్రంధపాలకుడు భాస్కరరావు ఆధ్వర్యంలో ముగింపు సభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి దాసు ప్రసాద్ పాల్గొని విద్యార్థులకు గ్రంధాలయం యొక్క అలవాటు చేసుకోవాలని కోరారు. గ్రంధాలయంలోని పుస్తకాలు చదివి చాలా మంది ఉన్నత శిఖరాలు చేరుకున్నారని, మీరు కూడా వారి వలే మంచి స్థాయిలో ఉండాలని తెలియజేశారు. ఈ వారోత్సవాల సందర్భంగా వివిధ రకాల పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు ఎంఈఓ చేతుల మీదుగా బహుమతులు అందించారు. విద్యార్థినీ, విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ ఉమావతి, డి.వెంకటేశ్వరరెడ్డి, మేరీ, సుబ్బమ్మ, ధనలక్ష్మి, రత్న, అనిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## వీఆర్‌ఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- యూనియన్ కార్యదర్శి బోగెం వెంకటయ్య డిమాండ్**



**వెలిగండ్ల, నవంబర్ 20, ప్రభాతవార్త**

వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేయాలని అర్హులకు వీఆర్వోలుగా ప్రమోషన్ ఇవ్వాలని నామినీ పని చేస్తున్న వారిని వీఆర్వోలుగా నియమించాలని, అక్రమ డ్యూటీలను రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ధర్నాలో భాగంగా గురువారం వెలిగండ్ల మండల తహశీల్దార్ ఎం.వాసుకి డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రం ఇచ్చారు. అనంతరం కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో కేబినెట్ హోదాలో కూటమి ప్రభుత్వం వచ్చాక జీతాలు పెరుగుతాయని, ప్రమోషన్లు అమలు చేస్తారని, వీఆర్ఏలు ఆశించారని, కానీ గత 16 నెలలు కాలంలో కూటమి ప్రభుత్వం వీఆర్ఏల సమస్యలు ఏ ఒక్కటి పరిష్కరించలేదని వాపోయారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి, సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి వీరబోయిన అంకయ్య, మండల కమిటీ సభ్యులు ఈర్ల పోలయ్య పాల్గొన్నారు.

## జాతీయ గ్రంధాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు



**మార్టూరు, నవంబర్ 20, ప్రభాతవార్త**

మార్టూరులోని శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల ఏడవ రోజు ముగింపు వేడుకలను గురువారం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాపరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాస రావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి గ్రంధపాలకురాలు ఏ.శకుంతల అధ్యక్షత వహించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో మొత్తం 60 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలల హక్కులపై అవగాహన



**మార్టూరు, నవంబర్ 20, ప్రభాతవార్త**

బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా మార్టూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సమగ్ర శిక్ష ఎపిఎల్ఎస్ కోఆర్డినేటర్ వి.సత్య సాగర్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అభ్యసిస్తున్న విద్యార్థినులకు బాలల హక్కులు, బాల్య వివాహాల నివారణ, పోలీస్ హెల్ప్‌లైన్ 100, చైల్డ్‌లైన్ 1098, డ్రగ్స్ వినియోగం, గుడ్ టచ్-బ్యాడ్ టచ్, అలాగే వ్యక్తిగత పరిశుభ్రత వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రూత్‌మేరీ జాయ్, సీఆర్పీ ఎస్.రామారావు పాల్గొన్నారు.

## జాతీయ జల అవార్డు గ్రహీతకు ఎమ్మెల్యే ఏలూరి సన్మానం



**మార్టూరు, నవంబర్ 20, ప్రభాతవార్త**

నీటి సంరక్షణలో అత్యుత్తమ కృషికి, ప్రకాశం జిల్లాకు చెందిన జాతీయ జల అవార్డు గ్రహీతకు పొదిలి రాజశేఖరరాజు ను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. మార్టూరు ఎఫర్ట్ కార్యాలయంలో రాజశేఖరరాజును అభినందించారు. రాజశేఖరరాజు ఎఫర్ట్ స్వచ్ఛంద సంస్థలో పని చేయడం అందరికి గర్వకారణం అని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. మానవ నాగరికత నీరున్న చోటే విలసిల్లిందని, జీవ కోటికి నీరే ఆధారం అన్నారు. మానవ సమూహం అంతా నదీలోయలు, సముద్ర తీరాలు, ఇతర జలవనరుల పరిసరాల్లోనే స్థిరపడటమే నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫర్ట్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు మోహనరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకటరావు, నాయకులు తాటి నాగేశ్వరరావు, ఇంటూరి ఆంజనేయులు, ఆదినారాయణ, రజాక్, జనార్ధన్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సమాచార శాఖ కమీషనర్ చావలి సునీల్ దాతృత్వం

**- ఇష్టకామేశ్వరి దేవాలయ సందర్శనకు వచ్చి గిరిజనుల వినతి మేరకు బోరు, మోటార్‌కు నిధులిచ్చి సమస్య పరిష్కరించిన కమీషనర్**





**పెద్దదోర్నాల, నవంబర్ 20, ప్రభాతవార్త**

నల్లమల అరణ్యంలోని ఇష్టకామేశ్వరి దేవాలయాన్ని దర్శించుకునేందుకు రాష్ట్ర సమాచార శాఖ కమీషనర్ చావలి సునీల్ ఇటీవల అటవీశాఖ ప్రొటోకాల్ సిబ్బంది, దోర్నాల మండల తహసీల్దార్ సీహెచ్ కుమార్‌రెడ్డి, వీఆర్వో వెల్దండ నాగేశ్వరరావు కలిసి విచ్చేశారు. ఆలయ దర్శనం అనంతరం ఇష్టకామేశ్వరి దేవాలయం పరిసర గిరిజనులు ఆయనను కలిసి బోరు మోటార్ లేక తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామనే బాధను తెలియజేస్తూ బోరు మోటారు ఏర్పాటు చేయడానికి సహాయం చేయమని కోరారు. వర్షకాలంలో మోటార్ లేక అడవిలో త్రాగునీటికి అల్లాడిపోయామని తమ గోడును విన్నవించుకున్నారు. గిరిజనుల బాధను అర్థం చేసుకున్న రాష్ట్ర సమాచార కమీషనర్ చావలి సునీల్ వెంటనే స్పందించారు. తాను నిధులు కొత్త మోటార్ సోలార్ డ్రైవ్ ఇస్తానని కొత్త మోటార్, సోలార్ డ్రైవ్, ఖర్చులు ఎస్టిమేషన్ నివేదికను పంపమని తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి, అటవీశాఖ సిబ్బందిని ఆదేశించారు. వారి ప్రతిపాదనలు మేరకు రూ.5వేలు గురువారం అందజేసి గిరిజనులకు సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఆలయ దర్శనానికి వచ్చిన సందర్భంలోనే గిరిజనుల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర సమాచార కమీషనర్ చావలి సునీల్ చూపిన కరుణ భక్తి భావాన్ని చూపించడంతో పాటు సేవ స్ఫూర్తించి మానవతను చాటుకున్నాడు.

## విద్యుత్ సరఫరాలో నిర్లక్ష్యం.. ఆందోళనకు దిగిన రైతులు

**- మా వ్యవసాయానికి సరిపడా విద్యుత్ ఇవ్వకపోతే పెద్ద ఎత్తున ధర్నా చేపడతాం**

**- సబ్ స్టేషన్ వద్ద ఆందోళనకు దిగిన ఆ గ్రామ రైతులు**



**పుల్లలచెరువు, నవంబర్ 20, ప్రభాతవార్త**

మండలంలోని మర్రివేముల గ్రామంలో రైతులు గురువారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టి తమ సమస్యలను బహిర్గతం చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామ రైతులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యవసాయం కష్టాల్లో ఉండకూడదనే ఉద్దేశంతో పగటి పూట 9 గంటల నిరంతరం విద్యుత్ సరఫరా అందించాలని విద్యుత్ శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికి.. మర్రివేముల గ్రామంలో మాత్రం అధికారులు ఈ ఆదేశాలను తుంగలో తొక్కి వారి ఇష్టానుసారంగా వ్యవహరించడం మంచి పద్దతి కాదని వారు ఆందోళన చేపట్టారు. అదే విధంగా సంబంధిత అధికారులు రైతులకు సమయానికి, సరిపడే విద్యుత్ ఇవ్వకపోవడంతో పంటల సాగు తీవ్రంగా దెబ్బతింటోందని, బావులు, మోటార్లు పనిచేయక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని దీంతో రైతులు పూర్తిగా నష్టపోయే అవకాశం భాగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు చేయాల్సిన విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వల్లే రైతులు అనవసర సమస్యలు ఎదుర్కొంటున్నారని రైతులు ఆరోపించారు. విద్యుత్ సరఫరా లోపాల వలన పంట కాలం నష్టపోక ముందే సమస్యను పరిష్కరించాలని, గ్రామానికి తక్షణమే స్థిరమైన విద్యుత్ సరఫరా అందించాలని వారు డిమాండ్ చేశారు. మా డిమాండ్ అమలు జరగకపోతే అవసరమైతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టేందుకు వెనుకాడబోమన్నారు. దీంతో రైతులు ఆందోళనతో సబ్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత నెలకొనడంతో అధికారులు అక్కడికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. గ్రామానికి వెంటనే క్రమబద్ధమైన విద్యుత్ అందిస్తామని చెప్పడంతో సబ్ స్టేషన్ వద్ద సద్దుమనిగిన ఉద్రిక్తత.

## ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు




**యర్రగొండపాలెం, నవంబర్ 20, ప్రభాతవార్త**

యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో ముఖ్య అతిథిగా యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతోనే జాబ్ మేళ కార్యక్రమాలు ముమ్మరం చేస్తున్నానని తెలిపారు. యర్రగొండపాలెం పట్టణంలో ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాన్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో దాదాపుగా 9 కంపెనీలు పాల్గొన్నాయి. జాబ్ మేళాకు 19 సంవత్సరాలు నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా పూర్తి చేసిన నిరుద్యోగ యువతీ, యువకులు హాజరయ్యారు. ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.13 వేల నుంచి రూ.20వేల వరకు జీతం ఇవ్వడం జరుగుతుందని స్కిల్ హబ్ కోఆర్డినేటర్ బి.విజయ కుమారి తెలిపారు. ఈ కార్యక్రమం తెలుగుదశం పార్టీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబుతో పాటు మార్కెట్ యార్డు చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగల్‌రెడ్డి, జిల్లా తెలుగు యువత నాయకులు వేగినాటి శ్రీనివాస్, పుల్లలచెరువు నాయకులు శెనగ నారాయణరెడ్డి, బోగోలు సుబ్బారెడ్డి, ఎస్సీ విభాగపు నాయకులు చేదూరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మాజీ ఎంపీపీ మృతి

**- పరామర్శించిన ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు**



**యర్రగొండపాలెం, నవంబర్ 20, ప్రభాతవార్త**

అనారోగ్యంతో మాజీ ఎంపీపీ గోపిదేశి వెంకటేశ్వరు (79) మృతి చెందారు. యర్రగొండపాలెం పట్టణంలో నివసిస్తున్న గోపిదేశి వెంకటేశ్వర్లు గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. చికిత్స పొందుతూ గుంటూరు ఆసుపత్రిలో బుధవారం రాత్రి మృతి చెందారు. గోపిదేశి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీలో సొసైటీ ప్రెసిడెంట్‌గా, 1973 జిల్లా పరిషత్ కోఆప్షన్ నెంబరుగా, ఆ తరువాత 1983 లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ తొలి మండల అధ్యక్షుడిగా పని చేసి అంచలంచలుగా ఎదిగి 1995లో యర్రగొండపాలెం ఎంపీపీగా పని చేశారు. బీసీ నాయకుడిగా రాజకీయాలలో అజాత శత్రువుగా పేరుగడించారు. ఎంతో ఎత్తుకు ఎదగవలసిన ఆయన ముక్కుసూటి తనంతో రాజకీయాలలో సరైన స్థానానికి ఎదగలేకపోయారనే చర్చ ఉంది. నేటి రాజకీయాలలో పొసగలేక గత కొన్నేళ్ళ నుంచి క్రియశీలకంగా రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఆయన మృతదేహానికి యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, మార్కెట్ యార్డు చైర్మన్ చేకూరి సుబ్బారావు, పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగల్‌రెడ్డి, జిల్లా తెలుగు యువత నాయకులు వేగినాటి శ్రీనివాస్, పుల్లలచెరువు పార్టీ నాయకులు శెనగ నారాయణరెడ్డిలతో పాటు పలువురు ఉన్నారు.

## చదలవాడ, హెచ్‌నిడమానూరులో స్వామిత్వ గ్రామ సభలు



**నాగులుప్పలపాడు, నవంబర్ 20, ప్రభాతవార్త**

మండలంలోని చదలవాడ, హెచ్ నిడమానూరు గ్రామాలలో ప్రత్యేక స్వామిత్వ గ్రామ సభలు గురువారం నిర్వహించడం జరిగింది. గత రెండు మాసాలుగా స్వామిత్వ సర్వే చేపట్టి ప్రతి ఇంటిని, నివేశన స్థలాన్ని, వివిధ నిర్మాణాల యొక్క కొలతలు నిర్ధారణ చేసి(గ్రౌండ్ ట్రూథింగ్) అనంతరం సంబంధిత యాప్ నందు కొలతలను ఆన్‌లైన్ చేయడం జరిగింది. ప్రస్తుతం నోటీసులు ద్వారా ఆస్తి యజమానులకు కొలతల వివరాలను అందజేసి అభ్యంతరాలను తీసుకోవడం జరుగుతుంది. ఈ పక్రియను గ్రామ ప్రజలు ఆస్తి యజమానులు సద్వినియోగం చేసుకుని తద్వారా శాశ్వత ప్రాపర్తీ కార్డు, రైట్ ఆఫ్ రికార్డు పొందవచ్చును. దీని వల్ల లీగల్ సమస్యలు తొలగి, అమ్మకం, కొనుగోలు సులభతరం అవుతుంది. ఆస్తిపై రుణాలు పొందే అవకాశం, ఇంటిపన్ను,ప్రాపర్టీ టాక్స్ చెల్లింపులు సాధ్యమవుతుందని ఎంపీడీవో తేళ్ల రవికుమార్ పేర్కొన్నారు.

## లీకేజీ అయిన చిన్న కండ్లేరు చెరువుకు మరమ్మత్తులు ఎక్కడా..

**- పట్టించుకోని పాలకులు.. చోద్యం చూస్తున్న అధికారులు**

**- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్**



**పుల్లలచెరువు, నవంబర్ 20, ప్రభాతవార్త**

ఎంతో కాలంగా మన పశ్చిమ ప్రాంతమైన పుల్లలచెరువు మండలానికి చెందిన ప్రజలకు జీవనాడిగా నిలిచే చిన్న కండ్లేరు చెరువు ఎడమ కాలువలో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న లీకేజీ రైతుల్లో తీవ్ర ఆందోళనలు రేకెత్తిస్తోంది. చెరువుల్లో నీరు నిల్వ ఉండాల్సిన సమయంలో రోజుల తరబడి లీకేజీ కారణంగా నీటిమట్టం పడిపోతోందని, చెరువు కట్ట బలహీనపడే ప్రమాదం ఉందని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ అన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం బృందం పుల్లలచెరువు చిన్న కండ్లేరు లీకేజీ ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ పురోగమనం పేరుతో ఏ ప్రభుత్వం వచ్చినా చెరువుల పరిరక్షణపై సరైన దృష్టి పెట్టకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో చెరువు కట్టకు గండి పడినప్పుడు అప్పటి మంత్రిగా ఉన్న ఆదిమూలపు సురేష్ కొంతపాటి పూడ్చే పనులు చేపట్టినప్పటికి అవి ఫలితం ఇవ్వకపోవడంతో లీకేజీ సమస్య యధాతధంగా కొనసాగిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం బాధ్యతలో ఉన్న నేపథ్యంలో వెంటనే జోక్యం చేసుకుని చెరువు కట్టను రక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. చెరువు కట్ట బలహీనత కొనసాగితే కింద తెల్లగట్లతో పాటు పరిసర గ్రామాలు ప్రమాదంలో పడే అవకాశముండడంతో రైతులు గండిపడే భయంతో రాత్రింబవళ్లు ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. టీ-5 కాలువకు అనుబంధంగా ఉన్న ఈ చెరువు ఒక టీఎంసీ సామర్థ్యం కలిగి ఉండగా, భూగర్భ జలాల పెరుగుదలకు ప్రధాన ఆధారంగా నిలుస్తుందని, దాదాపు 2500 ఎకరాలకు సాగునీరు, 5000 బోర్లకు ఈ చెరువు జీవనాధారమని ఆయన గుర్తు చేశారు. నీరు ఇలా వృధా అవుతుండగా అధికారులు, ప్రజా ప్రతినిధులు చలనం లేకపోవడం బాధాకరమని, మరికొద్ది రోజులు ఇలా కొనసాగితే రాబోయే వ్యవసాయ కాలం సంక్షోభంలో పడుతుందని రైతులు పేర్కొన్నారు. చెరువులో ఇప్పటికే రెండు అడుగుల మేర నీరు బయటకు వెళ్లిపోయినట్లు రైతులు తెలిపారు. ఈ విషయం మీద మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఇరిగేషన్ శాఖ అధికారులను రైతు సంఘం ఇప్పటికే అప్రమత్తం చేసినట్లు తెలిపారు. చెరువు కట్టకు శాశ్వత పునరుద్దరణ పనులకు ఒక కోటి 40 లక్షల ప్రతిపాదనను ప్రభుత్వం వద్దకు పంపినట్లు అలాగే ఎప్డిఏ కింద 20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఇరిగేషన్ విభాగం ఫోన్ ద్వారా తెలిపిందని రైతు సంఘం నాయకులు వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, నీటిపారుదల శాఖ వారు తక్షణ చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు, ధర్నాలు తప్పవని, రైతు సంఘం మిగతా సంఘాలతో కలిసి ఉద్యమానికి సిద్దమవుతామని నాయకులు హెచ్చరించారు. చెరువును కాపాడుకోవడం ఈ ఆయకట్టు కింద ఉన్న ప్రతి రైతు బాధ్యతగా వారు పిలుపునిచ్చారు. ఆయన వెంట రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేవండ్ల శ్రీనివాస్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మన్నె సాంబశివరావు, వెలుగొండ ప్రాజెక్టు సాధన సమితి సభ్యులు కొర్లకుంట జానకిరఘు, జి.గురునాథం, కే.కోటిరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఇదెమ్మ, ఆయకట్టు మాజీ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, ఆనందరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వేములపాడులో కోటి సంతకాల సేకరణ



**హనుమంతునిపాడు, నవంబర్ 20, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు, ప్రకాశం జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పిలుపు మేరకు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు ఎక్కంటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి సూచనలతో మండల వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో వేములపాడు పంచాయతీ అధ్యక్షులు గుంటక రమణారెడ్డి అధ్యక్షతన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వేములపాడు గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి శ్యామల సాంబిరెడ్డి, మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు చెక్క బాల, మాలపాటి వెంకట రామిరెడ్డి, ఆకుతోట ప్రతాప్, మండల ట్రేడ్ యూనియన్ ఉపాధ్యక్షుడు రాయ వెంకటేశ్వరరెడ్డి, గుంటకల పెద్దన్న, గాయం పెద్ద కాశిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, మాలపాటి బలరామిరెడ్డి, శ్యామల వెంకటేశ్వరరెడ్డి, కేతు బోయిన రామయ్య, బూతపాటి కోటేశ్వరరావు, బత్తుల సుధాకర్, డ్రైవర్ రాముడు, పవన్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలి



**హనుమంతునిపాడు, నవంబర్ 20, ప్రభాతవార్త**

గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని హనుమంతునిపాడు మండలం తహసీల్దార్ నాగూర్ మీరాకు వీఆర్‌ఏ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. తొలుత తహసీల్దార్ కార్యాలయం ఎదుట మండల వీఆర్‌ఏలు నిరసన కార్యక్రమం, ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏ సంఘం నాయకులు మౌలాలి మాట్లాడుతూ అర్హత కలిగినటువంటి వీఆర్‌ఏలను వీఆర్వోలుగా అటెండర్లుగా ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్నటువంటి వీఆర్‌ఏ పోస్టులు భర్తీ చేయాలని మరణించిన అనారోగ్య కారణంతో ఉన్న వీఆర్‌ఏ కుటుంబాలకు తిరిగి వారి కుటుంబ సభ్యులకు వీఆర్‌ఏ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వీఆర్‌ఏ సంఘం కార్యదర్శి చింతకుంట్ల ఏసు మాట్లాడుతూ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, రాత్రుల డ్యూటీలను నివారించాలని, ఇతర పనులకు వీఆర్‌ఏలను కేటాయింపు నిలుపుదల చేయాలని కోరారు. ఈ ధర్నాకు మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ పేద కుటుంబాల నుండి వచ్చినటువంటి వీఆర్‌ఏల పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో వేతనాలు పెంచలేదని గతంలో ఇచ్చినటువంటి డీఏను తిరిగి వెనక్కి తీసుకున్నారని కనీస వేతనాలు రూ.26వేలు ఇవ్వాలన్న నిబంధన ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. అత్యంత తక్కువ వేతనాలతో కుటుబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. చాకిరి బారెడు రాబడి మూరెడు లాగా వీఆర్‌ఏల పరిస్థితి ఉందన్నారు. రెవెన్యూ వ్యవస్థ సక్రమంగా కొనసాగాలంటే గ్రామంలో వీఆర్‌ఏ తోడ్పాటు లేకుండా అసాధ్యమని గుర్తించాలని తెలిపారు. అలాంటి వీఆర్‌ఏల పట్ల నిర్లక్ష్యం వీడి వీరి సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వీఆర్‌ఏ చేసే పోరాటంలో తమ సంఘం అండగా నిలుస్తుందని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, నారాయణ, అచ్చయ్య, ప్రభాకర్, ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాలపై అవగాహన ర్యాలీ




**సీఎస్‌పురం, నవంబర్ 20, ప్రభాతవార్త**

కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం 2025లో భాగంగా సామాజిక మాధ్యమాల పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. గురువారం కళాశాల ఆవరణంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులతో కలిసి ప్లకార్డ్స్ చూపిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ యువతలో సోషల్ మీడియా పట్ల పెరుగుతున్న వ్యసనం, సమాజంపై చూపుతున్న ప్రభావంపై అవగాహన కల్పించారు. చెడు వ్యసనాలకు పోకుండా, మంచి విషయాల కోసం సమాజ శ్రేయస్సు కోసం సోషల్ మీడియాను ఉపయోగించాలని కోరారు. ఈ ర్యాలీలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఇరసలగుండంలో స్వామిత్వ గ్రామసభ



**కొనకనమిట్ల, నవంబర్ 20, ప్రభాతవార్త**

మండలంలోని ఇరుసలగుండం పంచాయతీలో స్వామిత్వ గ్రామ సభ గురువారం నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి.ఈశ్వరమ్మ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటి కొలతలు తీసి వాటి విలువలను నమోదు చేయడం జరుగుతుందని, దీంతో స్థిరాస్తికి భద్రత కల్పించేందుకే ఈ స్వామిత్వ సర్వే ముఖ్య ఉద్దేశం అన్నారు. వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ గోపిరెడ్డి ఓబుల్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన టీచర్

**కురిచేడు, నవంబర్ 20, ప్రభాతవార్త**

తన వద్ద విద్యాబుద్దులు నేర్చుకుంటున్న విద్యార్థినుల పట్ల ఓ గురువు అసభ్యంగా ప్రవర్తిస్తున్న సంఘటన కురిచేడు మండలం కల్లూరు ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్నట్లు వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. కల్లూరు ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న టి.సురేష్ ఆ పాఠశాలలో చదువుకుంటున్న పలువురు బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఈ వ్యవహారం జరుగుతున్నట్లు దీనిపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. బుధవారం నాడు ఓ బాలిక తండ్రి అతని ప్రవర్తనను గమనించి టీచర్‌ను నిలదీసి దూషించారు. ఈ లోపు గ్రామస్తులు కూడి అతనిని గట్టిగా మందలించారు. ఇదే విషయం కురిచేడు ఎంఈఓ ఆర్ వస్త్రామ్ నాయక్ దృష్టికి వెళ్ళగా సమాచారాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటామని ఎంఈఓ తెలిపారు.

7_7.qxd 11/21/2025 12:09 AM Page 1



## తహాశీల్దార్ నుండి ఉత్తమ వీఆర్వో అవార్డు అందుకున్న వెంకట స్వామి



**సంతనూతలపాడు, నవంబర్ 20, ప్రభాతవార్త**
మొంథా తుఫాన్‌లో సంతనూతలపాడు కేంద్రంలో విశిష్ట సేవలు అందించినందుకు గాను సంతనూతలపాడు ఒకటవ వీఆర్వో పసుపులేటి వెంకటస్వామికి గురువారం నాడు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సంతనూతలపాడు తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి ఉత్తమ వీఆర్వో అవార్డును అందజేశారు. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఇందులో భాగంగా వీఆర్వో వెంకటస్వామికి సంతనూతలపాడు మండలంలో ఉత్తమ వీఆర్వో అవార్డును కేటాయించారు. కలెక్టర్ రాజాబాబు నుండి కేటాయించిన ఈ అవార్డును ఈ సందర్భంగా వీఆర్వో వెంకటస్వామికి తహసీల్దార్ నారాయణరెడ్డి ప్రధానం చేశారు. పలువురు వీఆర్వోలు ఈ సందర్భంగా ఉత్తమ వీఆర్వో అవార్డు అందుకున్న వెంకటస్వామిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పీవీ రామ్‌తేజ్, మద్దులూరు, పేర్నమిట్ట కేంద్రాల వీఆర్వోలు, కసుకుర్తి హనుమంతరావు, కసుకుర్తి జాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూరుశాతం పూర్తిపై వేములపాడులో స్వామిత్వ ప్రత్యేక గ్రామసభ



**సంతనూతలపాడు, నవంబర్ 20, ప్రభాతవార్త**
నూరుశాతం పూర్తికి సంబంధించి మండలం ఎం.వేములపాడు గ్రామంలో గురువారం నాడు స్వామిత్వ ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. దీనిపై ఎటువంటి అభ్యంతరాలు ఉంటే గ్రామస్తులు తెలియజేస్తే వాటికి సంబంధించి తిరిగి కొలతలు నిర్వహిస్తామని వేములపాడు పంచాయతీ కార్యదర్శి నల్లూరి కాశమ్మ ఈ సందర్భంగా పేర్కొన్నారు. వేములపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని వేములపాడు, గొర్లమిట్ట, మట్టిపాడు, గ్రామాల్లో ఈ స్వామిత్వ సర్వే పక్రియ నూరుశాతం పూర్తి అయినట్టు కార్యదర్శి కాశమ్మ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అరుణకుమారి, సంతనూతలపాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, వేములపాడు సర్పంచ్ ఈర్ల విజయలక్ష్మి, వీఆర్వో షేక్ మౌలాలి, గ్రామస్తులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత కంప్యూటర్ కోర్సు శిక్షణ తరగతులు

**సంతనూతలపాడు, నవంబర్ 20, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం ఎండ్లూరు డొంక పరిధిలోని జిల్లా స్థాయి మహిళా ప్రాంగణంలో మహిళలకు ఉచిత కంప్యూటర్ కోర్సు శిక్షణా తరగతులు జరగనున్నట్లు మహిళా ప్రాంగణ జిల్లా మేనేజర్ కే.మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 15 నుండి 45 సంవత్సరాల లోపు గల మహిళలు దీనిని సద్వినియోగపరుచుకోవాలని మేనేజర్ మాధవి కోరారు. వివరాల కొరకు మొబైల్ నెంబరు 9963005209 ను సంప్రదించాలని ఆమె తెలిపారు.

## వివిధ పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం



**సంతనూతలపాడు, నవంబర్20, ప్రభాతవార్త**
58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా సంతనూతలపాడు మండలం రుద్రవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం నాడు విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులను పంపిణీ చేశారు. రుద్రవరం గ్రంధాలయశాఖ ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఆర్.రంగనాయులు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. సంతనూతలపాడు ఎంఈఓ సంతనూతలపాడు ఎంఈఓ డి.వెంకారెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేశారు. గ్రంధాలయాల ప్రాముఖ్యత, పుస్తక పఠనం, తదితర వాటిపై ఎంఈఓ వెంకారెడ్డి తెలియజేశారు. గ్రంధపాలకులు శేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. వివిధ పోటీలలోని విజేతలకు ఎంఈఓ వెంకారెడ్డి, రిటైర్డ్ గ్రంధాలయ ఉద్యోగి వెంకటరమణారెడ్డి, హెచ్‌ఎం రంగనాయకులు, ఉపాధ్యాయులు జయశ్రీ, భారతి, శ్రీను తదితరులు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞానానికి నాంది గ్రంధాలయం

### - ఒంగోలు డిప్యూటీ డీఈవో చంద్రమౌళీశ్వర్





**సంతనూతలపాడు, నవంబర్ 20, ప్రభాతవార్త**
ప్రతి ఒక్కరిలో విజ్ఞానం పెంపొందించేందుకు గాను గ్రంధాలయాలు ఎంతగానో తోడ్పాటుని స్తాయని ఒంగోలు డిప్యూటీ డీఈవో చంద్రమౌళీశ్వర్ పేర్కొన్నారు. సంతనూతలపాడులోని ఏపీ గురుకుల పాఠశాలలో గురువారం సాయంత్రం గ్రంధాలయం శాఖ ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో ఒంగోలు డిప్యూటీ డీఈవో చంద్రమౌళీశ్వర్ ముఖ్య అతిధిగా పాల్గొని అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఏపీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కే.అనంతయ్య అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమాన్ని సంతనూతలపాడు గ్రంధాలయ శాఖ గ్రంధపాలకులు కే.సత్యనారాయణ పర్యవేక్షించారు. ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు సంతనూతలపాడు గ్రంధాలయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఏపీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. అంబేద్కర్ ఎన్నో పుస్తకాలను చదివి మంచి జ్ఞానం పొంది రాజ్యాంగాన్ని రాయగలిగారని ఒంగోలు డిప్యూటీ డీఈఓ చంద్రమౌళీశ్వర్ పేర్కొన్నారు. విద్యార్థులకు పుస్తక పఠనం ఎంతో అవసరమన్నారు. గ్రంధాలయం అనేది విజ్ఞాన నిలయమన్నారు. విద్యార్థులు భాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తహసీల్దార్ నారాయణరెడ్డి కోరారు. వారం రోజులు పాటు విద్యార్థులకు స్థానిక ఏపీ గురుకుల పాఠశాలలో చిత్రలేఖనం, వ్యాసరచన, పాటలు, క్విజ్, మ్యూజికల్ చైర్స్ తదితర పోటీలు, ప్రదర్శనలు నిర్వహించారు. వీటిలో విజేతలకు ఒంగోలు డిప్యూటీ డీఈఓ చంద్రమౌళీశ్వర్, ఎంఈఓ వెంకారెడ్డి, తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి, ఏపీ గురుకుల పాఠవాల ప్రిన్సిపాల్ అనంతయ్య, మాజీ జడ్పీటీసీ తన్నీరు శ్రీనివాసరావు, కేంద్రపాలకులు కే.సత్యనారాయణ తదితరులు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ ఏ.కరుణాకర్‌రావు, అసిస్టెంట్ ప్రధానోపాధ్యాయులు డి.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

### తిమ్మారెడ్డిపల్లెలో కోటి సంతకాల సేకరణ



**హనుమంతునిపాడు, నవంబర్ 20, ప్రభాతవార్త**
ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్ సీపీఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పిలుపుమేరకు, మండలం వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి ఆధ్వర్యంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వేశపోగు గురుప్రసాద్, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ కస్తాల బాలాజీ అధ్యక్షతన గురువారం మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ నందు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. ఇంటింటికి వెళ్లి మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణను నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ అనే విషయాన్ని ప్రజలకు వివరించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ తక్షణం ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి శ్యామల సాంబిరెడ్డి, మండల వైస్ ఎంపీపీ రుద్రపాటి శోభ సాల్మన్ రాజ్, నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి, మండల ప్రచార కమిటీ అధ్యక్షుడు కలికాయి నారాయణ, కోలా గురు, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు మల్లెల వెలుగొండయ్య, మండల మహిళా అధ్యక్షురాలు కస్తాల బేబి, మీనిగ రాధా, వేములపాడు కన్వీనర్ గుంటక రమణారెడ్డి, నల్లగండ్ల సర్పంచ్, కన్వీనర్ బత్తుల శ్రీనివాసరెడ్డి, కొండారెడ్డిపల్లి కన్వీనర్ కొండపరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, వణుకూరి రామిరెడ్డి, మల్లెల నాగేంద్రారెడ్డి, భీమవరపు చెన్నయ్య, గాయంవారిపల్లి కన్వీనర్ ఇట్టెం కృష్ణ, వేశపోగు సుందరం, బంక నరసింహులు, ఎస్కే కాశీం, బూతపాటి కోటేశ్వరరావు, నాలి కొండలు, వంటరా గురవయ్య, ఎలికా తిరుపతయ్య, నాలి కొండలు, వంటరా గురవయ్య, ఎలికా తిరుపతయ్య, ఎలిక శ్రీను, ఎలికా వెంకటేశ్వర్లు, వంటరా కృష్ణయ్య, వంటరా వెంకట నారాయణ, పల్నాటి బాల చెన్నయ్య, ఎలికా చిన్న తిరుపతయ్య, వంటరా గురునారాయణ, పగడాల కేశవులు, నలగాటి బ్రహ్మయ్య, ఎగిటి తిరుపతయ్య, బద్దెపూడి ఎర్రయ్య, ధారా నాగయ్య, కోడలి చిన్న ఓబులు, వేశపోగు వెంకటయ్య, కోడలి వెంకటేశ్వర్లు, వేశపోగు ఇమ్మానియేలు, బొమ్మనబోయిన కొండయ్య, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనంతోనే సామాజిక చైతన్యం : మన్నం త్రిమూర్తులు








**అద్దంకి , నవంబరు 20, ప్రభాతవార్త**
అద్దంకిలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్బంగా గురువారం పలు హైస్కూల్స్ కాలేజీల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రంథాలయం దగ్గర నుండి మున్సిపల్ ఆఫీస్, పాత బస్టాండ్ మీదగా అంబేద్కర్ విగ్రహం వరకు "పుస్తకంతో నడక" ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనకు సృజన అధ్యక్షులు గాదేపల్లి దివాకర్ దత్తు అధ్యక్షత వహించారు. పుస్తకం చేత పట్టుకొని" పుస్తకంతో నడక "ర్యాలీలో 200 మంది విద్యార్థులకు పైగా ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచినది. గ్రంథాలయ వారోత్సవాల ప్రోగ్రామ్ ఆర్గనైజర్ అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు మాట్లాడుతూ పుస్తక పఠనం, సాహిత్యం తోనే స్వాతంత్ర సమరంలో బ్రిటిష్ నియంతృత్వ పోకడను ఎదిరించేలా సామాజిక చైతన్యాన్ని నింపిన గ్రంథాలయ ఉద్యమం,ఆ ఉద్యమంలో పాల్గొన్న త్యాగధనులకు జేజేలు జోహార్లు త్రిమూర్తులు అన్నారు. ప్రతి స్కూల్లో గ్రామంలో వాడవాడల గ్రంథాలయాలు ఏర్పాటు చేసే దిశగా ప్రతి ఒక్కరు ఆలోచించాలని, ప్రజా సమస్యలను పరిష్కరించేది సామాజిక దృక్పథంతో కూడిన సామాజిక చైతన్యం అని త్రిమూర్తులు తెలిపారు. గత సంవత్సరం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ చొరవతో అద్దంకి ఎన్ఎస్పి కార్యాలయ ప్రాంగణంలో అద్దంకి గ్రంథాలయమునకు 10 సెంట్లు స్థలం ఇవ్వటం జరిగింది. ఈ సంవత్సరాంతం లోగా గ్రంథాలయ నిర్మాణ పనులు మొదలయ్యేలా మంత్రివర్యులు చర్యలు తీసుకోగలరని త్రిమూర్తులు అన్నారు.. ఉపాధ్యాయులు మంచి కంటి వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ సమాజంలో అభివృద్ధి చదువుతోనే ముడిపడి ఉన్నదని, విద్యాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. వారం రోజులు పాటు గ్రంథాలయ వారోత్సవాలను బాధ్యతగా తీసుకొని విజయవంతం చేసిన మన్నం త్రిమూర్తులను అద్దంకిగ్రంథాలయ శాఖ, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం ప్రభుత్వ జూనియర్ కాలేజీ,ప్రకాశం ప్రభుత్వ బాలుర హై స్కూల్, సాయిబాబా ఐటిఐ, శ్రీ చైతన్య హై స్కూల్, విద్యాసంస్థల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు తోపాటు అద్దంకి గ్రంథాలయ శాఖ అధికారి సిహెచ్ విఎల్ వసుంధర దేవి, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పి పేరయ్య, రిటైర్డ్ ఆర్మీ సిహెచ్ శేషారెడ్డి, రిటైర్డ్ లైబ్రేరియన్ సిహెచ్ సుగుణ రావు,రిటైర్డ్ సిండికేట్ బ్యాంక్ మేనేజర్ తాళ్లూరు బాబురావు,మల్లాది శ్రీనివాసరావు, డాక్టర్ ఆనంద్, కే.బుజ్జిబాబు,సాయిబాబా ఐటిఐ ప్రిన్సిపాల్ బీరయ్య,ఆదినారాయణ, అబ్రహం, రాజు,నాగేశ్వరరావు,దస్తగిరి,పవన్, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫైటర్ ఆఫ్ మొంథాగా గిద్దలూరు వర్క్ ఇన్‌స్పెక్టర్ బొర్రా శేఖర్



**రాచర్ల, నవంబరు 20, ప్రభాతవార్త**
మోంథా తుఫాన్ సమయంలో సబ్ డివిజన్ వర్క్ ఇన్‌స్పెక్టర్ శేఖర్ చూపిన విశేష సేవలకు గుర్తుగా ప్రకాశం జిల్లా కలెక్టర్ పి రాజబాబు చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకోవడం అభినందనీయమని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ రామారావు అన్నారు. గురువారం ప్రశంసా పత్రం అందుకున్న వర్క్ ఇన్‌స్పెక్టర్ శేఖర్ ను అభినందిస్తూ ప్రత్యేక సభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సిబ్బంది శేఖర్‌ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యకమంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్, అభిరామ్ రెడ్డి, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ పూర్ణచంద్రరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై డ్రోన్ పంపిణీ




**కొనకనమిట్ల, నవంబర్ 20, ప్రభాతవార్త**
మండలంలోని నాగంపల్లి గ్రామంలో 10 లక్షల రూపాయల విలువ కలిగిన డ్రోన్ ను 80శాతం సబ్సిడీపై గురువారం వ్యవసాయాధికారి కే.ప్రకాష్‌రావు తెలిపారు. రైతు వాట రూ.2లక్షలు రాయితీ 8 లక్షల రూపాయలతో కలిపి తిరుమల కిషన్ డ్రోన్ గ్రూపుకి ఇవ్వడం జరిగిందన్నారు. గ్రూపు సభ్యులు డ్రోన్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొట్లగట్టు కెనరా బ్యాంకు మేనేజర్ రమేష్, గ్రూపు సభ్యులు వ్యవసాయ సహాయకులు రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారి విక్రమ్ పాల్గొన్నారు.

## వారానికి ఓ పుస్తకం చదవడం అలవర్చుకోవాలి

**కురిచేడు, నవంబర్ 20, ప్రభాతవార్త**
ప్రతి విద్యార్థి వారంలో ఒక కొత్త పుస్తకానైనా చదివినట్లయితే విజ్ఞానం పెరుగుతుందని ఎంఈఓ ఆర్ వస్రామ్ నాయక్ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో గురువారం నాడు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ మాట్లాడారు. నేటి విద్యార్థులు పుస్తకాలను చదవడం అనే అలవాటును తగ్గించుకుని సెల్‌ఫోన్‌కు ఎక్కువ అలవాటుపడుతున్నారని తెలిపారు. పుస్తకాలు చదవడమే లక్ష్యంగా పెట్టుకుని చాలా మంది ఉన్నత శిఖరాలు చేరుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. అనంతరం పలువురు విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు ఎల్.సుమతి, లయన్స్‌క్లబ్ మండల శాఖ అధ్యక్షులు నర్సిరెడ్డి, మాజీ అధ్యక్షులు ఏ.రామారావు, పలువురు పాల్గొన్నారు.

## జీవాలకు వచ్చే వ్యాధుల పట్ల పెంపకం దారులు అప్రమత్తంగా ఉండాలి

### - పశుసంవర్ధకశాఖ జేడీ వెంకటేశ్వరరావు



**కొనకనమిట్ల, నవంబర్ 20, ప్రభాతవార్త**
గొర్రెలు, మేకలు, పశువులలో వచ్చే వ్యాధుల పట్ల పెంపకందారులు ముకులువలు పాటించాలని పశు సంవర్ధకశాఖ జిల్లా జాయింట్ డైరక్టర్ డాక్టర్ వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని కాట్రగుంటలో అన్నదాత సుఖీభవ ప్రారంభ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గొర్రెలు,మేకలలో నట్టల నివారణ మందును తాపించాలని, గొర్రెలు,మేకల పెంపకం, యాజమాన్యపద్ధతులు పాటించాలని సూచించారు. పశువులలో, జీవాలలో వచ్చే వ్యాధులు, రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ఉపాధి హామీ పథకం కింద మినీ గోకులాలు, బహుళ వార్షిక పశుగ్రాసాల సాగు గురించి, పశువుల నీటి తొట్లెలు వినియోగం గురించి వివరించారు. వదరలు, తుఫాన్‌లు, ఇతర ప్రకృతి విపత్తులలో పశువులు చనిపోయినట్లయితే గతంలో ఉన్న రూ.37500 నష్టపరిహారాన్ని రూ.50వేలకు పెంచి పశుపోషకులకు ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. పశువులకు 50 శాతం రాయితీ మంజూరైన దాణాను పంపిణీ ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పశుసంర్ధకశాఖ ఏడీ డాక్టర్ పి.వేణు, గొట్లగట్టు పశువైద్యాధికారి డాక్టర్ రాజ్యలక్ష్మీ, జిల్లా నోడల్ అధికారి డాక్టర్ భరత్, కాట్రగుంట పశువైద్య సహాయకుడు వెంకటేష్, కొనకనమిట్ల మండల పశువైద్య సిబ్బంది, మాజీ ఎంపీటీసీ కందేర నాసరయ్య, నాయకులు మన్నెం వెంకటేశ్వర్లు, గండూరి బాలచెన్నయ్య, కుర్రబసవయ్య,పశుపోషకులు పాల్గొన్నారు.

## స్వామిత్వతో గ్రామకంఠం భూమి హక్కుదారులకు లబ్ది

### - టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి




**హనుమంతునిపాడు, నవంబర్ 20, ప్రభాతవార్త**
స్వామిత్వ సర్వేతో గ్రామకంఠం భూమి హక్కు దారులకు లబ్ది చేకూరుతుందని టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ పాడు గ్రామ సచివాలయం లో స్వామిత్వ ఫేస్-2 ప్రత్యేక గ్రామసభ గురువారం డిప్యూటీ ఎంపీడీవో జయ ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లో గ్రామ కంట భూమి హక్కు దారులకు న్యాయం చేయాలని సంకల్పంతో స్వామిత్వ సర్వే ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, సర్వేతో భూమి లబ్దిదారులకు శాశ్వతంగా భూమి హక్కు పత్రాలు పొందవచ్చని తెలిపారు. తదుపరి మండల ఉపాధ్యక్షుడు కోటపాటి శేషయ్య మాట్లాడుతూ గ్రామకంఠం భూములపై యజమానులకు ఎలాంటి హక్కు లేకపోవడం, రిజిస్ట్రేషన్లు కాకపోవడం, బ్యాంకులు లోన్లు ఇవ్వకపోవడం తదితర సమస్యలపై ప్రభుత్వం స్వామిత్వవ అనే రీ సర్వే ప్రాజెక్టు ద్వారా గ్రామకంఠ భూములకు హక్కుకల్పించి. యజమానికి అందుకు సంబంధించిన భూ హక్కు పత్రాలను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంకాలమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి, మండల కార్యనిర్వహక కార్యదర్శి చీకటి వెంకట సుబ్బయ్య, మండల మాజీ వైస్ ఎంపీపీ వెంకటరెడ్డి,పంచాయతీ సెక్రటరీ నరసింహులు,మాజీ గ్రామపార్టీ అధ్యక్షుడు హనుమారెడ్డి,బూత్ ఇన్‌చార్జి గోర రంగయ్య,తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ అరునాధశరధ, సుమిత్ర తిరుపతిరెడ్డి, పెరుమాల బాలచెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలి



**దర్శి, నవంబర్ 20, ప్రభాతవార్త**
దర్శి-4, బొట్లపాలెం గ్రామాల్లో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి రాధ ఆధ్వర్యంలో జరిగింది. రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని, తద్వారా తక్కువ సాగు ఖర్చుతో ఆదాయం పొందడమే కాక భూగర్భ జలాలను సంరక్షించుకోవచ్చన్నారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలని,భూమి ఆరోగ్యాన్ని మెరుగు పరచటం మన బాధ్యత, అప్పుడే మనం భావితరాల వారికి మంచి సారవంతమైన భూమిని అందించగలం, అందు కొరకు పచ్చి రొట్టె ఎరువులు, జీవన ఎరువులు వాడాలని తెలియజేశారు.

# బాలల హక్కులపై అవగాహన



**దర్శి, నవంబర్ 20, ప్రభాతవార్త**
బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా గురువారం తిమ్మాయి పాలెం గ్రామం మండల పరిషత్ స్కూల్ నందు దళిత బహుజన రిసోర్సు సెంటర్ ఆధ్వర్యంలో దర్శి నియోజకవర్గ కన్వీనర్ గుంటూరు నాగమణి అధ్యక్షతన బాలల హక్కుల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు వెంకటరావు మాట్లాడుతూ పిల్లలకు వారి హక్కుల గురించి అలాగే అందరికి విద్య, ఆరోగ్యం, రక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ సమానత్వంపై వారికి అవగాహన కల్పించడం జరిగింది. తదుపరి వారికి ఆటలు ఆడించి పిల్లలకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు అరుణ కుమారి, ఎంపీటీసీ సుబ్బులమ్మ, గ్రామ సమైక్య సంఘం అధ్యక్షురాలు విజయమ్మ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## దాణా పంపిణీ



**దర్శి, నవంబర్ 20, ప్రభాతవార్త**
దర్శి ఏవీహెచ్ పరిధిలో ఏరియా పశువైద్యశాల పరిధిలో మనకి అందిన మొంథా తుఫాన్‌కు సంబంధించి దాన 5 టన్నులు దాణా మనకి గురువారం దర్శి మున్సిపాలిటీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్‌యార్డు చైర్మన్ దారం నాగమణి సుబ్బారావు యొక్క అధ్యక్షతన దర్శి టౌన్‌లోని 17 వార్డులలో 100 కేజీల 5 టన్నులు దానాన్ని పంచడం జరిగింది. దీనిని ప్రతి రైతు కూడా 555 రూపాయలకి 55 కేజీల బస్తాను అందజేయడం జరిగింది. 50 శాతం దానిని అందజేయడం జరిగింది. దర్శి,తాళ్లూరు, ముండ్లమూరు 30 టన్నుల దానిని మన దర్శి నియోజకవర్గం పరిధిలో సైక్లోన్ దానాన్ని పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో పశువైద్య జిల్లా అధికారి అద్దంకి పురుషోత్తం రాజు పాల్గొన్నారు.

## ఏబీఎం చర్చి ఆస్తులు గతంలో జరిగిన క్రయ విక్రయాలు చెల్లవు



**దర్శి, నవంబర్ 20, ప్రభాతవార్త**
దొనకొండ ఫీల్డ్‌లోని దొనకొండ, బాధాపురం, వబ్బాపురం, ఎర్రబాలెం రెవెన్యూ గ్రామాలలోని, దర్శి టౌన్‌లో గల ఏబీఎం చర్చి స్థలాలో గతంలో జరిగిన క్రయ విక్రయాలను మద్రాసు హైకోర్టు డిసెంబర్ 19వ తేదీన రద్దు పరచడమైందని తీర్పు చెప్పింది. అట్టి దళారుల మాటలు నమ్మి ప్రజలు ఎవరు కూడా మోసపోవద్దని ఎంఆర్‌పీఎస్ దండోరా రాష్ట్ర అధ్యక్షులు, క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుంటు పోలయ్య విజ్ఞప్తి చేశారు. అది గమనించిన హనుమకొండలో లాగనే దొనకొండ ఫీల్డ్ లోని దొనకొండ, దర్శిలలోని ఏబీఎం చర్చి స్థలాలు కూడా ఎవరైనా గాని కొని అందులో అక్రమ నిర్మాణాలు చేపట్టిన యెడల మేము సంబంధిత కోర్టుకు వెళ్లి ఆ క్రయ విక్రయాలను కోర్టు ద్వారా రద్దు చేయించి అక్రమ నిర్మాణాలను కూడా నిలుపుదల చేయించడం జరుగుతుందని దొనకొండ, దర్శి ప్రజలకు తెలియజేశారు.

## దర్శి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో నాసా ప్రాజెక్టులో పాల్గొనే విద్యార్థులకు నాసా కిట్ పంపిణీ



**దర్శి, నవంబర్ 20, ప్రభాతవార్త**
పొదిలి రోడ్డు టీచర్స్ కాలనీలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలోని నేషనల్ ఎరోనాటిక్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్‌లో పాల్గొన్న విద్యార్థులకు ఎంఈఓ మాలకొండయ్య చేతుల మీదుగా నాసా కిట్స్ అందజేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉదయశ్రీ, కోఆర్డినేటర్ వీరాంజనేయులు, డీన్ రామచంద్ర, సీ ఇన్‌చార్జి పద్మ, నాసా ఇన్‌చార్జి ఎం.నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన దర్శి మోడల్ స్కూల్ విద్యార్థులు

**దర్శి, నవంబర్ 20, ప్రభాతవార్త**
దర్శి ఏపీ మోడల్ స్కూల్ నందు చదువుతున్న ఎం.నాగేశ్వరి, కే.స్నేహలత, అండర్-14 విభాగం కబడ్డీ పోటీల్లో జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పీడీ ఓబుల్‌పతి తెలిపారు. వీరు ఈనెల 22,23వ తేదీలలో మచిలీపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ప్రిన్సిపాల్ ఎస్కే హసీనాబేగం, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## వీఆర్ఏల సమస్యల పరిష్కరించాలని ఎమ్మార్వోకు వినతి

**ముండ్లమూరు, నవంబర్ 20, ప్రభాతవార్త**
మండలంలోని వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని అర్హులకు వీఆర్వోగా ప్రమోషన్ ఇవ్వాలని నామినేలుగా పని చేస్తున్న వారిని వీఆర్ఏలుగా నియమించాలని అక్రమ డ్యూటలను రద్దు చేయాలని కోరుతూ మండల వీఆర్ఏల సంఘం వీఆర్ఏల ఆధ్వర్యంలో గురువారం మండల తహసీల్దార్ ఎల్.లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు జ్యోతి, మహబూబ్ భాషా, వెంకటరావు, దాని, సులోచన,మంగమ్మ, కోటయ్య, యేసు,నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## దోపిడి నుంచి విముక్తికి మార్గం సోషలిజమే

### - సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.ఆంజనేయులు, జీవీ.కొండారెడ్డి



**దర్శి, నవంబర్ 20, ప్రభాతవార్త**
దోపిడి, పీడన నుండి ప్రపంచ మానవాళికి విముక్తి మార్గాన్ని చూపేది సోషలిజమే అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.ఆంజనేయులు,జీవీ.కొండారెడ్డి అన్నారు. గురువారం దర్శి సుందరయ్య భవనంలో కేవీ పిచ్చయ్య అధ్యక్షతన జరిగిన దర్శి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో మొట్టమొదటి సారిగా దోపిడి రహిత సమానత్వ సమాజం 1917లో సోవియట్ రష్యాలో ఏర్పడిందని అన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో కమ్యూనిస్టు భావజాలం బలపడుతుందని అన్నారు. న్యూయార్క్ మేయర్ ఎన్నిక అందుకు ఒక సూచికని అన్నారు.ఆ విప్లవాన్ని స్మరించుకుని ప్రజా ఉద్యమాలు కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. సీఐటీయు జిల్లా మహాసభను జయప్రదం చేసిన దర్శి పట్టణ ప్రజలకు, కార్యకర్తలకు సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు జీవీ కొండారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కార్మికులు, ప్రజల పక్షాన పోరాడుతున్నారని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు తాండవరంఆరావు అన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు ఉప్పునారాయణ,గర్నిపూడి జాన్‌సామ్యేల్,రైతు నాయకులు పంటా ఏడుకొండలు, బోడపాటి హనుమంతావు,చిరుపల్లి అంజయ్య, ఆంజనేయులు, యు.నాగరాజు,లక్ష్మి,రంగమ్మ, జయమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 23న శ్రీ గోరంట్ల వెంకన్న 78వ వర్ధంతి



**ఒంగోలు - ప్రభాతవార్త**
పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనంగురువులను సన్మానిద్దాం.మన భక్తిని చాటుకుందాం! వేలమంది విద్యార్థులకు విద్యను అందించేందుకు పాఠశాలలను, కళాశాలలను స్థాపించి,ఆయుర్వేద,పశు వైద్య శాలలను ఏర్పాటు చేసిన మహాదాత శ్రీ గోరంట్ల వెంకన్న 78వ వర్ధంతి వేడుకలు మరియు పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఈ నెల 23వ తేదీన ఆదివారం ఉదయం నుంచి నాగులుప్పలపాడు మండలం తిమ్మసముద్రం గ్రామంలో ఘనంగా జరుపనున్నట్లు శ్రీ గోరంట్ల వెంకన్న ట్రస్ట్ వ్యవస్థాపక ధర్మకర్త శ్రీ గోరంట్ల పెదవీరయ్య,ట్రస్ట్ కార్యనిర్వహణాధికారి వెలగం శ్రీనివాస్ మరియు శ్రీగోరంట్ల వెంకన్న ఓరియంటల్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డా.యం.రామచంద్రరావులు ఒక ప్రకటనలో పేర్కొన్నట్లు కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం మాజీ అధ్యక్ష,కార్యదర్శులు గోరంట్ల రాంబాబు,డాక్టర్‌నూనె అంకమ్మరావు తెలియజేశారు.మనకు జ్ఞానాన్ని, నైతిక విలువలను, జీవన నైపుణ్యాలను అందించి, విద్యను మాత్రమే కాక మంచి మార్గాన్ని చూపించిన దైవసమానులైన గురువులను పూజించుకునేందుకు పూర్వ విద్యార్థులుఅందరినీహృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాము.మన గురువులను సన్మానించడానికి, వారి ఆశీస్సులను పొందడానికి, మరియు గురుశిష్య బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి తప్పక తరలిరావాలని వారు కోరారు.

## డిసెంబర్ 13 వ తేదీ జాతీయ లోక్అదాలత్

**ఒంగోలు- ప్రభాతవార్త**
న్యాయస్థానాలలో పెండింగులో ఉన్న వ్యాజ్యాలను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవడం వలన ఇరు వర్గాలు గెలిచినట్టే భావించబడతాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్ పర్సన్ శ్రీమతి ఏ భారతి అన్నారు.ఈ రోజు గురువారం 20.11.25 విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తెలిపారు.డిసెంబర్ 13 వ తేదీ జరగబోయే జాతీయ లోక్అదాలత్ నందు ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కరించే విధంగా న్యాయవాదులు సహకరించాలని అన్నారు.లోక్అదాలత్‌లో పరిష్కరించుకున్న వ్యాజ్యాలకు కోర్టు ఫీజు తిరిగి ఇవ్వటం జరుగుతుందని అదేవిధంగా లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పుని కక్షిదారులు అందరూ గమనించాలని తెలిపారు. దేశవ్యాప్తంగా నిర్వహించే ఈ జాతీయ లోక్అదాలత్‌లో భాగంగా ప్రకాశం జిల్లాలోని అన్ని న్యాయస్థానాలలో ప్రత్యేక బెంచీలు ఏర్పాటు ద్వారా సత్వరము సమస్య పరిష్కారానికి ఏర్పాట్లు చేస్తున్నామని ప్రీ సిట్టింగ్స్ రూపంలో వ్యాజ్యాలను ముందే పరిష్కరించుకోవచ్చుని 13 వ తేదీ సంబంధిత అవార్డుని పొందవచ్చుని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని సమయము మరియు ధనం ఆదా చేసుకోవాలని తెలియజేశారు.

## బీజేపీలో 20 మంది కార్యకర్తలు చేరిక



**ఒంగోలు - ప్రభాతవార్త**
బీజేపీలో చేరిన 20 మంది కల్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో చేరిప్రకాశం జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన 20 మంది గురువారం భారతీయ జనతా పార్టీలో చేరారు. బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెల్స్ కో కన్వీనర్ డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ప్రకాశం జిల్లా బీజేపీ అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మాకినేని అమరసింహం ఆధ్వర్యంలో వారంతా పార్టీలో చేరారు. గుత్తి శ్రీధర్.జీ శివ కృష్ణ,వాసుదేవ్,కిషోర్ కుమార్‌తో సహా మరో 20 మందికి పార్టీ కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ప్రధాని మోడీ, ఎన్డీయే ప్రభుత్వంలో జరుగుతున్న ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు,రాష్ట్రంలో, జిల్లాలో బీజేపీ నాయకులు చేస్తున్న కృషి గురించి శ్రీమతి కమ్మిశెట్టి లక్ష్మి, నగేశ్ బాబు ద్వారా తెలుసుకుని, ఆకర్షితులై పార్టీలో చేరినట్లు 20 మంది కార్యకర్తలు తెలియజేశారు. ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో వికసిత భారత్ లక్ష్యంగా దేశం ప్రగతి పథంలో నడుతస్తోందని,రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ సైతం బీజేపీ గురించి ఏపీ ప్రజలకు తెలిసేలా చేస్తున్న అనేక కార్యక్రమాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎంతోమంది భారతీయ జనతా పార్టీవైపు ఆకర్షితులవుతున్నారని ఈ సందర్భంగా నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి అన్నారు.కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉండే పార్టీ బీజేపీ అని ఆయన అన్నారు. ఒకేసారి ఇంతమంది పార్టీలో చేరడం ఆనందంగా ఉందని పార్టీ జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాయపాటి అజయ్,జిల్లా మాజీ అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు,బీజేపీ నాయకులు సత్యవతి,దండు శ్రీనివాస్,తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయము

**ఒంగోలు - ప్రభాతవార్త**
రేపు అనగా ది.21.11.2025 శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సోనియా గాంధినగర్, సుజాతనగర్, చెన్నకేశవ మాన్యం, రెవెన్యూ కాలనీ,ఎన్ టి ఆర్ పార్క్,కొత్త డొంక, సౌత్ బైపాస్ రోడ్డు,220 కెవి సబ్స్టేషన్, ముంగమూరు రోడ్డు జంక్షన్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ అంతరాయము కలదు అని టౌన్ విద్యుత్ డి.ఇ.ఇ.కె.వి.పి.రంగారావు తెలియజేశారు.కావునవిద్యుత్‌వినియోగదారులు గమనించి సహకరించ వలసినదిగా కోరడమైనది.

## అక్షరాస్యత వ్యక్తిత్వ వికాసానికి బలమైన పునాది



**నాగులుప్పలపాడు, నవంబర్ 20, ప్రభాతవార్త**
58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నాగులుప్పలపాడు శాఖా గ్రంథాలయంలో గురువారం అక్షరాస్యత దినోత్సవం, వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రంథపాలకులు ఎం.శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాశాఖాధికారి వై.రమణయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మండా కుమారి, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు జి.నారాయణ పాల్గొని అక్షరాస్యత ప్రాముఖ్యతపై ప్రసంగించారు. విద్యాశాఖాధికారి మాట్లాడుతూ అక్షరాస్యత వ్యక్తి వ్యక్తిత్వ వికాసానికి బలమైన పునాది అని, గ్రంథాలయాలు జ్ఞానదీపికలుగా పని చేసి ప్రతి విద్యార్థిని ముందుకు నడిపిస్తాయని వివరించారు. అనంతరం నవంబర్ 14 నుండి 19వరకు పిల్లలకు నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన వారికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం పిల్లలందరికీ స్వీట్స్ పంచి వారిని అభినందించారు.

## షేక్ హజరత్ అలికి డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి

**- ప్రకాశం జిల్లాకు కేటాయింపు**



**కనిగిరి, నవంబర్ 20, ప్రభాతవార్త**
కనిగిరి పంచాయతీ రాజ్ సబ్- డివిజన్ నందు సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ హజరత్ అలికి డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి ఇస్తూ, ఆయనను ప్రకాశం జిల్లాకు కేటాయిస్తూ పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ఉత్తర్వులు విడుదల చేసింది. దీంతో గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ పరిపాలన బలోపేతానికి ఆయన అనుభవం ఉపయోగపడుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. షేక్ హజరత్ అలి ఇప్పటి వరకు సీనియర్ అసిస్టెంట్‌గా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించిన అధికారిగా గుర్తింపు పొందారు. ఈ పదోన్నతి ఆయన సేవలకు దక్కిన గుర్తింపుగా పలువురు ఉద్యోగులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## కనిగిరి అగ్రికల్చర్ మార్కెట్ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలి

**- వ్యవసాయ కమీషనర్‌ను కలిసిన ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్**



**కనిగిరి, నవంబర్20, ప్రభాతవార్త**
విజయవాడలోని వ్యవసాయశాఖ కమీషనర్ కార్యాలయంలో గురువారం కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కనిగిరి అగ్రికల్చర్ మార్కెట్ అభివృద్ధికి చేపట్టనున్న పనులకు సంబంధించిన పెండింగ్ నిధులు సకాలంలో విడుదల చేసి సహకరించాలని కమీషనర్‌ను కోరారు. మార్కెట్‌యార్డు పరిధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, గోదాముల ఆధునీకరణ, రైతులకు తాగునీరు, షెడ్లు, రహదారుల వంటి సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ చర్యల ద్వారా రైతులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు. దీనిపై కమీషనర్ సానుకూల స్పందన తెలియజేస్తూ అభ్యర్థనను పరిశీలించి త్వరగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు యారవ రమా శ్రీనివాస్ తెలిపారు. ఈ భేటీతో కనిగిరి అగ్రికల్చర్ మార్కెట్ అభివృద్ధికి బలం చేకూరుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## లెప్రసీ ఇంటింటి సర్వేను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**కనిగిరి, నవంబర్ 20, ప్రభాతవార్త**
కుష్టు వ్యాధి భారిన పడకుండా ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు. ఆరోగ్య సిబ్బంది చేపట్టిన లెప్రసీ సర్వేలో కుష్టు వ్యాధిపై అవగాహన కల్పిస్తూ ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని గురువారం కనిగిరి పట్టణంలోని ఇందిరా కాలనీ 20వ వార్డులో పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్మంపై రాగి రంగు మచ్చలు, చర్మం పొడిగా ఉండటం, అరచేతులు అరికాళ్ళలో స్పర్శకోల్పోవడం, చేతి వేళ్ళు కాళ్లు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం, చల్లని, వేడి వస్తువులు స్పర్శ తెలియక పోవడం వంటి లక్షణాలు ఉంటే లెప్రసీ వ్యాధి కారణాలుగా గుర్తించి దగ్గరలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వైద్య పరీక్షలు కు వెళ్లాలని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో లెప్రసీ వ్యాధి నివారణకు ఆధునిక వైద్య చికిత్స ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాణి, ఆశ కార్యకర్త, సుకన్య, విజేత, కళాశాల అధినేత అరుణోదర్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కూటమి లక్ష్యం

**- విద్యుదాఘాత మృతుడి కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేసిన ఎమ్మెల్యే ఉగ్ర**



**కనిగిరి, నవంబర్20 ,ప్రభాతవార్త**
కనిగిరి మండలం పునుగోడు గ్రామానికి చెందిన తోక చిన్న నరసయ్య ఈ ఏడాది మార్చి 1న సింగిల్ ఫేస్ కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్‌పై పడటంతో విద్యుత్ షాక్‌కు గురై దురదృష్టవశాత్తు మృతి చెందాడు. ఈ విషాధ ఘటన నేపథ్యంలో ప్రభుత్వం ప్రకటించిన రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా సహాయాన్ని గురువారం అమరావతి మైదానంలో బాధిత కుటుంబానికి మంజూరు చేసి, శాంక్షన్ కాపీని శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా మృతుడి భార్య తోక సుబ్బరత్తమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రమాదాల వల్ల కుటుంబ పెద్దలను కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఇలాంటి దుర్ఘటనల్లో బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందేలా ప్రభుత్వం కట్టుదిట్ట చర్యలు చేపడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఆర్.ఉమాకాంత్, అసిస్టెంట్ ఇంజనీర్, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొని బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి సానుభూతి తెలిపారు.

## గ్రంధాలయంలో ఘనంగా వారోత్సవ ముగింపు వేడుకలు



**కనిగిరి, నవంబర్ 20, ప్రభాతవార్త**
విద్యార్థినీ, విద్యార్థులు గ్రంధాలయాలను వినియోగించు కోవాలని కనిగిరి మున్సిపల్ కమీషనర్ కృష్ణ మోహన్‌రెడ్డి అన్నారు. 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు గురువారం జరిగాయి. జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థులు చెడ వ్యసనాలకు బానిస అవ్వకుండా చదువు మీద ఆసక్తి పెంచుకోవాలని, దేశ నాయకుల చరిత్రలు తప్పనిసరిగా చదవాలని అందుకు గ్రంధాలయాలు ఎంతో తోడ్పడతాయని అన్నారు. కనిగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం చేసే విధంగా ప్రోత్సహించాలని ఈ సందర్భంగా గ్రంధాలయ అభివృద్ధికి నా వంతు కృషి తప్పనిసరిగా చేస్తానని అన్నారు. గ్రంధాలయాలు దేవాలయాలతో సమానం అని ప్రతి ఒక్కరూ గ్రంధాలయాలను సందర్శించి మంచి పుస్తకాలను చదవడం ద్వారా విజ్ఞానం పెంపొందించుకోవచ్చని విద్యార్థులకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ కనిగిరి నియోజకవర్గం సాంస్కృతిక విభాగ అధ్యక్షుడు గయాజ్ భాష మాట్లాడుతూ విద్యార్థుల మానసిక వికాసానికి గ్రంధాలయాలు ఉపయోగపడతాయని వారిని చదువు పట్ల ఆసక్తి పెంచే దిశగా చైతన్య పరుస్తానని అన్నారు. గ్రంధాలయ అభివృద్ధికి గ్రంధపాలకుడు అహ్మద్ షరీఫ్ చేస్తున్నటువంటి సేవలు అభినందనీయమని అన్నారు. అనంతరం పలు పోటీల్లో పాల్గొని గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు రహిమాన్, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి, కౌన్సిలర్ తిరుపతయ్య, 8వ వార్డు బూత్ ఇన్‌చార్జి మస్తాన్‌బాబు,అఖిల్,వలి,షఫీ, బడేభాయ్,ఖాదర్‌ఖాన్ ఎస్దాని భాష, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పవన్,మనీషా, సీఆర్పీ ఆశ్రీఫా, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరి



**సింగరాయకొండ, నవంబర్ 20,ప్రభాతవార్త**
విద్యార్థినిలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ అయేషా సూచించారు. గురువారం ప్రభుత్వ వెనకబడిన తరగతుల సంక్షేమ బాలికల వసతి గృహాన్ని అయేషా సందర్శించి విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థినులందరికీ వైద్యపరీక్షలు నిర్వహించి ఆరోగ్య వివరాలను తెలుసుకున్నారు. స్వల్ప అస్వస్థతతో ఉన్న ఇద్దరు బాలికలకు ప్రథమ చికిత్స మందులు అందజేశారు.విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రతను తప్పనిసరిగా పాటించాలని సూచిస్తూ, లెప్రసీ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకుడు సయ్యద్ మసూద్ అలీ, వార్డెన్ షేక్ జైనాభి, ఏఎన్ఎం విజయలక్ష్మి, టి. శ్రీనివాసులు, సృజన, జాలమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాలల పోరాటంతోనే రాజ్యాధికారం




**ఒంగోలు - ప్రభాతవార్త**
మాలల ఐక్యత ద్వారానే రాజ్యాధికారం తెచ్చుకోవచ్చు ఇది అంబేద్కర్ భావజాలంతో సామాజిక మార్పు కోసం ,రాజ్యాధికారం కోసం మాల సామాజిక వర్గం ముందుకు నడవాలని ఈ మాలల వారి ఆత్మీయ సామాజిక వనభోజనోత్సవ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి జెడి.శీలం ,మాజీ ఎంపీ జివి.హర్షకుమార్ జైభీమ్ ఫౌండేషన్ సమన్వయ కర్త జైభీమ్ నాగేశ్వరరావు ,మాజీ ఇన్‌కమ్‌టాక్స్ కమీషనర్ ఉప్పులేటి దేవీప్రసాద్ , బి.సుదర్శన్ ఈ కార్యక్రమానికి వందన సమర్పణ చేసిన ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ మందే హర్షప్రీతమ్‌దేవ్‌కుమార్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వారు సాలె కృపారావు,దాసరి కోటేశ్వరరావు,ఎన్.ఆంజనేయులు,లింగంగుంట రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాలు విజ్ఞాన బాండాగారాలు

**రాచర్ల, నవంబరు 20, ప్రభాతవార్త**
గ్రంధాలయాలు విజ్ఞాన బాండాగారాలు అని మండల ఎంపిడిఓ ఎస్ వెంకట రామిరెడ్డి అన్నారు. గ్రంధాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు రాచర్ల జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో గురువారం బహుమతులు ప్రదానం కార్యకమ్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంథాలయాల్లో మేధస్సును అభివృద్ధిపరిచే పుస్తకాలు ఉంటాయని వాటిని చదివేందుకు విద్యార్థులు ఆసక్తి చూపాలన్నారు. పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థులకు విజ్ఞానం మేధాశక్తి పెరుగుతుందన్నారు. ప్రతి నెలలో విద్యార్థులకు కాంపిటేషన్ మరియు పుస్తక ప్రదర్శనలు నిర్వహిస్తామని గ్రంథ పాలకుడు శ్రీధర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమం అనంతరం అధికారులు విజేత విద్యార్థులు వారోత్సవాలపై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ పి కోటేశ్వరరావు ఎంఈఓ -1 షేక్ మొయినుద్దీన్, ప్రధానోపాధ్యాయుడు బిఎల్ రామనాయక్, ఇన్చార్జి హెచ్ఎం చంద్రశేఖర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## హెల్మెట్ ధరించండి - మీరు మీకుటుంబాలు క్షేమంగా ఉండండి

**- సంతమాగులూరు ఎస్సై పట్టాభిరామయ్య**



**సంతమాగులూరు ,నవంబర్ 20 ,ప్రభాతవార్త**
ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాలనుండి రక్షణ పొందుతారని సంతమాగులూరు ఎస్సై మేదరిమెట్ల పట్టాభిరామయ్య సూచించారు. ప్రమాదాల రక్షణ వల్ల తమ తోపాటు తమపై ఆధార పడిఉన్నకుటంభాలు కూడా క్షేమంగా ఉంటాయాని ఆయన అన్నారు. పుట్టవారిపాలెం కూడలిలలో గురువారం వాహన తనిఖీలు చేపట్టిన ఎస్సై ద్విచక్ర దారుల హెల్మెట్ లు ధరించడంపై వాహన చోదకులకు అవగాహన కలినపంచారు. హెల్మెట్ ప్రాముఖ్యతను తెలియ జేసి వారి చేత అక్కడ కక్కడే హెల్మెట్లను కొనుగోలు చేయించారు. నాణ్యమైన హెల్మెట్లు సరసమైన ధరలకు అందుబాటులో ఉంచి వాహన దారులకు అవగాహన కలినపంచడం పట్ల వాహన చోదకులు, స్థానికులు ఎస్సై పట్టాభిరామయ్య చర్యలను అభినందించారు.

## ఘనంగా బాలల హక్కుల దినోత్సవం



**సంతమాగులూరు ,నవంబర్ 20 ,ప్రభాతవార్త**
సంతమాగులూరు మండలం మక్కెనవారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవాన్ని ఘనంగా జరిపారు.పాఠశాల ఆవరణలో విద్యార్థులకు బాలల హక్కులపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాద్యాయుడు షేక్ ఖాశిం సైదా మాట్లాడుతూ ప్రజలు, ప్రభుత్వాలుపై బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండి వాటిని పరిరక్షించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ బాలల సంక్షేమానికి పెద్దపీట వేయాలనే లోక్ష్యంతో ప్రతి సంవత్సరం నవంబరు 20న ప్రపంచ బాలల దినోత్సవాన్ని నిర్వహిస్తారని తెలిపారు,

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఆరుగురు విద్యార్థుల ఎంపిక





**మార్కాపురం, నవంబరు 20, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లాలోని మార్కాపురం శతవసంతాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుంచి ఆరుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడంతో పాఠశాల విశేషంగా రాణించింది. ప్రకాశం జిల్లా, కనిగిరి మండలం, కంచర్లవారిపల్లి జడ్‌పీ హెచ్‌ఎస్‌లో నిన్న నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) అండర్-14 మరియు అండర్-17 విభాగాల కబడ్డీ ఎంపిక పోటీల్లో మార్కాపురం జట్టు తమ ప్రతిభను చాటుకుంది. అండర్-14 విభాగంలో వి.మహేష్,ఎం.అజయ్, అండర్-17విభాగంలో ఎం.జస్వంత్ నాయక్,పి అజయ్, యం అభి, డి రాజశేఖర్ రెడ్డిలు ఎంపికయ్యారన ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ విద్యార్థులు రేపు కృష్ణా జిల్లా మచిలీపట్నంలో జరగనున్న రాష్ట్రస్థాయి అండర్14 పోటీలకు, అలాగే కర్నూలు జిల్లాలో నిర్వహిస్తోన్న రాష్ట్రస్థాయి అండర్17 బాలుర విభాగ పోటీలకు ప్రకాశం జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. జట్టుకు ఎంపికైన విద్యార్థులను, వారికి శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయులు డి శ్యామలదేవి, పి దామోదర్ రెడ్డి, కె ఓబులేసులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి, సిబ్బంది అభినందించారు.

## ఘనంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు



**మార్కాపురం, నవంబరు 20, ప్రభాతవార్త**
మార్కాపురం పట్టణంలోని గురువారం శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ఓరుగంటి మల్లిక్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా మార్కాపురం మున్సిపాలిటీ కమిషనర్ డివిఎస్ నారాయణరావు హాజరై కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు. ఈ సందర్భంగా మార్కాపురం ఎంఈఓ బి రామదాసు నాయక్, విశ్రాంత ఉపసంచాలకులు డా అన్నపురెడ్డి వీరారెడ్డి, ఉపన్యాసకులు డా ఎం శేషుకుమార్, సామాజిక కార్యకర్త శ్రీమతి కే విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. వారోత్సవాల ముగింపు సభలో భాగంగా వివిధ పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులను అతిథులు అందజేశారు. బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, ఓం సాయి వికాస్ విద్యాసంస్థ, మున్సిపల్ పాఠశాలలు, సాధన కాలేజీకి చెందిన విద్యార్థులు పాల్గొని అనేక బహుమతులు అందుకున్నారు.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రోగ్రాంఇన్‌చార్జి, విశ్రాంత గ్రంథపాలకులు డివి సుబ్బారెడ్డి విద్యార్థులను అభినందిస్తూ గ్రంథాలయాల ప్రాధాన్యాన్ని వివరించారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులు ప్రారంభించాలి

**- ఉచిత ఇసుక అందుబాటులో పెట్టాలి : సిఐటియు**






**మార్కాపురం, నవంబరు 20, ప్రభాతవార్త**
భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాకు ముందు కార్మికులు భారీ ర్యాలీగా బయలుదేరి సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.రోశయ్య అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డీకేఎం రఫీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నేలపైన భవన కార్మికుల సమస్యలు గంభీరంగా ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని డీకేఎం రఫీ విమర్శించారు. ఉచిత ఇసుక అందించాలన్న వాగ్దానం కేవలం పత్రాలపైనే మిగిలి పోయిందని, పశ్చిమ ప్రాంతంలో ఉచిత ఇసుక ఎక్కడ అమలవుతుందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉచిత ఇసుక పేరుతో అక్రమ వసూళ్లు, చెక్‌పోస్టులు పెంచి, కాంట్రాక్టర్ల పేరుతో ఇసుకను అధిక ధరలకు అమ్ముకుంటున్నారని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. భవన నిర్మాణ కార్మికులకు పనులు దొరకాలంటే ఇసుక ప్రధానమని, అందువల్ల నిర్మాణాల కోసం ఉచిత ఇసుకను అందుబాటులో ఉంచి, కార్మికుల ఉపాధి రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని రఫీ పేర్కొన్నారు. 18 నెలలుగా అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను ప్రారంభించకపోవడం విచారకరమని ఆయన అన్నారు. సంక్షేమ బోర్డు నిధులను ఇతర పథకాల కోసం వినియోగిస్తూ, కార్మికుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. సంక్షేమ బోర్డు పథకాలను వెంటనే అమలు చేసి, ఉచిత ఇసుకను ప్రజలందరికీ అందుబాటులో ఉంచాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టే తప్ప మాకు మార్గం లేదని కార్మిక నాయకులు హెచ్చరించారు. ధర్నాలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె అన్వర్, నాయకులు టి. ఆవులయ్య, సిఐటియు పట్టణ కన్వీనర్ పి రూబెన్, కెవిపిఎస్ నాయకులు జె రాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సుబ్బారాయుడు, చెన్నకేశవులు, వై సింగరయ్య, డి తామస్, ఎస్‌కే కాజావలి, జెర్మియా, బి నర్సింహులు, జే ఆబెల్, ఒ శ్రీనుతో పాటు పెద్ద సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందికి శిక్షణా శిబిరం



**మార్కాపురం, నవంబరు 20, ప్రభాతవార్త**
మార్కాపురం పురపాలక సంఘ పరిధిలోని సచివాలయ సిబ్బందికి లక్షిత నైపుణ్యాభివృద్ధి కోసం గురువారం ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ గవర్నెన్స్ సంయుక్తంగా నిర్వహించిన ఈ శిక్షణలో ఘన వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ నిర్మూలన, స్వచ్ఛ సర్వేక్షణ వంటి ప్రధాన అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. మెప్మా కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన ఈ శిక్షణా తరగతులకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నుండి తిరుపతి రావు, హరీష్, ప్రకాశం జిల్లా సమన్వయకర్త డి కోటేశ్వరరావు, గోపి (విజయవాడ) శిక్షకులుగా వ్యవహరించారు. కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన సామర్థ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకుంటూ, ఉత్తమ పద్ధతులను అలవర్చుకుని సేవా రంగంలో తమదైన ముద్ర వేయాలన్నారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధికి ఎంతో తోడ్పడతాయని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా వివిధ అంశాలపై చర్చలు, ప్రదర్శనలు నిర్వహించగా, పాల్గొనే సిబ్బందిలో ఉత్సాహం కనపడింది. ఈ శిక్షణను స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండి, ఆర్డిఎంఏ, సిడిఎంఏలు విజయవాడ నుండి యూట్యూబ్ లైవ్ ద్వారా ప్రత్యక్షంగా పర్యవేక్షించి, సచివాలయ సిబ్బందికి స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ మార్కాపురం లక్ష్యాల సాధనకు సంబంధించి మరిన్ని సూచనలు అందించారు.

21-11Pg5 9_21-11Pg5.qxd 20/Nov/25 10:30 PM Page 1



### విదేశీ ఉద్యోగులు లేకపోతే

# విజయం సాధించలేం

## డొనాల్డ్ ట్రంప్ తాజా వ్యాఖ్యలు




**వాషింగ్టన్, నవంబరు 20:** హెచ్-1బి వీసా ఉద్యోగులను ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశీ ఉద్యోగుల అవసరం అమెరికాకు ఉందని అంగీకరించారు. ఈ విషయాన్ని 'మాగా' మద్దతుదారులు అర్థం చేసుకోకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. అమెరికా-సౌదీ పెట్టుబడుల ఫోరమ్‌లో మాట్లాడుతూ.. ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికాలో చాలా పెద్ద సంఖ్యలో ప్లాంట్లను నిర్మించనున్నట్లు తెలిపారు. ఇవి దేశ ఆర్థికవృద్ధికి దోహదపడతాయన్నారు. ఈ ప్లాంట్లలో పనిచేసేందుకు నైపుణ్యం కలిగిన విదేశీయులను తీసుకురావాల్సి ఉంటుందన్నారు. వారు అమెరికన్లకు కూడా ఆ నైపుణ్యాలను నేర్పించాలన్నారు. యుఎస్‌లోని కంపెనీల్లో బిలియన్ డాలర్ల కొద్దీ పెట్టుబడులు పెట్టే వారిని అనుమతించకపోతే.. తాము విజయం సాధించలేమని ట్రంప్ వ్యాఖ్యానించారు. విదేశీ ఉద్యోగులు అమెరికన్లకు నైపుణ్యాలు నేర్పించి తిరిగి స్వదేశాలకు వెళ్లొచ్చన్నారు. విదేశీ వృత్తి నిపుణులు వేలాది మందిని తమతో తీసుకురావాలని.. వారిని తాను స్వాగతిస్తానని ట్రంప్ చెప్పారు. యుఎస్‌లో అధిక నైపుణ్యం కలిగిన విదేశీ ఉద్యోగుల అవసరం ఉందని వ్యాఖ్యానించారు. ఇది మాగా సభ్యులకు అర్థం కాలేదంటూ అసహనం వ్యక్తం చేశారు. విదేశీ ఉద్యోగులను అనుమతించకపోతే తాము విజయం సాధించలేమని అంగీకరించారు. ట్రంప్ అధికారం చేపట్టినప్పటి నుంచి వలసలపై కఠిన నిర్ణయాలు తీసుకుంటూ వస్తున్నారు. ఇటీవల హెచ్-1బి వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతున్నట్లు చేసిన ప్రకటన ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. విదేశీ వృత్తి నిపుణుల కారణంగా అమెరికన్లకు ఉద్యోగావకాశాలు లభించడం లేదని మొన్నటి వరకు ట్రంప్ వాదించారు. అయితే, దీనిపై ఇటీవల ఆయన స్వరం మార్చారు. హెచ్-1బి వీసా కార్యక్రమాన్ని ట్రంప్ సమర్థించారు. ప్రపంచంలోని ప్రతిభావంతులను అమెరికాకు తీసుకువచ్చేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు. విదేశీ ఉద్యోగుల అవసరం తమకు ఉందని.. వారు యుఎస్‌కు వచ్చి స్థానికులకు నైపుణ్యాలు నేర్పించి వెళ్లాలంటూ సూచనలు చేశారు. అయితే ట్రంప్ నిర్ణయాలను మాగా సభ్యులు వ్యతిరేకిస్తున్నారు.

# కొలువుదీరిన నితీష్ సర్కార్



**పాట్నా, నవంబరు 20:** బీహార్‌లో నితీశ్ కుమార్ నేతృత్వంలో ఎన్‌డిఏ ప్రభుత్వం కొలువుదీరింది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిఏ కూటమి 202 స్థానాలను కైవసం చేసుకుని అద్భుత విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. రికార్డు స్థాయిలో నితీష్ కుమార్ పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాజధాని పాట్నాలోని చారిత్రక గాంధీ మైదాన్‌లో గురువారం ఈ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. నితీష్ కుమార్ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహా కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, జేపీ నడ్డా హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహా ఎన్‌డిఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు యోగి ఆదిత్యనాథ్, దేవేంద్ర ఫడ్నవిస్ తదితరులు పాల్గొన్నారు. మరోవైపు.. రికార్డు స్థాయిలో 10వసారి ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఈసారి పదవీ కాలాన్ని పూర్తి చేస్తే.. సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ చామ్లింగ్ (24 సంవత్సరాలు) రికార్డును అధిగమించి.. దేశంలోనే అత్యధిక కాలం పనిచేసిన ముఖ్యమంత్రిగా నిలిచే అవకాశాలు ఉన్నాయి. ఇక నితీష్ కుమార్ సిఎంగా, 26 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ఎన్నికల్లో మొత్తం 243 స్థానాలకు గానూ ఎన్‌డిఏ కూటమి 202 సీట్లను సాధించింది. ఇందులో బిజెపి 89 స్థానాల్లో విజయం సాధించగా.. ఆ పార్టీకి 14 మందికి మంత్రి పదవులు దక్కాయి. ఇక 85 సీట్లు గెలిచిన జెడియుకి 9 మంత్రి పదవులు దక్కాయి. మరోవైపు.. ఇద్దరు ఎమ్మె ల్యేలు డిప్యూటీ సిఎంలుగా ఉంటారని పేర్కొన్నారు. బీజేపీ తరఫు నుంచి

> బీహార్ సిఎంగా 10వ సారి ప్రమాణం చేసిన జెడియు అధినేత
>
> 26 మంది మంత్రులతో కొత్త కేబినెట్
>
> హాజరైన ప్రధాని మోడీ, అమిత్ షా, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయె పాలిత రాష్ట్రాల సిఎంలు
>
> నితీష్‌కు శుభాకాంక్షలు చెప్పిన తేజస్వి యాదవ్

సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హాలు మరోసారి బీహార్ ఉపముఖ్య మంత్రు లుగా ప్రమాణం చేశారు. బిజెపి నుంచి దిలీప్ జైస్వాల్ వంటి అనుభవజ్ఞులతో పాటు.. కామన్వెల్త్ గేమ్స్ గోల్డ్ మెడలిస్ట్, షూటర్ రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన 34 ఏళ్ల శ్రేయసి సింగ్ కూడా మంత్రిగా ప్రమాణం చేశారు. జెడియు నుంచి బిజేంద్ర ప్రసాద్ యాదవ్, శ్రవణ్ కుమార్, విజయ్ కుమార్ చౌదరి, అశోక్ చౌదరి వంటి సీనియర్ నేతలకు మళ్లీ మంత్రి పదవులు దక్కాయి. చిరాగ్ పాశ్వాన్ లోక్ జనశక్తి పార్టీ (ఎల్‌జెపి)కి రెండు, జితన్ రామ్ మాంఝీ నేతృత్వంలోని హిందుస్తాన్ అవామ్ మోర్చా, ఉపేంద్ర కుష్వాహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ మంచ్ నుంచి నితీష్ కుమార్ మంత్రివర్గంలో ఒక్కొక్కరికి మంత్రి పదవి దక్కింది. ప్రధాని మోడీ శుభాకాంక్షలు బీహార్‌లో మంత్రి వర్గ ప్రమాణ స్వీకారం వేళ.. ప్రధాని నరేంద్ర మోడీ ఎక్స్ వేదికగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. బీహార్ ప్రభుత్వంలో మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన వారందరికీ శుభాకాంక్షలు అని పేర్కొన్నారు. ఇది అద్భుతమైన టీమ్ అని.. అంకితభావం కలిగిన నాయకులు బిహార్ రాష్ట్రాన్ని కొత్త శిఖరాలకు తీసుకువెళ్తారుని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రశాంత్ కిషోర్ మౌనదీక్ష అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి పూర్తి బాధ్యత వహిస్తున్నట్లు జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ప్రకటించి.. బీహార్‌లో కొత్త సర్కారు కొలువుదీరిన వేళ మౌన వ్రతం పాటించారు. ముఖ్యంగా బీహార్‌లోని చారిత్రక భిత్తిహర్వా గాంధీ ఆశ్రమంలో గురువారం రోజు మొత్తం మౌన దీక్ష చేశారు. మహాత్మా గాంధీ సత్యాగ్రహ ఉద్యమాన్ని ప్రారంభించిన ఈ పవిత్ర స్థలంలో మౌనంగా ఆత్మపరిశీలన చేసుకోవడం ద్వారా.. ఎన్నికల్లో వైఫల్యానికి దారితీసిన కారణాలను అన్వేషించాలని ఆయన నిర్ణయించుకున్నారు. తప్పులను సరిచేసుకుని.. మరింత బలంగా ప్రజల ముందుకు వస్తామని ఆయన ధృడంగా తెలిపారు. అందులో భాగంగానే లోపాలు ఎక్కడ ఉన్నాయో గుర్తించేందుకు, ఒకరోజు మౌన వ్రతాన్ని ఆత్మపరిశీలనగా పాటిస్తున్నానని ప్రకటించారు. ప్రశాంత్ కిషోర్ మౌన దీక్ష బీహార్ రాజకీయ వర్గాలలో మరియు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఆయన తదుపరి వ్యూహం ఎలా ఉంటుందనే ఉత్కంఠను పెంచింది.

# మేధావులు ఉగ్రవాదులుగా మారితే ప్రమాదకరం

## సుప్రీంకోర్టులో వెల్లడించిన ఢిల్లీ పోలీసులు



**న్యూఢిల్లీ, నవంబరు20:** మేధావులు ఉగ్రవాదులుగా మారితే క్షేత్రస్థాయిలోని వారి కన్నా మరింత ప్రమాదకరంగా తయారవుతారని ఢిల్లీ పోలీసులు సుప్రీం కోర్టులో వాదించారు. డాక్టర్లు, ఇంజినీర్లు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటం ఇప్పుడు ఓ ట్రెండ్‌గా మారిందన్నారు. ఢిల్లీలో 2020లో జరిగిన అల్లర్లకు సంబంధించి నిర్బంధంలో ఉన్న ఉమర్ ఖాలిద్, శర్జీల్ ఇమామ్ తదితరుల బెయిల్ పిటిషన్లను తీవ్రంగా వ్యతిరేకించారు. వారికి బెయిల్ ఇవ్వవద్దని జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ ఎన్.వి.అంజరియాలతో కూడిన సుప్రీం ధర్మాసనాన్ని కోరారు. పౌరసత్వ సవరణ చట్టం, జాతీయ పౌరసత్వ పట్టికలకు వ్యతిరేకంగా 2020లో ఢిల్లీలో జరిగిన నిరసనలు హింసాత్మకం కావడంతో 53 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ అల్లర్లకు సూత్రధారులుగా పేర్కొంటూ ఉమర్ ఖాలిద్, శర్జీల్ ఇమామ్, గుల్ఫిషా ఫాతిమా, మీరాన్ హైదర్, రహమాన్ తదితరులపై ఉగ్రవాద వ్యతిరేక చట్టాల కింద, అప్పటి ఐపిసిలోని వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అయిదేళ్లుగా నిర్బంధంలో ఉంచిన సంగతి తెలిసిందే. నిందితుల వల్లే ఈ కేసులో జాప్యం జరిగిందని, దీన్ని వారు తమకు అనుకూలంగా మలుచుకోలేరని ఢిల్లీ పోలీసుల తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌విరాజు సుప్రీం ధర్మాసనం ఎదుట వాదించారు. సిఎఎకు వ్యతిరేకంగా ఇమామ్ రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారని ఆరోపిస్తూ సంబంధిత వీడియోలను చూపించారు. ఇమామ్ ఓ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ అని పేర్కొంటూ ఈ రోజుల్లో ఓ ట్రెండ్ నడుస్తోంది. వైద్యులు, ఇంజినీర్లు తమ పనులు చేయడం లేదు. దేశ వ్యతిరేక కార్య కలాపాల్లో పాల్గొంటున్నారు అని వ్యాఖ్యా నించారు. ఇవి సాధారణ నిరసనలు కావు. హింసతో కూడుకున్నవి. అంతర్జాతీయ మీడియాలో కవరేజీ కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత పర్యటనను వాడుకున్నారు. ఆందోళనల మాటున ప్రభుత్వాన్ని మార్చడమే వారి అంతిమ ఉద్దేశం. ఆర్థిక విధ్వంసం, దేశవ్యాప్తంగా గందరగోళాన్ని సృష్టించడమే వారి లక్ష్యం. మేధావులు అనిపించుకునే వాళ్లు క్షేత్రస్థాయి ఉగ్రవాదుల కన్నా ప్రమాదకరమైనవారు అని రాజు అన్నారు. ఇది కేవలం సిఎఎకి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం కాదని, సమాజాన్ని మత ప్రాతిపదికన విభజించే ప్రయత్నమని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పేర్కొన్నారు.

### తల్లినే హనీట్రాప్‌కు ఎరగావేసి

# కటకటాల్లోకి కొడుకు!

**విజయపుర, నవంబరు 20:** ఈజీ మనీ కోసం ఓ ప్రబుద్ధుడు తల్లినే ఎరగా వేశాడు. ఓ బ్యాంకు మేనేజర్ ను హనీట్రాప్ లో ఇరికించి, లక్షలు వసూలు చేయాలని ప్లాన్ వేశాడు. తన తల్లితో ఆ మేనేజర్ ఏకాంతంగా గడిపినపుడు సెల్ ఫోన్ తో రికార్డు చేసి బెదిరింపులకు దిగాడు. అయితే, బాధితుడు పోలీసులను ఆశ్రయించడంతో తల్లీకొడుకుల నిర్వాకం బయటపడింది. కర్ణాటకలోని విజయపుర జిల్లా ఇండి పట్టణంలో ఈ సంఘటన జరిగింది. ఇండి పట్టణంలోని ఒక బ్యాంకు మేనేజరుకు కొంతకాలం క్రితం కొబ్బరి బొండాలు అమ్మే మహిళ (44)తో పరిచయమైంది. బ్యాంకు పక్కనే కొబ్బరి బొండాలు అమ్ముతుండడంతో సదరు మహిళతో మాటామాటా పెరిగింది. ఈ పరిచయాన్ని అడ్డుపెట్టుకుని మేనేజర్ ను హనీట్రాప్ లో ఇరికించేందుకు ఆ మహిళ కొడుకు (24) కుట్ర చేశాడు. ఇందుకు తల్లి కూడా సహకరించడం గమనార్హం. తల్లీకొడుకుల పథకం ప్రకారం ఈ నెల 1న ఆ మహిళ బ్యాంక్ మేనేజర్ ను తన ఇంటికి ఆహ్వానించింది. ఇంట్లో తాను మాత్రమే ఉంటానని, సరదాగా గడుపుదామని పిలిచింది. ఇంటికి వచ్చిన మేనేజర్ తో ఆమె సన్నిహితంగా ఉన్న సమయంలో కిటికీలో సెల్ ఫోన్ పెట్టి వీడియో తీసింది. ఆ ఫోన్ ను గమనించిన మేనేజర్ ప్రశ్నించగా ఆ ఫోన్ పాడైపోయిందని జవాబిచ్చింది. ఆ తర్వాత నాలుగు రోజులకు మేనేజర్ కు ఫోన్ చేసి తామిద్దరూ ఏకాంతంగా గడిపిన సంఘటనను గుర్తుతెలియని వ్యక్తులు రికార్డు చేశారని, ఆ వీడియో పంపించి బెదిరిస్తున్నారని నాటకమాడింది. వారితో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సూచించింది. ఆ మహిళ కొడుకు, అల్లుడు, ఓ పత్రిక విలేకరి ముగ్గురూ కలిసి బ్యాంకు మేనేజర్ కు ఫోన్ చేసి రూ.10 లక్షలు డిమాండ్ చేశారు. అడిగిన సొమ్ము వెంటనే ఇవ్వకుంటే ఆయన రాసలీలల వీడియోను టీవీలో ప్రసారం చేస్తామని బెదిరించారు.

దీంతో కంగుతిన్న బ్యాంకు మేనేజర్ పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు మొబైల్ నెంబర్ ఆధారంగా దర్యాప్తు జరిపి కొబ్బరి బొండాలు అమ్మే మహిళ కొడుకును అదుపులోకి తీసుకున్నారు. విచారణలో తల్లితో కలిసి తాను చేసిన కుట్రను నిందితుడు వెల్లడించాడు. ప్రస్తుతం తల్లి, మిగతా ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు. ఈ తల్లీకొడుకులు గతంలో కూడా ఇదే తరహాలో పలువురిని బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేశారని పోలీసుల దర్యాప్తులో తేలింది.

# భారత్, పాక్‌ల మధ్య అణుయుద్ధాన్ని నేనే ఆపా!

## 60వ సారి ట్రంప్‌నోట అదే మాట..



**వాషింగ్టన్, నవంబరు 20:** అమెరికా అధినేత డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్‌పాకిస్థాన్ సంబంధాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య అణుయుద్ధం జరగకుండా తానే అడ్డుకున్నానని, 350 శాతం భారీ సుంకాలు విధిస్తానని బెదిరించడంతోనే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. యుద్ధానికి వెళ్లడం లేదంటూ ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా తనకు ఫోన్ చేసి చెప్పారని ట్రంప్ పేర్కొన్నారు. సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ హాజరైన యూఎస్ సౌదీ ఇన్వెస్ట్‌మెంట్ ఫోరమ్‌లో ఆయన మాట్లాడారు. వివాదాలను పరిష్కరించడంలో నేను నిపుణుడిని. భారత్, పాకిస్థాన్ అణ్వాయుధాలతో యుద్ధానికి సిద్ధమయ్యాయి. మీరు యుద్ధం చేసుకోవచ్చు, కానీ రెండు దేశాలపై 350 శాతం సుంకాలు విధిస్తానని చెప్పాను. అణు ధూళి లాస్ ఏంజిల్స్‌పై తేలియాడటాన్ని నేను చూడలేనని ట్రంప్ వ్యాఖ్యానించారు. లక్షలాది మంది ప్రాణాలను కాపాడినందుకు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా తనకు ఫోన్ చేసి ధన్యవాదాలు తెలిపారని ట్రంప్ చెప్పారు. ఈ ఏడాది మే నెల నుంచి ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇది 60 సార్లకుపైనే. అయితే, ఈ విషయంలో మూడో వ్యక్తి మధ్యవర్తిత్వాన్ని భారత్ మొదటి నుంచి ఖండిస్తూ వస్తోంది. పహల్గామ్ దాడికి ప్రతీకారంగా, పాకిస్థాన్, పీవోకేలోని ఉగ్ర స్థావరాలపై భారత్ మే 7న ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఆ తర్వాత మే 10న ఇరు దేశాల డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో) మధ్య జరిగిన ప్రత్యక్ష చర్చల ఫలితంగానే కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని భారత్ స్పష్టం చేసింది. ఇందులో మరెవరి ప్రమేయం లేదని తేల్చిచెప్పింది.

### ప్రతి ముగ్గురిలో ఒకరిపై లైంగిక హింస

### ప్రపంచంలో సుమారు 84 కోట్లమంది బాధితులే

## ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదిక

**జెనీవా, నవంబరు 20:** మహిళలపై హింస ప్రపంచవ్యాప్తంగా అత్యంత తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనగా కొనసాగుతోందని, ఈ సమస్య పరిష్కారంలో గత రెండు దశాబ్దాలుగా చెప్పుకోదగ్గ పురోగతి లేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ఆందోళన వ్యక్తం చేసింది. ఈనెల 25న అంతర్జాతీయ మహిళా హింసా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం విడుదల చేసిన నివేదికలో అనేక దిగ్భ్రాంతికర విషయాలను వెల్లడించింది. గడిచిన 12 నెలల్లో ప్రపంచవ్యాప్తంగా 31.6 కోట్ల మంది మహిళలు, 1.25 కోట్ల మంది కౌమార బాలికలు లైంగిక హింసకు గురయ్యారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ముగ్గురు మహిళల్లో ఒకరు (దాదాపు 84 కోట్ల మంది) తమ జీవితకాలంలో భాగస్వామి ద్వారా గానీ, ఇతరుల వల్ల గానీ హింసను ఎదుర్కొన్నారని, 2000 సంవత్సరం నుంచి ఈ సంఖ్యలో పెద్దగా మార్పు లేదని నివేదిక పేర్కొంది. 15-19 ఏళ్ల వయసున్న బాలికల్లో 16 శాతం మంది (1.25 కోట్లు) తమ భాగస్వామి చేతిలో శారీరక లేదా లైంగిక హింసకు గురైనట్లు తేలింది. భాగస్వామి ద్వారా జరిగే హింసను తగ్గించడంలో పురోగతి చాలా నెమ్మదిగా ఉందని, గత 20 ఏళ్లలో ఏటా కేవలం 0.2 శాతం మాత్రమే తగ్గిందని డబ్ల్యూహెచ్‌వో తెలిపింది. భాగస్వాములు కాకుండా ఇతరుల వల్ల 15 ఏళ్ల వయసు నుంచి 26.3 కోట్ల మంది మహిళలు లైంగిక హింసకు గురయ్యారని, అయితే సామాజిక అపవాదు, భయం కారణంగా కొందరు వెల్లడించరని, దాని వల్ల ఈ సంఖ్య ఇంకా ఎక్కువే ఉండవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. మహిళలపై హింస మానవాళి ఎదుర్కొంటున్న పురాతన, విస్తృతమైన అన్యాయాలలో ఒకటి. అయినా దీనిపై చర్యలు చాలా తక్కువగా ఉన్నాయి.

## సంక్షిప్తంగా..

### పోక్సో కేసులో యడియూరప్పకు సమన్లు

**బెంగళూరు, నవంబరు 20:** కర్ణాటక మాజీ సిఎం యడియూరప్పకు పోక్సో కేసులో ప్రజా ప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం సమన్లు జారీ చేసింది. డిసెంబర్ 2వ తేదీన వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. సహాయం కోరేందుకు తన నివాసానికి వచ్చిన ఓ బాలికను యడియూరప్ప లైంగికంగా వేధించారని ఆయనపై ఆరోపణలు నమోద య్యాయి. 2024 ఫిబ్రవరి 2న ఈ ఘటన జరగ్గా, బాధితురాలి తల్లి సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కేసులో యడియూరప్పతో పాటు అరుణ, ఎం. రుద్రేశ్, మరిస్వామి అనే మరో ముగ్గురిని కూడా నిందితులుగా చేర్చారు. వారికి సైతం కోర్టు సమన్లు పంపింది. విచారణలో ఫిర్యాదిదారుల తరఫున ప్రత్యేక ప్రాసిక్యూటర్ అశోక్ ఎస్. నాయక్ వాదనలు వినిపించారు. వాదనలు పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి సుజాత, 30 రోజుల్లోగా సాక్షుల విచారణ ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశిస్తూ ఈ సమన్లు జారీ చేశారు. కాగా, తనపై నమోదైన పోక్సో కేసును, సమన్లను రద్దు చేయాలని కోరుతూ యడి యూరప్ప దాఖలు చేసిన పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు ఇటీవల కొట్టివేసింది. విచారణను ఎదుర్కోవాల్సిందేనని స్పష్టం చేసిన నేపథ్యంలో ప్రత్యేక కోర్టు తాజా ఆదేశాలు జారీ చేశారు.

### నేపాల్‌లో మళ్లీ జెన్ జెడ్ ఆందోళనలు!

**ఖాట్మండ్, నవంబర్ 20:** నేపాల్‌లో మళ్లీ జెన్ జడ్ ఆందోళనలు చెలరేగాయి. గతంలో అధికారంలో ఉన్న పార్టీ మద్దతుదారులు, యువ నిరసనకారుల మధ్య పలు ప్రాంతాల్లో ఘర్షణ వాతావరణం నెలకొంది. దాంతో అప్రమత్తమైన ప్రభుత్వం కర్ఫ్యూ అమల్లోకి తెచ్చింది. ఎక్కువ మంది ఒకచోట చేరడంపై నిషేధం విధించింది. ఇటీవల నేపాల్‌లో జనరేషన్ జెడ్ నిరసనలు కెపి శర్మ ఓలీ ప్రభుత్వాన్ని గద్దెదించిన విషయం తెలిసిందే. బారా జిల్లాలో జెన్‌జడ్ నిరసనకారులు, ఓలీ మద్దతుదారులుర్యాలీలు నిర్వహించారు. కొద్దిసేపటికే రెండు గ్రూపుల మధ్య ఘర్షణ చెలరేగింది. ఎయిర్‌పోర్ట్ సమీపంలో కూడా పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. దాంతో ఈ రాత్రి వరకు కర్ఫ్యూ అమల్లో ఉంటుందని వెల్లడించారు. శాంతియుత పరిస్థితులను నెలకొల్పేందుకు భద్రతా బలగాలు సన్నద్ధతతో ఉండాలని నేపాల్ తాత్కాలిక ప్రధాని సుశీలా కార్కి ఆదేశించారు.

### జమ్మూలోని కాశ్మీర్‌టైమ్స్ ఆఫీసులో ఎకె47 బుల్లెట్లు




**న్యూఢిల్లీ, నవంబర్ 20:** జమ్మూకశ్మీర్‌లోని ఓ మీడియా సంస్థ కార్యాలయంలో తూటాలు లభ్యం కావడం కలకలం సృష్టిస్తోంది. పోలీసు విభాగానికి చెందిన స్టేట్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ జరిపిన సోదాల్లో జమ్ములోని కశ్మీర్ టైమ్స్ ఆఫీసులో ఎకె 47బుల్లెట్లు దొరికాయని పోలీసు వర్గాలు వెల్లడించాయి. క్యాట్రిడ్జ్‌లు, పిస్టల్ రౌండ్స్, మూడు గ్రనేడ్ లెవర్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నాయి. గురువారం ఉదయం ఈ తనిఖీలు జరిగాయి. కశ్మీర్ టైమ్స్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ అనూరాధ భాసిన్‌పై ఎఫ్ఐఆర్ నమోదైంది. భారతదేశం, జమ్మూకశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతానికి వ్యతిరేకంగా, వేర్పాటువాదానికి అనుకూల సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో ఈ సోదాలు జరిగాయి. ఆమె కార్యకలాపాలు, సంబంధాలను పరిశీలించడమే దర్యాప్తు లక్ష్యమని పోలీసు వర్గాలు వెల్లడించాయి.

### ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి షాక్ ఇచ్చిన ట్రంప్!



**వాషింగ్టన్, నవంబరు 20:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి షాక్ ఇచ్చారు. పుతిన్ ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న రష్యా-ఉక్రెయిన్ శాంతి ప్రణాళికను చడీచప్పుడు లేకుండా ఆమోదించారు. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనం వెల్లడించింది. మూడేళ్లకు పైగా కొనసాగుతోన్న రష్యా-ఉక్రెయన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు 28 పాయింట్లతో ఒక ప్లాన్ సిద్ధం చేశారు. అందులో ఎక్కువ పాయింట్లు రష్యాకు అనుకూలంగా ఉన్నాయి. ఆ ప్రతిపాదనలను అమెరికా, రష్యా అధికారులు సంయుక్తంగా రూపొందించారు. ఇటీవల దానిని జెలెన్‌స్కీ ప్రభుత్వానికి అందించారు. దీనిపై ట్రంప్ ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ఉక్రెయిన్ జాతీయ భద్రతాధిపతి రుస్తుమ్ ఉమరోవ్ మధ్య సమావేశం జరిగింది. ఈ ప్రణాళికకు అంగీకారం తెలపాలని అమెరికా కోరుకుంటుందని ఆ సందర్భంగా విట్కాఫ్ స్పష్టం చేశారు.



### అల్‌ఫలా ఛైర్మన్‌పై

# మరో కేసు!

## బోగస్ అక్రెడిటేషన్లతో టోకరా

**ఫరీదాబాద్, నవంబరు 20:** టెర్రర్ ఫండింగ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కస్టడీలో ఉన్న అల్ ఫలాహ్ యూనివర్సిటీ వ్యవస్థాపకుడు జావేద్ అహ్మద్ సిద్ధిఖీ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఇప్పటికే 13 రోజుల ఈడీ కస్టడీలో ఉన్న ఆయనపై తాజాగా మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో రూ.2 కోట్ల మోసం కేసు నమోదైంది. దీంతో ఆయన అక్రమాల చిట్టా ఒక్కొక్కటిగా బయటపడు తోంది. వర్సిటీకి నకిలీ అక్రిడిటేషన్లు ఉన్నాయని, చట్టబద్ధమైన గుర్తింపు పొందినట్లు తప్పుడు ప్రచారాలు చేసి విద్యార్థులు, వారి తల్లిదండ్రులను మోసగించారని సిద్ధిఖీపై ప్రధాన ఆరోపణలు ఉన్నాయి. ఈ మోసం ద్వారా ఆయన సుమారు రూ.415.10 కోట్లు అక్రమంగా సంపాదించినట్లు ఈడీ గుర్తించింది. ఈ వ్యవహారంలో ఢిల్లీ బ్లాస్ట్ కేసుతో ఆయనకు సంబంధాలు ఉన్నాయనే కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది.

# తలాక్ ఎహసన్‌పై సుప్రీం తీవ్ర ఆగ్రహం!

**న్యూఢిల్లీ, నవంబరు 20:** ముస్లింలలో అమల్లో ఉన్న మరో విడాకుల పద్ధతి 'తలాక్ఎహసన్'పై సుప్రీంకోర్టు తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తింది. మూడు నెలల పాటు ప్రతినెలా ఒకసారి తలాక్ చెప్పి విడాకులు ఇచ్చే ఈ విధానం చెల్లుబాటును ధర్మాసనం ప్రశ్నించింది. ఆధునిక సమాజంలో ఇలాంటి పద్ధతులను ఎలా అనుమతిస్తారని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ ఎన్‌కే సింగ్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఎనిమిదేళ్ల క్రితం ఇన్‌స్టంట్ ట్రిపుల్ తలాక్ (తలాక్‌ఎ బిద్దత్) రాజ్యాంగ విరుద్ధమని తీర్పు చెప్పిన సుప్రీంకోర్టు, ఇప్పుడు మరో విడాకుల పద్ధతిపై దృష్టి సారించింది. ఓ ముస్లిం మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. బెనజీర్ హీనా అనే మహిళకు ఆమె భర్త గులాం అక్తర్ తన న్యాయవాది ద్వారా విడాకుల నోటీసు పంపించాడు. ఆ తర్వాత అతను మరో వివాహం చేసుకున్నాడు. అయితే, 11 పేజీల తలాక్ నోటీసుపై భర్త సంతకం లేకపోవడంతో తన బిడ్డకు స్కూల్‌లో అడ్మిషన్ ఇప్పించడానికి ఇబ్బందులు పడుతున్నానని ఆమె కోర్టుకు తెలిపారు. దీనిపై ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. ఇస్లాంలో ఇది సాధారణ పద్ధతేనని భర్త తరఫు న్యాయవాది వాదించగా ఇదొక పద్ధతి ఎలా అవుతుంది, ఇలాంటి కొత్త కొత్త ఆలోచనలు ఎలా పుట్టుకొస్తున్నాయని కోర్టు ప్రశ్నించింది. విడాకుల విషయంలో భార్యతో నేరుగా మాట్లాడటానికి భర్తకు ఉన్న అహంకారం ఏంటి ఇది ఒక మహిళ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం. ఆధునిక సమాజంలో ఇలాంటి వాటిని ఎలా ప్రోత్సహిస్తారని ఘాటుగా వ్యాఖ్యానించింది. మతపరమైన పద్ధతుల ప్రకారం విడాకులు తీసుకోవాలనుకుంటే, నిర్దేశించిన పూర్తి విధానాన్ని పాటించాల్సిందేనని స్పష్టం చేసింది. తన హక్కుల కోసం పోరాడుతున్న పిటిషనర్‌ను అభినందించిన ధర్మాసనం, వనరులు లేని పేద మహిళల పరిస్థితి ఏంటని ఆందోళన వ్యక్తం చేసింది.

# భారత్‌కు అమెరికా జావెలిన్ యాంటీ ట్యాంక్ క్షిపణుల సరఫరా

**న్యూఢిల్లీ, నవంబరు 20:** భారత్, అమెరికా మధ్య రక్షణ సంబంధాలు కొత్త శిఖరాలకు చేరుతున్నాయి. ఇరుదేశాల మధ్య బలపడుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యానికి నిదర్శనంగా, భారత్‌కు సుమారు 93 మిలియన్ డాలర్ల విలువైన సైనిక పరికరాల విక్రయానికి ట్రంప్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ఒప్పందంలో భాగంగా అత్యాధునిక జావెలిన్ యాంటీట్యాంక్ క్షిపణులు, ఎక్స్‌కాలిబర్ ప్రొజెక్టైల్స్‌ను అమెరికా సరఫరా చేయనుంది. అమెరికా విదేశాంగ శాఖ ఈ అమ్మకానికి ఆమోదం తెలిపిందని, ఇందులో 45.7 మిలియన్ డాలర్ల విలువైన జావెలిన్ వ్యవస్థలు, 47.1 మిలియన్ డాలర్ల విలువైన ఎక్స్‌కాలిబర్ ప్రొజెక్టైల్స్ ఉన్నాయని డిఫెన్స్ సెక్యూరిటీ కోఆపరేషన్ ఏజెన్సీ వెల్లడించింది. భారత్ మొత్తం 148 జావెలిన్ క్షిపణులు, 25 కమాండ్ లాంచ్ యూనిట్లు, 216 ఎక్స్‌కాలిబర్ ప్రొజెక్టైల్స్ కోసం అభ్యర్థించినట్లు తెలిపింది. ఈ ప్రతిపాదిత విక్రయం అమెరికా విదేశాంగ విధానం, జాతీయ భద్రతా లక్ష్యాలకు మద్దతు ఇస్తుంది. మా కీలక రక్షణ భాగస్వామి అయిన భారత్ భద్రతను మెరుగుపరచడం ద్వారా ఇండో పసిఫిక్, దక్షిణాసియా ప్రాంతాల్లో రాజకీయ



స్థిరత్వం, శాంతి, ఆర్థిక పురోగతికి దోహదపడుతుంది" అని డీఎస్‌సీఏ పేర్కొంది. ఈ ఒప్పందంతో భారత్ తన దేశీయ రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసుకోగలదని వివరించింది.

21-11pg6exHMNWJQE 10_21-11pg6exHMNWJQE.qxd 20/Nov/25 10:27 PM Page 1



# విద్యార్థుల చేతిలోనే దేశ భవిష్యత్



## కష్టపడితేనే విజయం

● విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు ● 2వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో నారా భువనేశ్వరి ● కస్తూర్బా పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన భువనేశ్వరి ● విద్యార్థులతో కలిసి ఆటోలో ప్రయాణం

కుప్పం, నవంబరు 20 ప్రభాతవార్త: క్రమశిక్షణ, పట్టుదల ఉంటే విజయం మన సొంతమవుతుందని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. దేశ భవిష్యత్ విద్యార్థుల చేతిలోనే ఉందన్నారు. పిల్లల పెంపకంలో తల్లి పాత్ర కీలకమైందని, చిన్నతనం నుంచే పిల్లలకు విలువలు నేర్పించాలని అన్నారు. 2వ రోజు కుప్పం నియోజక వర్గం పర్యటనలో భాగంగా పరమ సముద్రం గ్రామంలో నారా భువనేశ్వరి పర్యటించారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, గురుకుల పాఠశాలలను సందర్శించారు. కెజిబివి నుంచి గురుకుల పాఠశాలకు విద్యార్థులతో కలిసి ఆటోలో ప్రయాణించారు. అనంతరం సామగుట్టపల్లిలో విలువల బడి కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొని వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడారు.

### విజయానికి షార్ట్ కట్ లేదు

"పిల్లల భవిష్యత్ బాగుండాలని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారు. వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మీపై ఉంది. ఆటపాటతో పాటు కెరీర్ పైనా విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. కష్టపడకుండా విజయం రాదు. విద్యార్థి దశ నుంచే లక్ష్యంతో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు. ఎన్టీఆర్, అబ్దుల్ కలామ్, ధీరూ భాయ్ అంబానీ, చంద్రబాబు వంటి వారంతా ఎంతో కష్టపడి ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. చంద్రబాబు చిన్నతనంలో 6 కిలోమీటర్లు నడిచి స్కూల్‌కు వెళ్లేవారు. నాకు తల్లిదండ్రులే స్ఫూర్తి. మా నాన్న ఎంతో కష్టపడి పైకి వచ్చారు. చిన్న వయసులో ఇంటింటికీ వెళ్లి పాలు అమ్మేవారు. ఆ తర్వాత స్కూల్‌కి వెళ్లి చదువుకునే వారు. ఎంతోమంది తల్లిదండ్రులు స్థోమత లేకపోయినా వారి శక్తికి మించి పిల్లలను చదివిస్తున్నారు. వారు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి" అని విద్యార్థులకు భువనేశ్వరి సూచించారు. అలాగే విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పైనా దృష్టి పెట్టాలని, క్రీడల్లో రాణించే విద్యార్థులకు సహాయం చేయటానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ఎప్పుడు ముందుంటుందని అన్నారు. కస్తూర్బా విద్యాలయానికి 20కంప్యూటర్లు, నర్సింగ్ విద్యార్థులకు అవసరమైన పరికరాలు అందేలా ఏర్పాట్లు చేస్తామని నారా భువనేశ్వరి హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, కడ పి.డి. వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్‌చైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా

### పిల్లలను విలువలతో పెంచాలి

"విలువల బడి వ్యవస్థాపకులు లెనిల్‌ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యత నేర్పించి బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ బడులను ఏర్పాటు చేయడం గొప్ప విషయం. నా చిన్నతనంలో స్కూల్లో మోరల్ సైన్స్ ఒక సబ్జెక్ట్‌గా ఉండేది. ఇప్పుడు మళ్లీ పాఠశాలల్లో ఆ సబ్జెక్ట్ తీసుకొచ్చిన మంత్రి నారా లోకేష్‌కు నా అభినందనలు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు క్లోజ్ అనే బోర్డులు పెట్టడం చాలా సంతోషదాయకం. నేటి సమాజంలో విలువలు తగ్గిపోతున్నాయి. టెక్నాలజీని చెడు కోసం ఉపయోగిస్తున్నారు. పిల్లల పెంపకంలో తల్లుల పాత్ర కీలకమైంది. చిన్నతనంలోనే విలువలు, సంస్కారం నేర్పాలి. పిల్లల ఆసక్తి గమనించి అందులో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. నారా లోకేష్ ప్రజాసేవలో బిజీగా ఉండటంలో మా మనుమడు దేవాన్ష్ చదువు, క్రీడల విషయాలు బ్రాహ్మణినే స్వయంగా చూసుకుంటుంది. అప్పట్లో చంద్రబాబు రాజకీయాల్లో బిజీగా ఉండటంతో లోకేష్ పెంపకం బాధ్యత తానే తీసుకున్నా" అని నారా భువనేశ్వరి తెలిపారు.

# పారిశ్రామికాభివృద్ధికి కృషి చేయాలి

## పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులతో సమీక్షలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్



సచివాలయం, నవంబరు 20 ప్రభాతవార్త: ప్రతి కుటుంబం నుంచి ఒక్కో పారిశ్రామిక వేత్తను తయారుచేసే విధంగా అధికార యంత్రాంగం పనిచేయాలని, ప్రజలను చైతన్య పరిచి, పారిశ్రామిక రంగంపై అవగాహన కల్పించాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దిశానిర్దేశం చేశారు. గురువారం సచివాలయంలోని రెండవ బ్లాక్‌లో ఉన్న సమావేశ మందిరంలో, పరిశ్రమల శాఖ అధికారులు, 26 జిల్లాల జెనరల్ మేనేజర్ లతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనకు తగ్గట్టుగా, వారి లక్ష్యానికి అనుగుణంగా క్షేత్ర స్థాయిలో పని చేయాలని సూచించారు. ప్రతీ కుటుంబం ఒక పారిశ్రామిక వేత్త అనే నినాదాన్ని క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని కోరారు. క్షేత్ర స్థాయిలో రీజనల్ మీటింగ్స్ పెట్టి, అవగాహన పెంచే విధంగా చర్యలు చేపట్టాలని అధికారు లను ఆదేశించారు. క్షేత్రస్థాయి సిబ్బందికి తగిన శిక్షణ కూడా ఇచ్చే విధంగా, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కు అనుసంధానం చేసి పరిశ్రమల ఏర్పాటు కు కావాల్సిన చేయూతను ఇచ్చి, ఆలోచన నుంచి ఆచరణ వరకు పెట్టుబడి దారులకు సహకరించాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. సాంకేతికత, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక ప్రోత్సాహకాలకు సంబంధించిన విషయాలపై అధికారులు అందరికి స్పష్టమైన అవగాహన ఉండాలని, అలా ఉన్నప్పుడే, పెట్టుబడులు పెట్టాలని ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలకు అవసరమైన సమాచారం, ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రోత్సాహం అందు తుందని మంత్రి శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా వారానికి ఒక రోజు.. ఖచ్చితంగా సిబ్బంది అందరూ ఆఫీస్‌లో ఉండాల్సి ఉంటుందని, ఫీల్డ్ వర్క్ పైనే కాదు ఆఫీసుల్లో జరిగే కార్యకలాపాల మీద దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతీ రోజు ఎవరో ఒక అధికారి కార్యాలయాల్లో అందుబాటులో ఉండి, ఔత్సాహికులకు అవసరమైన సమాచారాన్ని ఇవ్వాలని సూచించారు. పారిశ్రామిక పార్కుల్లో ఏర్పాటు కాబోయే పరిశ్రమలపై అందరూ దృష్టి సారించాలన్నారు. ప్రతీ వారంలో, శనివారం అధికారులు అందరూ అందుబాటులో ఉండాల్సిందేనని, రెండవ శనివారం మినహాయింపు ఉంటుందన్నారు. ఆచరణలో ప్రభుత్వానికి ఎదురయ్యే సవాళ్ళను పరిష్కరించేందుకు అవసరమైన మౌలిక వసతులు, మానవ వనరులను ఇచ్చేందుకు ప్రభుత్వం పని చేస్తుందని, అందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని, అందుకు తగిన కార్యాచరణ రూపొందించి ముందుకు తీసుకు వెళ్లాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ కార్యదర్శి డా. ఎన్. యువరాజ్, డైరెక్టర్ శుభమ్ బన్సాల్, వివిధ విభాగాల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొనగా, 26 జిల్లాల ఉన్నతాధికారులు వర్చువల్‌గా హాజరయ్యారు.

# బిసిలకు జనాభా దామాషా మేర చట్టబద్ధ రిజర్వేషన్లు ఇవ్వాలి



విజయవాడ, నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ఎన్నికల వాగ్దానమైన బీసీల జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు, ఎబిసిడిలుగా వర్గీకరించి చట్టబద్ధంగా అమలు జరపాలంటూ, తమ సంఘం అన్ని జిల్లాల అధ్యక్షులు ఈనెల 24 గ్రీవెన్స్ డే రోజున అన్ని జిల్లాల కలెక్టర్ల ద్వారా పీఎం, సీఎంలకు బీసీల రిజర్వేషన్ల గురించి విజ్ఞాపన పత్రాలను సమర్పిస్తారని, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు తెలిపారు. గురువారం మంగళగిరి సంఘ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో కేసన శంకరరావు మాట్లాడుతూ 33 శాతం చట్టసభల్లో, 34 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇవ్వటానికి వీలుగా కులగణన జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిసిల రిజర్వేషన్లను న్యాయ, రాజ్యాంగపర అవరోధాలు రాకుండా రాష్ట్రాలు రిజర్వేషన్లు పెంచుకునేలా, పార్లమెంటు చట్టబద్ధత కల్పించి బిసిలకు సామాజిక న్యాయం అందించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శివరాం బాబాజీ, సంఘ నేతలు మేకా వెంకటేశ్వరరావు, చిప్పాడ చందు, వాకా వెంకటేశ్వరరావు, ఆలా శివాజీ, వాడల నాగరాజు, వెంకటసుబ్బయ్య, ఉమామహేశ్వరరావు, బీసీ ఉద్యోగ విభాగ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటుపల్లి ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు బజారులో కలెక్టర్ తనిఖీలు

విజయవాడ, నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి: విజయవాడ పటమట రైతు బజార్‌ను కలెక్టర్ లక్ష్మీశ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు బజార్‌లో ప్లాస్టిక్ వాడకం, పరిశుభ్రతపై ఎస్టేట్ ఆఫీసర్ రమేష్‌ను కలెక్టర్ ప్రశ్నించారు. రైతు బజార్‌లో బాగానే పరిశుభ్రత పాటిస్తున్నారని, ఇంకా బాగా చేయాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం చాలా వరకు తగ్గించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ.. స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్రలో భాగంగా రైతు బజార్‌లు, మార్కెట్‌లు తనిఖీ చేస్తున్నామన్నారు. పరిసరాల పరిశుభ్రత, కూరగాయల నాణ్యత, ధరలను పరిశీలించామని తెలిపారు. పటమట రైతు బజార్‌లో శుభ్రతను పాటిస్తున్నారని చెప్పారు. షాపుల్లో రైతులే ఉంటున్నారా, దళారులు ఉంటున్నారా అని చెక్ చేశామన్నారు. డ్వాక్రా మహిళలు ఎక్కడ నుంచి కూరగాయలు తెస్తున్నారనేది పరిశీలించామని అన్నారు. ధరల విషయంలో ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నామన్నారు. పాలిథిన్ కవర్లు వాడకూడదని చెబుతున్నామని.. పూర్తిగా ప్లాస్టిక్ మహమ్మారిని తరిమి కొట్టాలని వెల్లడించారు. రైతు బజార్లలో ప్లాస్టిక్ వాడకూడదని చెప్పామన్నారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు. పాలిథిన్ కవర్లు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి షాపు ఎదుట ధరల పట్టిక, కూరగాయల వివరాలు ఉంచాలని ఆదేశించారు. వినియోగదారులు కూరగాయల కోసం రైతు బజార్లకు వస్తారన్నారు. ఇక్కడ నుంచే ప్రజల్లో అవగాహన కలిగించి, ఎకో ఫ్రెండ్లీ రైతు బజార్లుగా మారుస్తామని

# చట్టబద్ధ భూమి కబ్జాకు యత్నం... న్యాయం చేయండి



● మోసపూరిత భూమి రిజిస్ట్రేషన్‌పై టిడిపి గ్రీవెన్స్‌లో ఫిర్యాదు ● కొడుకుల క్రూరత్వం.. ఇంట్లో బంధించి దాడులు ● అర్జీలు స్వీకరించిన మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి, ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ బోర్డ్ చైర్మన్ వలవల బాబ్జీ

విజయవాడ, నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి జిల్లా పుత్తూరు మండలం భవాని నగర్ గ్రామానికి చెందిన బంగారయ్య నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ..తమ గ్రామంలో సర్వే నెంబర్ 245/3తి2కి సంబంధించిన భూమి చాల సంవత్సరాలుగా తమ కుటుంబ ఆధీనంలో ఉంది. భూమిపై చట్టపరమైన హక్కులు కలిగి ఉన్నాం. ఈ విషయాన్ని మండల రెవెన్యూ అధికారి కూడా నిర్ధారించారు. అయితే తాయిమాంబపురం గ్రామానికి చెందిన యం.బాలకృష్ణ తన ప్రమేయం లేకుండా అక్రమంగా మోసపూరితంగా పత్రాలు సిద్ధం చేసుకుని భూమిని తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి న్యాయం జరగలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని నేతలు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి, ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ బోర్డ్ చైర్మన్ వలవల బాబ్జీలకు అర్జీ ఇచ్చి అభ్యర్ధించారు.

చిత్తూరు జిల్లా కుప్పం మండలం అడవి బూదుగురు గ్రామానికి చెందిన రాణి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెంబర్లు 109/43లో 0.09 సెంట్లు, 109/4తిలో 0.0825 సెంట్లు మొత్తం 0.17 సెంట్లు భూమి తమ పేరుమీద రిజిస్ట్రేషన్ పత్రాలతో చట్టబద్ధంగా ఉంది. అయితే అదే గ్రామానికి చెందిన చిన్నయ్య భార్య శాంత, కుమారులు చంద్రయ్య, చిన్నయ్య, పాపయ్య అనే వారు తమ భూమిని అక్రమంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అసభ్య పదజాలంతో దూషిస్తూ.. కర్రలతో దాడి చేయడానికి యత్నించారు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం కాటూరు గ్రామానికి చెందిన రామలక్ష్మీ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం. 205/1, చ.గ. 239, డోర్ నెం. 470 వద్ద ఉన్న పూరి ఇల్లు తమ భర్తతో కలిసి కష్టపడి నిర్మించుకున్నాం. అయితే ఇద్దరు కుమారులు ఇందిరాసి ప్రేమ్ కుమార్, ఇందిరాసి పవన్ కుమార్ బెదిరింపులతో కలిసి ఉయ్యూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దస్తావేజు నెం. 161/2021గా ఇంటిని ఉచిత శెటిల్ మెంట్ పేరుతో చిన్న కుమారుని పేరిట రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇంటి రిజిస్ట్రేషన్ జరిగిన తర్వాత నుంచే ఇద్దరు కుమారులు ప్రతిరోజూ మద్యం తాగి వచ్చి వారితో పాటు వాళ్ల భార్యలు తమని కొట్టడం, అవమానించడం బూతులు తిట్టడుతూ సంరక్షణ లేకుండా వేధిస్తున్నారు. అంతేకాకుండా, ప్రతిరోజూ 56 మంది తాగుబోతులను ఇంటికి తీసుకువచ్చి త్రాగుబోతు వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. దీనిపై ప్రశ్నించగానే ఇది మా ఇల్లు - మీకు ఉండటానికి హక్కు లేదు అంటూ తీవ్రంగా బెదిరిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ఇంట్లో బంధించి దారుణంగా కొట్టి ఇంట్లో ఉంటే చంపేస్తామంటున్నారు. కావునా తమయందు దయవుంచి వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరిష్కరించాలని కోరారు.

పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం నెలమూరు గ్రామానికి చెందిన శ్రీనివాసరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో 2018లో టీడీపీ ప్రభుత్వంలో మెయిన్ రోడ్డుకు సిమెంట్ రోడ్ వేయడానికి తమ బిల్డింగ్‌ను కూల్చివేశారు. పంచాయతీ అధ్యక్షుడు టీడీపీ నాయకులు, గ్రామ పెద్దలు నష్టపరిహారం, ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇచ్చారు. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత తమ సమస్యను పట్టించుకోలేదు. స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసాక కూడా తాము టీడీపీ వారికి మద్దతిచ్చారు అంటూ తమకు స్థలం ఇవ్వడాన్ని తిరస్కరించారు. గ్రామంలో 120 మందికి స్థలాలు ఇచ్చినా తమకు మాత్రం ఇవ్వలేదు. రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ ఇంటి స్థలం మంజూరు చేయాలని తహసీల్దార్, వీఆర్వోలకు ఆదేశించారు. ఆరు నెలలు గడిచినా ఇప్పటికీ తమ సమస్యకు పరిష్కారం రాలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమకు ఇంటి స్థలం మంజూరు చేసి న్యాయం చేయాలని కోరారు. వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

# కుష్ఠు వ్యాధుల గుర్తింపు సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

## డిహెచ్ డాక్టర్ పద్మావతి

సచివాలయం, నవంబరు 20 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన కుష్ఠు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమంలో గురువారంనాటికి 66,52,563 మందిని స్క్రీనింగ్ చేయగా, వీరిలో తదుపరి పరీక్షల కోసం (రీఎగ్జామినేషన్) 5,085 మందిని మెడికల్ ఆఫీసర్లకు పంపామని ప్రజా ఆరోగ్య సంచాలకులు(డిపిహెచ్) డాక్టర్ కె. పద్మావతి నేడొక ప్రకటనలో తెలిపారు. 30 వరకు జరిగే ఇంటింటి సర్వేలో ఆశా వర్కర్, మేల్ వాలంటీర్ తప్పనిసరిగా ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు పాల్గొనాల్సి ఉంటుందని పేర్కొన్నారు. స్క్రీనింగ్ కోసం ఇంటింటికీ వచ్చే ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలకు ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. అనుమానిత కేసుల వివరాల్ని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల(పిహెచ్‌సి) వైద్య అధికారులకు పంపుతారని ఆమె తెలిపారు. లక్షణాలు బయటపడగానే ఆ వ్యక్తి చుట్టుపక్కల ఉన్న 300 ఇళ్లను మరల ఫోకల్ లెప్రసీ సర్వే (ఎఫ్ఎల్ఎస్) చేస్తారని, అలాగే ఆ వ్యక్తి ఇంట్లో ఉన్న వారికి, చుట్టుపక్కల ఉన్న కనీసం 30 నుండి 40 మందికి సింగిల్ డ్రగ్ రెజిమన్ (ఎస్‌డిఆర్) లేదా పెప్ (పిఇపి) మందులివ్వాలిస్తారని తెలిపారు. కుష్ఠు వ్యాధిగ్రస్తులకు మల్టీ డ్రగ్ ట్రీట్మెంట్(ఎండిటి)ను ఉచితంగా ఇవ్వడం ద్వారా నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు. కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పించేందుకు కరపత్రాల్ని ప్రతి ఇంటికీ పంపిణీ చేయడం, ప్రధాన కూడళ్ల వద్ద బ్యానర్లను ప్రదర్శించడం ద్వారా పెద్దఎత్తున అవగాహన కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో ప్రతినెలా 10వ తేదీన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో, లెప్రసి కాలనీల్లో డిజెబిలిటీ ప్రివెన్షన్ అండ్ మెడికల్ రిహాబిలిటేషన్ (డిపిఎంఆర్) క్యాంప్ నిర్వహిస్తారు. ఈ క్యాంపుల ద్వారా అంగవైకల్యం ఉన్నవారికి ఫిజియోథెరపీ చేస్తారు. నయంచేయడానికి వీలుపడని సమస్యని రికన్‌స్ట్రక్టివ్ సర్జరీ (ఆర్‌సిఎస్)ద్వారా సరిచేస్తారు. ఈ సర్జరీ చేసిన వారికి రూ.12వేలు ప్రభుత్వం అందజేస్తోంది. చికిత్స సమయంలో రూ.6వేలు, ఫస్ట్ ఫాలోఅప్, సెకండ్ ఫాలోఅప్‌లకు రూ.3వేలు చొప్పున ప్రభుత్వం ఇస్తుంది.

# వాయుసేనలో అవకాశాలపై నేడు అవగాహన సదస్సు


విజయవాడ, నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి: భారత వాయుసేన (ఇండియన్ ఎయిర్ ఫోర్స్)లో ఉద్యోగ అవకాశాలపై శుక్రవారం విజయవాడ లయోలా కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ చెప్పారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని ఏపీఎస్ రెడ్డి కాన్ఫరెన్స్ హాల్ లో భారత వాయుసేన అధికారి వింగ్ కమాండర్ షేక్ యాకూబ్ అలీతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ... ఇంటర్, తత్సమాన విద్యార్హతలు (పాలిటెక్నిక్, ఐటిఐ) గల విద్యార్థిని, విద్యార్థులు "అగ్నివీర్ వాయు"గా భారత వాయుసేనలో చేరవచ్చని చెప్పారు. 17 సంవత్సరాల దాటిన దగ్గర నుంచి ఇరవై ఒక్క సంవత్సరాల వయసుగల యువతీ, యువకులు దీనికి అర్హులన్నారు. చిన్న వయసులోనే దేశానికి సేవచేసే అవకాశం లభిస్తుందని, దీనిని యువత అందిపుచ్చుకోవాలని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ చెప్పారు.

సమావేశంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల భర్తీ అధికారి, సికింద్రాబాద్ 12 ఎయిర్‌మెన్ సెలక్షన్ సెంటర్ కమాండింగ్ ఆఫీసర్ వింగ్ కమాండర్ షేక్ యాకూబ్ అలీ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని కరీంనగర్, పెద్దపల్లి, గుంటూరు, పల్నాడు జిల్లాలలో "అగ్నివీర్ వాయు" పై అవగాహన సదస్సులు నిర్వహించినట్లు చెప్పారు. ఇంటర్, తత్సమాన కోర్సుల్లో కనీసం 50 మార్కులతో పాటు, ఇంగ్లీష్ సబ్జెక్టులో 50 శాతం మార్కులు పొందిన విద్యార్థిని, విద్యార్థులు "అగ్నివీర్ వాయు"కు అర్హులన్నారు. యువత, తల్లిదండ్రులు ఈ అవగాహన సదస్సుకు హాజరు కావాలని కోరారు. శనివారం తిరువూరు డివిజన్లో మరో అవగాహన సదస్సు నిర్వహిస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సొచర్‌ను కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశకు షేక్ యాకూబ్ అలీ


# ప్రజా విశ్వాసానికి సంరక్షకులుగా పనిచేద్దాం

## ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ ఎస్.శాంతిప్రియ



విజయవాడ, నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి: ఆధునిక సాంకేతికతతో వినూత్న ఆడిట్ పద్ధతులను అవలంబిస్తూ భవిష్యత్‌కు బాటలు వేసేలా మానవవనరులను తీర్చిదిద్దుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏ అండ్ ఈ) ఎస్.శాంతి ప్రియ తెలిపారు. గురువారం స్థానిక స్టాలిన్ బిల్డింగ్ 8వ అంతస్తులోని మల్టీపర్పస్ హాల్‌లో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏఅండ్ఈ) ఎస్.శాంతిప్రియ చేతుల మీదుగా 5వ ఆడిట్ దివస్ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏఅండ్ఈ) ఎస్.శాంతిప్రియ మాట్లాడుతూ అధునాతన సాంకేతికతలైన ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ వంటి సేవలను పరిపాలనలో వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా విశ్వాసానికి సంరక్షకులుగా ప్రజా వనరులను సక్రమంగా వినియోగిస్తూ పనిచేయాలన్నారు. సమాజంలో సమున్నత మార్పులకు నాయకత్వం వహించడం, విలువలు పునరుద్ఘాటించడం, విశ్వాసం, ఆవిష్కరణ, సుస్థిరత, జవాబుదారీతనం లక్ష్యంగా పనిచేయాలన్నారు. జ్యోతి ప్రజ్వలనతో వేడుకలు ప్రారంభించిన తర్వాత పరిపాలన, పారదర్శకత, జవాబుదారీతనంలో కాగ్ (కంప్ట్రోలర్ అండ్ ఆడిట్ జనరల్) పాత్ర ను, చేస్తున్న కృషిని వివరించారు. కాగ్ నిర్దేశించిన లక్ష్యాలను సమర్థవంతంగా సాధించాలని ఉద్యోగులకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ (ఏఎంజీ3) సుష్మా, సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్) ఆర్.శ్యామ్, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ (అడ్మిన్) వి.లలిత్ కుమార్, సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ కుశాల్, నాబార్డ్ జీఎం మహేష్ సింగ్, ఆర్బీఐ డీజీఎం అనంతీ, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్స్ విజయవాడ డైరెక్టర్ రమేష్ కొండా, కేంద్ర ప్రభుత్వానికి చెందిన వివిధ

# కల్పవృక్ష వాహనంపై పద్మావతి అమ్మవారు మురళీకృష్ణ అలంకారంలో తేజస్వరూపిణి




తిరుచానూరు, నవంబరు 20 ప్రభాతవార్త: తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు గురువారం ఉదయం మురళీకృష్ణ అలంకారంలో తేజోమయి అయిన పద్మావతి అమ్మవారు కల్పవృక్ష వాహనంపై భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని సుప్రభాతంతో మేలుకొలుపు సహస్రనామార్చన నిత్య అర్చన నిర్వహించారు. తర్వాత అమ్మవారి ఉత్సవర్లను వాహన మండపంకు వేంచేపు చేసి మురళీకృష్ణ అలంకారంలో కల్పవృక్ష వాహనంపై కొలువు దీర్చారు. అనంతరం తిరుమాడ వీధులలో భజనలు కోలాటాల నడుమ తేజోమయి భక్తులను అనుగ్రహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు కర్పూర నీరాజనాలతో అమ్మవారి కృప కటాక్షాలకు పాత్రులైనారు. ఈ కార్యక్రమంలో వాహనసేవలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, యుఓ అనిల్ కుమార్ సింగల్, జేఈఓ వీరబ్రహ్మం సివిఎస్వో కే.వి.మురళీకృష్ణ, ఆలయ డెప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఆలయ అర్చకులు బాబుస్వామి, సూపరింటెండెంట్ రమేష్, ప్రసాద్, ఏవీఎస్ఓ రాధాకృష్ణమూర్తి, ఆర్జిత ఇన్‌స్పెక్టర్ చలపతి, వాహనం ఇన్‌స్పెక్టర్ సుభాస్కర్, ప్రసాదం ఇన్‌స్పెక్టర్ సుబ్బరాయుడు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జగన్.. జైలుకెళ్లడం ఖాయం

## పెయిడ్ ఆర్టిస్టులతో కోర్టులను మభ్యపెట్టలేరు

### మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



అనంతపురం, నవంబరు 20 ప్రభాతవార్త బ్యూరో: అక్ర మాస్తుల కేసుల్లో వైకాపా అధ్యక్షుడు జగన్ జైలుకు వెళ్లడం ఖాయమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఆరేళ్ల అనంతరం తప్పని పరిస్థితుల్లో విచారణ నిమిత్తం కోర్టుకు వెళ్తూ కూడా నిసిగ్గుగా బలప్రదర్శనకు దిగడం జగన్ రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. తాను కోర్టుకు హాజరైతే సమస్యలు ఎదురవుతాయని కోర్టులను నమ్మబలికే ప్రయత్నంలో భాగంగానే హైదరాబాదులో గురువారం నానా హంగామా సృష్టించారని ఓ ప్రకటన లో మంత్రి సత్యకుమార్ ధ్వజమెత్తారు. ముందస్తు పకడ్బందీ ప్రణాళికతో ప్రజాబలం ఉందని చెప్పుకోవడానికి పెయిడ్ ఆర్టిస్టులతో ర్యాలీ నిర్వహించి హైదరాబాద్ వాసులను నానా ఇబ్బందులకు గురిచేశారని మండిపడ్డారు. విచారణలో భాగంగా కోర్టులకు హాజరయ్యే వారు వినయంగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. కానీ జగన్ రెడ్డిలో ఎటువంటి పశ్చాతాపం కనిపించడంలేదని తెలిపారు. సీఎంగా తండ్రి ఉండడాన్ని అడ్డం పెట్టుకుని వేల కోట్ల రూపాయలతో అక్రమ ఆస్తులు అర్జించిన జగన్ కోర్టు కేసుల నుంచి తప్పించుకుని ఎంతోకాలం బయట తిరగలేరని పేర్కొన్నారు.

21-11P g7exHMNWJQE 11_21-11P g7exHMNWJQE.qxd 20/Nov/25 11:41 PM Page 1



# వైభవోపేతంగా సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలు



**జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్**

శ్రీసత్యసాయి జిల్లా, నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి: భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి వేడుకలు వైభవోపేతంగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో బాబా శతజయంతి వేడుకలు చారిత్రాత్మకంగా, భక్తులు ఎలాంటి ఇబ్బందులను అద్వితీయంగా జరుగున్నాయన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రులు కింజరపు రామ్మోహన్ నాయుడు, కిషన్ రెడ్డి, గడ్కరీ, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, అనగాని సత్యప్రసాద్, పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్, సవితమ్మ, బీసీ జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేష్, ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు సచిన్ టెండూల్కర్, ప్రముఖ సినీ నటి ఐశ్వరరాయ్ బచ్చన్, ఎన్‌హెచ్‌ఆర్‌సి అధ్యక్షులు రామ సుబ్రహ్మణ్యన్, మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి.రమణ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తదితరులు పాల్గొనడం జరిగిందనా న్నరు. ఇప్పటివరకు పుట్టపర్తి పుణ్యక్షేత్రానికి 4,24,153 మంది భక్తులు విచ్చేశారని, ఇందులో చాలా మంది సాయి100 యాప్ ద్వారా తమ సందర్శన వివరాలను నమోదు చేసుకున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా భక్తుల సౌకర్యార్థం పలు రైల్వే స్టేషన్ల నుండి పుట్టపర్తికి 261 ప్రత్యేక బస్సులను ఉచితంగా నడపగా, ఇప్పటి వరకు 14272 మంది యాత్రికులు రవాణాసేవలు వినియోగించుకున్నారన్నారు. అదనంగా 4606 మంది యాత్రికులు ఉచిత షటిల్ బస్సు సర్వీసుల ద్వారా పుట్టపర్తికి చేరుకున్నారని, 230 మంది వివిఐపిలకు వాహనాలు, మినీబస్సులు ఏర్పాటు చేశామన్నారు. యాత్రికుల సౌకర్యార్థం తాత్కాలిక బస ఏర్పాట్ల భాగంగా వెస్ట్ గేటు, ఎనుములపల్లి, ప్రశాంతి నిలయం లో 1,92,151 మందికి బస ఏర్పాటు చేశామని, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాలలో 25 దాకా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి 8011 మంది ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నట్లు తెలిపారు. ప్రతిరోజు 95 మంది మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల ద్వారా వివిధ ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులను చేశామని, ట్యాంకర్లద్వారా 42 కేంద్రాలలో త్రాగునీటి సరఫరా, పురుషులకు, మహిళలకు వేరువేరుగా 150 చొప్పున తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటి వరకు 356683 మంది భక్తులకు ఉచితంగా అన్నదానం చేశామన్నారు. 5500 మంది పోలీస్ సిబ్బందితో భద్రత ఏర్పాట్లు చేశామని, అత్యవసర సమయాల్లో సేవలందించే విధంగా 18 దాకా గుర్తించిన ప్రదేశాలలో అగ్నిమాపక సేవలను అందించడంజరుగుతుందన్నారు. అత్యవసర వైద్య సేవల కోసం 25 సపోర్ట్ 108 అంబులెన్స్ వాహనాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. అదనంగా రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పిహెచ్‌సిలు) వంటి 13 ప్రదేశాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అక్కడ అవసరమైన ఔషధాలు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచామన్నారు.. ఇప్పటివరకు కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా వివిధ సమస్యలపై స్పందించి 40 దాకా సమస్యలను పరిష్కరించడంతో పాటు సాయి 100 యాప్ ద్వారా 23 ఫిర్యాదులను స్వీకరించి వాటిపై తక్షణ పరిష్కార చర్యలు తీసుకొని పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే శిల్పారామం వద్ద సెర్ఫ్ ద్వారా హస్తకళల శిబిరాలు, ప్రతిరోజు సాయంత్రం సమయంలో వివిధ సాంస్కృత కార్యక్రమాలు, చిత్రావతి నదిలో తెప్పోత్సవం, లేజర్ షో ద్వారా సందర్శకులు ఆకట్టుకునే విధంగా ప్రదర్శనలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.



## కేంద్రమంత్రి గడ్కరీకి పోటాపోటీగా వినతులు

అనంతపురం, నవంబరు 20 ప్రభాతవార్త బ్యూరో: దేశ ప్రధాని నరేంద్ర మోది పుట్టపర్తి పర్యటన ముగిసిన మరుసటిరోజే శ్రీ సత్యసాయి కేంద్రం అయిన పుట్టపర్తికి కేంద్ర రోడ్లు, రవాణా జాతీయ హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గురువారం రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని మంత్రులు, శాసనసభ్యులు, ఇతర టిడిపి నేతలతో పాటు బిజెపి నేతలు కూడా నితిన్ గడ్కరిని కలిశారు.. ఈ సందర్భంగా పోటాపోటీగా ప్రజా ప్రతినిధులు తమ తమ నియోజక వర్గాల్లో రోడ్ల గురించి వినతి పత్రాలు సమర్పించుకొని తమ ప్రాంతము లో రహదారు నిర్మాణానికి నిధులు ఇవ్వాలని విన్నవించుకోవడం విశేషం. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర మంత్రులు సత్య కుమార్ యాదవ్, బీసీ జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేష్, సవిత, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, పరిటాల సునీత, ఎమ్మెస్ రాజు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి, బిజెపి నాయకుడు సందింటి శ్రీనివాసులు తదితరులున్నారు. తరువాత కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రశాంతి నిలయానికి చేరుకొని సాయికుల్వంత హాల్లో శ్రీ సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. ఈ సందర్శనలో రాష్ట్ర మంత్రులు, వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, బీజేపీ నాయకులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో భగవాన్ సత్యసాయి బాబా మహా సమాధిని సందర్శించిన తర్వాత శ్రీ సత్యసాయి జిల్లాలో జాతీయ రహదారుల గురించి కేంద్ర మంత్రి గడ్కరి సంబంధిత అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలతో చర్చించారు. ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారి పనుల పురోగతి, ప్రతిపాదిత ప్రాజెక్టులు, జిల్లాలో కొత్తగా గుర్తించిన కనెక్టివిటీ అవసరాలు, రహదారి విస్తరణ, భద్రతా చర్యల బలోపేతం, భవిష్యత్ రహదారి అభివృద్ధి ప్రణాళికలపై పూర్తి వివరాలు అందించారూ. సత్యసాయి జిల్లాలో రోడ్ల నాణ్యత, కనెక్టివిటీ, హైవే సదుపాయాల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేసారు.

## 23న ప్రభుత్వ విప్ దివ్య రాక

పుట్టపర్తి, నవంబరు 20 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, తుని నియోజకవర్గ ఎమ్మెల్యే యనమల దివ్య ఈ నెల 23న భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలలో పాల్గొనేందుకు పుట్టపర్తి రానున్నట్లు అధికార వర్గాలు తెలియజేశాయి. ఆమె ఈ నెల 22న రాత్రి 09:05 గంటలకు హైదరాబాద్‌లోని కాచిగూడ నుండి యలహంక ఎక్స్‌ప్రెస్ రైలు నందు బయలు దేరి 23వ తేదిన ఉదయం 06:40 గంటలకు శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ చేరుకుంటారన్నారు. అక్కడి నుండి రోడ్డు మార్గం గుండా ప్రశాంతి నిలయంలోని శాంతిభవన్ అతిథిగృహంనకు ఉదయం 07:00 గంటలకు చేరుకొని ఉదయం 08:30 గంటల వరకు విశ్రాంతి తీసుకుంటారన్నారు. అనంతరం 08:35 గంటలకు భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకొని జయంతి వేడుకల్లో పాల్గొంటారని, ఉదయం 10:00 గంటలకు తిరిగి శాంతి భవన్ అతిథి గృహంనకు చేరుకొని విశ్రాంతి తీసకోవడం జరుగుతుందన్నారు. సాయంత్రం 06:00 గంటలకు ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్‌కు బయలుదేరి, 06:27 గంటలకు కాచిగూడ ఎక్స్‌ప్రెస్ రైలులో తిరుగు ప్రయాణం కానున్నట్లు అధికారులు తెలియజేశారు.

# ఆదివాసి దండు కన్నీటి మధ్య హిడ్మా, రాజె అంత్యక్రియలు



- అడుగడుగునా భద్రతా బలగాల ఆంక్షలు
- ప్రధాన రహదారులపై చెక్‌పోస్టులు
- 30యేళ్ల తర్వాత శవమై వచ్చిన కొడుకుని చూసి రోదించిన తల్లి
- ఆదివాసీల సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహణ

చర్ల, నవంబరు 20 ప్రభాతవార్త: మావోయిస్టు ఉద్యమ శిఖరం ఆదివాసిల ముద్దుబిడ్డ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మోస్టు వాటెండ్ నేత మడివి హిడ్మా (సంతోష్), భార్య రాజే (రాజక్క)తోపాటు మరో ఆరుగురు సభ్యులు మంగళవారం మారేడుమిల్లి అటవి ప్రాంతంలో మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన విషయం తెలిసిందే. రంపచోడవరం ప్రభుత్వ వైద్యశాలలో మృతదేహాలకు పొస్టుమార్టం నిర్వహించిన అనంతరం రాత్రి 11 గంటలకు కుటుంబ సభ్యులకు అప్పగించారు. హిడ్మా మృతదేహం స్వగ్రామం అయిన పువ్వర్తి గురువారం ఉదయానికి చేరుకుంది. హిడ్మా మృతదేహం స్వగ్రానికి వచ్చిందని తెలుసుకున్న బంధుమిత్రులు, సమీప గ్రామాల ఆదివాసీలు పెద్ద ఎత్తున పువ్వర్తికి చేరుకొని హిడ్మా, రాజే (బార్య భర్తల) మృతదేహాలను చూసి బోరున విలపించారు. ఉద్యమ బాట పట్టి 30 ఏళ్ల తర్వాత శవమై ఇంటికి తిరిగివచ్చిన కొడుకు మృతదేహన్ని చూసి ఆ ముసలి తల్లి బోరున విలపిస్తున్న తీరుతో అందరూ కన్నీటి పర్యంతమయ్యారు. ఇంటికి రా కొడుకా కలిసి బ్రతుకు దాం అంటే ఇలా శవమై తిరిగి వస్తావా అని ఆదివాసి భాషలో పిలపిస్తుండటం చూసిన బంధువులు మరింత రోధనకు గురయ్యారు. పుర్వర్తిలో ఉన్న ఏడు గుంపుల ప్రజలు చిన్ననాటి సహచరుల కుటుంబ సభ్యుల ఆర్తనాదాల మధ్య హిడ్మా, రాజే మృతదేహాలకు ఆదివాసీల సాంప్రదాయ ప్రకారం అంత్యక్రియలు లాంఛనంగా పూర్తిచేసారు.

### అడుగడునా ఆంక్షలు

హిడ్మాను కడసారి చూసేందుకు బయలుదేరిన ఆదివాసీలకు అడుగడుగునా భద్రతా బలగాలు ఆంక్షలు విధించారు. పువ్వర్తి గ్రామానికి వెళ్లే రహదాలను దిగ్బంధనం చేసి అటుగా ఎవ్వరినీ వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. హిడ్మాను చూసేందుకు అధిక సంఖ్యలో ప్రజలు వస్తే భద్రతకు విఘాగం కలుగుతుందని బావించిన పొలీస్ ఉన్నతాధికారుల అనుమతి నిరాకరించారు. మీడియాను సైతం అక్కడకు పంపేందుకు నిరాకరించారు. ముందస్తుగా వెళ్లిన వారికి అడ్డంకులు లేకున్నా తర్వాత ఎవ్వరినీ అనుమతించలేదు. భద్రతా కారణాల రిత్యా దండకారణ్యంలో ఉన్న సెల్ సిగ్నల్స్‌ను ముందస్తుగానే నిలిపివేసారు. ఎవ్వరి సెల్‌ఫోన్స్ పనిచేయకుండా జామర్లు ఏర్పాటు చేసినట్లు తెలిసింది.

### అస్తమించిన ఎర్ర సూరీడు

పచ్చని అడవిలో ఆకాశం ఎత్తుకు ఎదిగిన నిండైన చెట్ల మద్యలో అక్కడ వెసిన చిన్న



గుడిసెలు. ఆ గుడారాలు లాంటి గుడిసెల్లో అభంశుభం తెలియని ఆదివాసీలు కలుషితం లేని వాతావరణంలో నిహిస్తున్న మురియా ఆదివాసీ జాతికి చెందిన మడివి హిడ్మా మాంజుకి సరిగ్గా 43ఏళ్ల క్రితం జన్మించాడు. మడివి దేవా అలియాస్ (హిడ్మా) సంతోష్ చిన్నతనం నుండి చలాకీతనంగా ఉంటు అందరితో కలుపుగోలుగా తిరిగిన యువకుడు ఏడవ తరగతి చదివే సమయంలో సెలవులకు అప్పుడప్పుడూ ఇంటికి వచ్చిన క్రమంలో గ్రామంలోకి వచ్చే నక్సల్స్ పాటలకు డాన్స్‌లకు ఆకర్షితడై అతి పిన్నవయస్సులోనే ఉద్యమ బాట పట్టాడు. తెలివైన వ్యక్తి కావడంతో ఉద్యమంలో ఉంటూ హిందీ, ఇంగ్లీస్ భాషలపై పట్టు సాధించడంతోపాటు ఆయుధాల తయారీలోను తర్ఫదు పొందాడు. మావో ఉద్యమంలో అతి ముఖ్యమైన పిఎల్‌జిఏ 1వ బెటాలియన్‌కి చీఫ్‌గా వ్యవహరించి ఎన్నో ఎన్‌కౌంటర్లలో భద్రతా బలగాలను హతమర్చి సంచలనం కలిగించాడు. అతి చిన్న వయస్సులోనూ మావోయిస్టు కేంద్ర కమిటి స్థాయికి ఎదిగి ఆదివాసీ జాతి వేగుచుక్కగా వెలుగొందాడు. 30 ఏండ్ల ఉద్యమ ప్రస్థానంలో ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొన్నాడు. ఎన్నో సార్లు వాండెట్‌గా మారి ఆపరేషన్ కగార్‌ను సమర్థవంతంగా ఎదుర్కొని కేంద్ర నిఘా వర్గాల కన్నుగప్పి దండకారణ్యంలో కలియ తిరిగిన ఎర్ర సూర్యుడు కొన్నాళ్ల భద్రంగా ఉందామని ఇన్నాళ్లు కడుపున పెట్టుకొని కంటికి రెప్పలా కాపాడిన దండకారణ్యాన్ని వీడిన కొద్దిరోజులకే ఆంధ్ర- ఒడిశా బోర్డర్ (ఏవోబి)లో మారేడుమిల్లి టైగర్ జోన్ అటవి ప్రాంతంలో ఎదురుకాల్పుల్లో మడివి హిడ్మా ప్రాణాలు కోల్పోయాడు.

## సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో భాగస్వామిని కావడం పూర్వ జన్మ సుకృతం: మంత్రి కందుల దుర్గేష్



పుట్టపర్తి, నవంబరు 20 ప్రభాతవార్త: పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించే క్రతువులో మంత్రి కందుల దుర్గేష్ భాగస్వామి అయ్యారు. ఏపీ ప్రభుత్వం సత్యసాయి శత జయంతి ఉత్సవాల పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన కమిటీలో మంత్రి కందుల దుర్గేష్ సభ్యుడు కావడంతో పరిశీలన బాధ్యతలు చేపట్టి భక్తులకు అందుతున్న ఏర్పాట్లను సహచర మంత్రులతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా 23వ తేదీ వరకు పుట్టపర్తిలోనే ఉండి భక్తులకు అందుతున్న సౌకర్యాలను పర్యవేక్షించనున్నారు. మానవాళిలో అధ్యాత్మికత, శాంతి, సమాజసేను పెంపొందించేందుకు శ్రీ సత్యసాయి చేసిన ప్రయత్నాలను భావితరాలకు అందించే కార్యక్రమంలో పాలు పంచుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్‌కు శాంతి భవన్‌లో సహచర మంత్రులు ఎస్.సవిత, బీసీ జనార్థన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్‌లు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పరిటాల సునీత, స్థానిక ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం మంత్రులంతా కలిసి సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలకు పుట్టపర్తికి విచ్చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఎయిర్ పోర్ట్ లో ఘన స్వాగతం పలికారు. అనంతరం దగ్గరుండి వేడుకల ప్రత్యేకతను వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మంత్రి కందుల దుర్గేష్ ను ఆప్యాయంగా పలకరించి సంభాషించుకున్నారు. అదే విధంగా పుట్టపర్తి నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మంత్రి దుర్గేష్‌ను కోరి వినతి పత్రం అందించారు. దారిలో వెళుతుండగా పెదపల్లి గ్రామంలో అయ్యప్ప భక్తులు మంత్రి దుర్గేష్‌ను కలిసి ఘనంగా సత్కరించారు.

## వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయిని ఆదర్శంగా తీసుకోవాలి



నంద్యాల, నవంబరు 20 ప్రభాతవార్త: ప్రతి విద్యార్థిని వీరనారి ఝాన్సీ లక్ష్మీ బాయ్‌ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు. ఆంధ్ర విద్యార్థి సంఘం (ఎవిఎస్) ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలంలో శ్రీ రాజ రాజేశ్వరి స్కూల్లో వీరనారి ఝాన్సీ లక్ష్మీ బాయి జయంతి నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఇంటి నుండి దేశం వరకు అభివృద్ధి చెందాలన్నా క్రమశిక్షణతో ఉండాలని, అది ఒక మహిళ వలన సాధ్యం అవుతుందని, వీరనారి పరాక్రవంతురాలైన ఝాన్సీ లక్ష్మీ బాయి జయంతిని జరుపుకోవడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో గడివేముల రాజరాజేశ్వరి స్కూల్ కరెస్పాండంట్ రామేశ్వరరావు, ఆంధ్ర విద్యార్థి సంఘం స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తురకా ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమ్మరి నాగరాజు, అపుస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు సుధాకర్, అపుస్మా జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి, అనురాధ, ఎవిఎస్ పాణ్యం నియోజకవర్గం కన్వీనర్ నాగ శంకర్, నగర కార్యదర్శి సుమంత్, నంద్యాల నియోజకవర్గం కన్వీనర్ హేమంత్, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు. దేశభక్తి ఉట్టి పడేలా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన విద్యార్థినులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి బహుమతులు అందించారు.

## అన్నదాతకు కొండంత అండగా చంద్రన్న

**ప్రభుత్వ సలహాదారు, శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్**

విజయవాడ, నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి: అన్నదాత సుఖీభవ రెండోసారి నిధులు విడుదల చేసి రైతులకు భరోసానిచ్చారని శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ పేర్కొన్నారు. అన్నదాతకు కొండంత అండగా చంద్రన్న ఉన్నాడని అభివర్ణించారు. గురువారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని జగన్‌రెడ్డి ఎంత దారుణంగా నట్టేట ముంచేశారో గణాంకాలతో వివరించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులున్నా, రైతు కష్టం విలువ తెలిసి జగన్ రెడ్డి పెట్టిన రూ.1,674.47 కోట్ల బకాయిలనూ వెంటనే చెల్లించి రైతుకు భరోసా ఇచ్చారని పేర్కొన్నారు. అంతేగాదు రూ.4 వేల కోట్లతో ధరల స్థిరీకరణ ఏర్పాటు చేసి రైతులకు భరోసా కల్పించిందన్నారు. రైతును దగా చేసిన జగన్‌రెడ్డి పాలనకు ప్రజలు చరమగీతం పాడారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం రైతన్న కళ్లల్లో నిజమైన ఆనందం చూసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తోందని షరీఫ్ పేర్కొన్నారు.



## దుర్గమ్మ ఆలయ నూతన మాస్టర్‌ప్లాన్‌పై ఎంపి కేశినేని సమీక్ష

**దుర్గమ్మ ఆలయంలో కార్తీమాసోత్సవాల పూర్ణాహుతి**

ఇంద్రకీలాద్రి, నవంబరు 19 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయం అభివృద్ధికి రూపొందించిన మాస్టర్‌ప్లాన్‌పై ఎంపి కేశినేని శివనాథ్ గురువారం ఆలయంలో సమీక్ష నిర్వహించారు. పశ్చిమ ఏసిపి దుర్గారావు, సిఐ గురుప్రసాద్ లు భద్రతా పరమైన అంశాలపై సూచనలందించారు. ఈ సందర్భంగా ఎంపి, ఎమ్మెల్యే, అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. దుర్గమ్మవారి ఆలయంలో నూతనంగా నిర్మించిన యాగశాలను గురువారం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇఓ భక్తులకందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఘాట్‌రోడ్డు మరమత్తు చేయాలని, యాగశాలలో ఎగ్జాస్ట్‌ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని భక్తబృందం ఆయనను కోరారు. రాబోయే రోజుల్లో మరమత్తులు చేయిస్తామని, త్వరలో ఎగ్జాస్ట్ ఫ్యాన్లు ఏర్పాటు చేయిస్తామని చైర్మన్ తెలిపారు. నూతన యాగశాల రు.5.50 కోట్లతో నిర్మాణం చేయించిన దాత సంగ నరసింహారావును ఇఓ, చైర్మన్లు అభినందించారు. ఈ సందర్భంగా ఇఓ మాట్లాడుతూ నిత్య హోమాలు, ప్రత్యేక పూర్ణాహుతి, చండీహోమాలు, నిత్య కైంకర్యాలు, దసరా ఉత్సవాల్లో జరిగే పలు పూజలు, నిర్వహిస్తామన్నారు.

### జగన్మోహినిగా శ్రీ అమ్మవారు



పాత శివాలయంలో వేంచేసి యున్న శ్రీ భ్రమరాంబ అమ్మ వారు జగన్మోహినిగా భక్తు లను అనుగ్రహించారు. కార్తీక మాస నక్త ఉత్సవాల్లో భాగంగా గురు వారం చివరిరోజు శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు మహా న్యాస పూర్వక ఏకాదశ రుద్రా భిషేకం, చండీ సప్తశతి హోమం, రుద్ర హోమం, మహా లింగార్చన, విశేష అలంకారాలు, కార్తీకమాస నక్తదీక్షకు పూర్ణా హుతిని మురళీ ధరన్ నంబూద్రి, రాచకొండ నాగజారు శర్మ, కొత్తపల్లి సాయికృష్ణ శర్మ తదితర పండితులు నిర్వహించారు. ఇఓ నటరాజన్ షణ్ముగం, చైర్మన్ మధు, తదితరులు పాల్గొన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న కార్తీక మాసోత్సవాలకు గురువారం పూర్ణాహుతి నిర్వహించారు. ఇఓ, చైర్మన్, పాలకమండలి పాల్గొన్నారు.



దుర్గమ్మవారి ఆలయంలో గురువారం కార్తీకమాస పూజలు వేదోక్తంగా నిర్వహించారు. బిల్వార్చన వేదోక్తంగా చేశారు. ఇఓ, చైర్మన్లు కార్యక్రమంలో పాల్గొనగా వేదపండితులు అర్చనలు చేశారు. చతుర్వేద స్వస్తి, పంచహారతులు, మహానివేదనలు గావించారు. సహస్ర దీపకాంతులతో శ్రీ స్వామి అమ్మవారు భక్తులను ఊంజల్ సేవలందుకుని అనుగ్రహించారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా సహస్ర లింగార్చన సేవలో పాల్గొనాలని భక్తులకు ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు తెలిపారు. అర్చకస్వాములు వేదమంత్ర పఠనాలతో శ్రీ స్వామివారికి సేవలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. సాయంసంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లు ఊంజల్‌పై భక్తుల సేవలందుకుని అనుగ్రహించారు. ఈ సందర్భంగా చతుర్వేద పఠనాలు పండితులు చేశారు.



దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన పళనిసామి దంపతులు రు.1,00,116ల విరాళాన్ని గురువారం అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అదికారులు దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాన్ని అందించారు.

## గోదావరి- నల్లమల సాగర్ అనుసంధానంతో వెనుకబడిన ప్రాంతాల సమ్మిళిత అభివృద్ధి



సచివాలయం, నవంబరు 20 ప్రభాతవార్త: ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాల్లో సురక్షిత తాగునీరు సరఫరా ద్వారా ప్రజల ఆరోగ్యరక్షణ, నల్లమల సాగర్ అనుసంధానంతో జరుగు తుందని 20సూత్రాల అమలు చైర్మన్ లంకా దినకర్ తెలిపారు. గురువారం సచివాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కరువు ప్రాంతాల్లో జల్ జీవన్ మిషన్ అమలుకు దీర్ఘకాలిక నీటి వనరుల లభ్యత 53.850 టిఎంసీ నీటి నిల్వ సామర్థ్యం ఉన్న వెలిగొండ ప్రాజెక్టు నల్లమల సాగర్ రిజర్వాయర్‌కి బొల్లాపల్లి రిజర్వాయర్ ద్వారా గోదావరి నదీ జలాల అనుసంధానం నిర్ణయం చారిత్రాత్మకం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఈ ప్రాంత ప్రజలు జీవితాంతం గుర్తు పెట్టుకుంటారని లంకా దినకర్ తెలిపారు.

## తెలుగు అయ్యప్ప స్వాములపై కేరళ పోలీసుల దౌర్జన్యాలను ఆపాలి

గుంటూరు, నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్ర. తెలంగాణ నుండి శబరిమల అయ్యప్ప దర్శనానికై వెళ్లే తెలుగు స్వాములను అవమానిస్తూ దౌర్జన్యపూరితంగా వ్యవహరించే కేరళ పోలీసులపై ఆ రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోనాలని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు కోరారు. శబరిమలై వెళుతున్న తెలుగు స్వాముల పట్ల చాలా అవమానకరంగా అసభ్యకరంగా దౌర్జన్యపూరితంగా కొందరు కేరళ పోలీసులు వ్యవహరిస్తున్నారన్నారు. భక్తుల మనోభావాలను విశ్వాసాలను గౌరవిస్తూ, వారికి అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తూ గౌరవంగా మెలగాల్సిన రక్షక భటులే భక్తులను కించపరిచేలా ప్రవర్తించడం దుర్మార్గమని కేసన శంకరరావు అన్నారు.

## ఎఎఫ్‌సి ఉమెన్స్ ఛాంపియన్స్ లీగ్‌లో..

# తూర్పు బెంగాల్ 0-2 తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** ఎఎఫ్‌సి ఉమెన్స్ ఛాంపియన్స్ లీగ్‌లో తూర్పు బెంగాల్ 0-2 తేడాతో వుహాన్ జియాంగ్డా చేతిలో ఓడిపోయింది. గురువారం చైనాలోని వుహాన్‌లో జరిగిన ఛాంపియన్స్ లీగ్ గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లో వుహాన్ జియాంగ్డా తూర్పు బెంగాల్‌ను ఓడించింది. భారత ఛాంపియన్ తూర్పు బెంగాల్‌తో జరిగిన మ్యాచ్‌లో, షువాంగ్ ఓపెన్ ప్లే, స్పాట్ నుండి ఒక్కొక్క గోల్‌తో తన క్లాస్‌ను ప్రదర్శించింది. ఛాంపియన్స్ లీగ్ విజేత మ్యాచ్ ప్రారంభం నుంచే దూకుడుగా ఆడి ఎనిమిది నిమిషాల్లోనే పురోగతి సాధించింది. భారత ఛాంపియన్ తూర్పు బెంగాల్‌తో జరిగిన మ్యాచ్‌లో, షువాంగ్ ఓపెన్ ప్లే మరియు స్పాట్ నుండి ఒక్కొక్క గోల్‌తో తన క్లాస్‌ను ప్రదర్శించింది.మహిళల ఫుట్‌బాల్ హెవీ వెయిట్‌తో తలపడే ఈస్ట్ బెంగాల్ జట్టు రక్షణాత్మక లోపంతో భారీ మూల్యం చెల్లించింది. షువాంగ్‌పై పాంథోయ్ ఆలస్యం చేయడంతో ఫార్వర్డ్ విఫలమైంది. ఆసియా క్రీడలరజతపతక విజేత, నాలుగుసార్లు చైనా మహిళా ఫుట్‌బాల్ క్రీడాకారిణి ఆఫ్‌ది ఇయర్‌గా నిలిచిన షువాంగ్ తన అనుభవాన్నంతా ఉపయోగించి, పాంథోయ్‌ను పక్కదారి పట్టించిఆధిక్యాన్ని రెట్టింపు చేసింది. ఈ విజయంతో వుహాన్ జియాంగ్డా రెండు మ్యాచ్‌ల్లో నాలుగు పాయింట్లతో గ్రూప్ దశలో అగ్రస్థానానికి చేరుకోగా, తూర్పు బెంగాల్ 2రౌండ్ల తర్వాత మూడు పాయింట్లతో 2వ స్థానంలో ఉంది.మోషల్ గర్ల్స్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోవాలంటే ఈ 23న నసాఫ్‌తో జరిగే తదుపరి మ్యాచ్‌లో కనీసం డ్రా చేసుకోవాలి.



# ముక్కోణపు వన్డేలో భారత్ ఓటమి

## అఫ్ఘానిస్థాన్ చేతిలో 97 రన్స్‌కే ఆలౌట్

**న్యూఢిల్లీ:** భారత్ అండర్-19 ముక్కోణపు వన్డే టోర్నీలో భారత్ రెండో ఓటమి చవిచూసింది. బెంగుళూరు వేదికగా గురువారం జరిగిన రెండో మ్యాచ్‌లో భారత్ 71 పరుగుల తేడాతో ఆఫ్గనిస్తాన్ చిత్తు చేసింది. కేవలం 169 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక భారత్ జట్టు చతికిలపడింది. ఆఫ్గన్ బౌలర్ల ధాటికి భారత్ 29.3 ఓవర్లలో కేవలం 97 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ యువరాజ్ ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు. యువరాజ్ 80 బంతుల్లో 8 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 60



పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతనికి మిగిలిన వారి సపోర్ట్ లభించ లేదు. ఆఫ్గన్ పేసర్ అబ్దుల్ అజీజ్ 6 వికెట్లతో టీమిండియా పతనాన్ని శాసించాడు. తన 10 ఓవర్ల కోటాలో కేవలం 38 పరుగులు మాత్రమే ఇచ్చి 6 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. అతడితో పాటు, సలీం ఖాన్, జద్రాన్ తలా రెండు వికెట్లు సాధించారు. ఇక ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్గన్ యువ జట్టు ఇండియా బౌలర్లు చెలరేగడంతో 45.2 ఓవర్లలో 168 పరుగులకు ఆలౌట్ అయింది. ఆఫ్గన్‌బ్యాటర్లలో షినోజాడా (58) టాప్ స్కోరర్‌గా నిలవగా, అజీజుల్లా మియాఖిల్ (42) ఫర్వాలేదనిపించాడు. మిగిలిన బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు.

# వన్డేల్లో నం.1 డారిల్ మిచెల్

## రోహిత్‌శర్మకు భారీ షాక్





ఆట



బౌలర్లలో నంబర్ వన్‌గా బుమ్రా

**న్యూఢిల్లీ:** టీమ్‌ఇండియా సీనియర్ ఆటగాడు రోహిత్ శర్మకు షాక్ తగిలింది. నెలరోజుల వ్యవధిలోనే అతడు ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కోల్పోయాడు. పురుషుల తాజా ర్యాంకింగ్స్ లో రోహిత్ శర్మ స్థానంలో న్యూజిలాండ్‌కు చెందిన డారిల్ మిచెల్ అగ్రస్థానంలో నిలిచాడు, భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా టెస్ట్ బౌలర్ల ర్యాంకింగ్స్‌లో మొదటి స్థానంలో కొనసాగుతున్నాడు. సిరీస్ ఓపెనర్‌లో వెస్టిండీస్‌పై మ్యాచ్ విన్నింగ్ సెంచరీ తర్వాత గాయం కారణంగా సిరీస్ నుంచి వైదొలగే ముందు, మిచెల్ 118 బంతుల్లో 119 పరుగులు చేశాడు. ఇది అతనికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సంపాదించిపెట్టింది. ఈ విజయంతో అతను ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన ఇబ్రహీం జద్రాన్, రోహిత్‌లను ఒకే రేటింగ్ పాయింట్ తేడాతో అధిగమించాడు. ఇక అంతర్జాతీయ క్రికెట్‌లో 83 ఇన్నింగ్స్‌ల తరువాత శతకాల కరువు ముగించిన పాకిస్తాన్ స్టార్ ఆటగాడు బాబర్ ఆజామ్ ఆరో స్థానానికి చేరుకున్నాడు. టీమ్‌ఇండియా స్టార్ ఆటగాళ్లు శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీలు వరుసగా నాలుగు, ఐదు స్థానాల్లో కొనసాగుతున్నారు. బౌలింగ్ పరంగా ఈడెన్ గార్డెన్స్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్టులో ఐదు వికెట్లు సహా ఆరు వికెట్లు పడగొట్టిన బుమ్రా టెస్ట్ ర్యాంకింగ్స్‌లో నం.1 బౌలర్‌గా తన స్థానాన్ని నిలుపుకున్నాడు. అతని సహచరులు కుల్దీప్ యాదవ్ మరియు రవీంద్ర జడేజా కూడా లాభాలను ఆర్జించారు, మాజీ బౌలర్లు కుల్దీప్ యాదవ్ 2స్థానాలు ఎగబాకి కెరీర్‌లో అత్యుత్తమంగా 13వ స్థానానికి చేరుకున్నారు మరియు రెండోవాడు నాలుగు స్థానాలు ఎగబాకి 15వ స్థానానికి చేరుకున్నాడు.

# పరువు కోసం బిగ్ ఫైట్

## మార్పులతో టీమిండియా.. సౌతాఫ్రికా సిరీస్ సమం లక్ష్యం

**న్యూఢిల్లీ:** భారత్, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న రెండు టెస్టుల సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో ఓటమి తర్వాత, టీమిండియా ఇప్పుడు 0-1తో వెనుకబడి ఉంది. సిరీస్‌ను సమం చేయాలంటే ఈ నెల 22 నుంచి గువహతిలో జరగనున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో భారత్ కచ్చితంగా గెలవాలి. అయితే ఈ కీలకమైన మ్యాచ్‌కు ముందు భారత జట్టులో కెప్టెన్ శుభ్‌మన్ గిల్, స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ఆడకపోవచ్చనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. గిల్‌కు మెడ గాయం



కారణంగా రెండో టెస్ట్‌కు దూరమయ్యే అవకాశం ఎక్కువగా ఉంది. ప్రస్తుతం గిల్ జట్టుతో కలిసి గువహతికి ప్రయాణించినా అతని ఆరోగ్య పరిస్థితిని బట్టి తుది నిర్ణయం తీసుకుంటారు. గిల్ ఒకవేళ అందుబాటులో లేకపోతే వికెట్ కీపర్‌బ్యాట్స్‌మెన్ రిషభ్ పంత్ జట్టుకు నాయకత్వం వహించే అవకాశం ఉంది. గిల్ స్థానంలో ఆడించేందుకు ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిని తిరిగి టీమిండియాలోకి తీసుకున్నారు. మొదట్లో ఇండియాఎ తరఫున ఆడేందుకు రిలీజ్ అయిన నితీష్, గిల్ రిప్లేస్‌మెంట్‌గా జట్టుతో తిరిగి చేరాడు. మరోవైపు చైనామెన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ కూడా రెండో టెస్ట్‌కు దూరమయ్యే అవకాశం ఉంది. మీడియా రిపోర్ట్స్ ప్రకారం.. నవంబర్ నెలాఖరులో కుల్దీప్‌కు పెళ్లి ఉండటం వలన అతను బీసీసీఐకి సెలవు కోసం అభ్యర్థన పంపినట్లు తెలుస్తోంది. కుల్దీప్ లేకపోతే భారత జట్టు స్పిన్ విభాగంపై మరింత భారం పడుతుంది. ప్రస్తుత పరిస్థితులు, జట్టు అవసరాలను దృష్టిలో ఉంచుకుని సౌతాఫ్రికాతో జరిగే రెండో టెస్ట్‌కు భారత జట్టు సంభావ్య ప్లేయింగ్ ఎలెవన్ ఈ విధంగా ఉండే అవకాశం ఉంది. ఓపెనర్లుగా కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ ఆడగా, మిడిల్ ఆర్డర్‌లో సాయి సుదర్శన్, ధ్రువ్ జురెల్, రిషభ్ పంత్ (కెప్టెన్ వికెట్ కీపర్) ఉంటారు. ఆల్‌రౌండర్లుగా నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ ఉండగా, పేస్ బౌలర్లుగా మహమ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌కు నాయకత్వం వహిస్తారు. ఈ బలంగా ఉన్న ప్లేయింగ్ ఎలెవన్ ద్వారా భారత జట్టు సిరీస్‌ను 11తో సమం చేయాలని గట్టి ప్రయత్నం చేయనుంది.

# ఆస్ట్రేలియన్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్స్‌కు ఆయుష్

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో భారత షట్లర్ ఆయుష్ శెట్టి ఆ16లో కోడై నరోకాను ఓడించాడు. ఇదే సమయంలో సాత్విక్-చిరాగ్ జోడీ కూడా వరుస గేమ్‌ల విజయంతో పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లారు. గురువారం సిడ్నీలో జరిగిన ఈ టోర్నీలో నాల్గవ సీడ్ కోడై నరోకాను ఓడించి ఆయుష్ క్వార్టర్ ఫైనల్స్‌లో తన స్థానాన్ని నిర్ధారించుకున్నాడు. 20 ఏళ్ల అతను ప్రపంచ 9వ ర్యాంక్ జపనీస్ షట్లర్‌పై 21-17, 21-16 తేడాతో వరుస గేమ్‌లలో విజయం సాధించాడు. వరల్డ్ టూర్‌లో ఈ సంవత్సరంలో అతడు 6వ క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాడు. గత వారం జరిగిన కుమామోటో మాస్టర్స్‌లో కోడై చేతిలో ఓటమికి ఈసారి ప్రతీకారం తీర్చుకున్నట్లయింది. అలాగే క్వార్టర్ ఫైనల్‌కు చేరిన సాత్విక్-చిరాగ్ జోడీ పురుషుల డబుల్స్‌లో అగ్రశ్రేణి భారత జంట సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి-చిరాగ్ శెట్టి కూడా వరుసగా రెండో గేమ్ విజయంతో క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. 31 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో వారు 21-18, 21-11 తేడాతో చైనీస్ తైపీకి చెందిన చింగ్ హెంగ్ సు-గువాన్ సన్ వు జంటపై విజయం సాధించారు. తొలి ఆట ప్రారంభంలో భారత ద్వయం చాలా ఇబ్బందుల్లో పడి 915తో 6 పాయింట్ల వెనుకబడి ఉంది. కానీ తదుపరి పుంజుకుని ఐదు పాయింట్లు గెలుపొంది ఆటను ముగించారు. రెండవ గేమ్‌లో ఆట వేగాన్ని పెంచి ఆధిక్యంతో మ్యాచ్‌ను గెలిచారు.



వాణిజ్యం

# రూ.46.32 లక్షలకోట్లకు పెరిగిన భారత్ టాప్‌బ్రాండ్స్!

**న్యూఢిల్లీ, నవంబరు 20:** భారతదేశంలోని టాప్100 బ్రాండ్ల సత్తా మరోసారి నిరూపితమైంది. ఈ ఏడాది వాటి మొత్తం విలువ 52,350 కోట్ల డాలర్లు అంటే సుమారు రూ.46.32 లక్షల కోట్లకు చేరినట్లు లండన్‌కు చెందిన ప్రముఖ మార్కెట్ రీసెర్చ్ సంస్థ కాంటార్ వెల్లడించింది. ఈ మొత్తం విలువ భారత జిడిపిలో దాదాపు 13 శాతానికి సమానమని 'కాంటార్ బ్రాండ్స్ రిపోర్ట్ 2025'లో పేర్కొంది. గతేడాదితో పోలిస్తే ఈ బ్రాండ్ల మొత్తం విలువ 6 శాతం పెరిగింది.





నివేదిక ప్రకారం ప్రైవేట్ రంగ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మరోసారి దేశంలోనే అత్యంత విలువైన బ్రాండ్‌గా అగ్రస్థానంలో నిలిచింది. ఈ బ్యాంక్ బ్రాండ్ విలువ 18 శాతం వృద్ధితో దాదాపు 4,500 కోట్ల డాలర్లకు అంటే రూ.3.98 లక్షల కోట్లకు చేరుకుంది. 2014లో ఈ రిపోర్టు ప్రారంభమైనప్పటి నుంచి చూస్తే హెచ్‌డీఎఫ్‌సీ బ్రాండ్ విలువ నాలుగింతలకు పైగా పెరగడం గమనార్హం. ఈ జాబితాలో దేశంలోనే అతిపెద్ద ఐటీ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) 4,420 కోట్ల డాలర్లు మన కరెన్సీలో రూ.3.91 లక్షల కోట్ల విలువతో రెండో స్థానంలో నిలిచింది. టెలికాం దిగ్గజం ఎయిర్‌టెల్ 4,110 కోట్ల డాలర్లు అంటే రూ.3.64 లక్షల కోట్ల విలువతో మూడో స్థానాన్ని దక్కించుకుంది. ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ ఐదో స్థానంలో, ఐసిఐసిఐ బ్యాంక్ ఆరో స్థానంలో ఉన్నాయి. బ్రాండ్ విలువ పరంగా అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న కంపెనీగా ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో వరుసగా రెండో ఏడాదికూడా అగ్రస్థానంలో నిలిచింది. గతేడాది కాలంలో జొమాటో బ్రాండ్ విలువ ఏకంగా 69 శాతం పెరిగింది. ఈసారి జాబితాలో అల్ట్రాటెక్ సిమెంట్, హ్యుండయ్‌తో సహా 18 కొత్త కంపెనీలకు చోటు దక్కింది. 111 విభాగాలకు చెందిన 1,620 బ్రాండ్లపై 1.45 లక్షల మంది అభిప్రాయాల ఆధారంగా ఈ ర్యాంకింగ్‌లను రూపొందించినట్లు కాంటార్ తెలిపింది.

# 'డార్క్ ప్యాటర్న్స్‌లో లేం'

## 26 ఇకామర్స్ సంస్థల వెల్లడి

**న్యూఢిల్లీ, నవంబరు 20:** దేశంలోని 26 ఇకామర్స్ కంపెనీలు తమ ప్లాట్ ఫామ్స్‌లో డార్క్ ప్యాటర్న్స్ లేవని స్వయంగా ప్రకటించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. జొమాటో, జెప్టో, స్విగ్గీ, బిగ్ బాస్కెట్, జియో మార్ట్ వంటి ఇకామర్స్ ప్లాట్ ఫామ్స్ ఇందులో ఉన్నట్లు తెలిపింది. డిజిటల్ మార్కెట్ యూజర్ల హక్కుల పరిరక్షణలో ఇదొక ముందడుగు అని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ పేర్కొంది. డార్క్ ప్యాటర్న్స్ ప్రివెన్షన్ అండ్ రెగ్యులేషన్ మార్గదర్శకాలు 2023కు అనుగుణంగానే తమ ప్లాట్ ఫామ్స్ ఉన్నాయని ఆయా కంపెనీలు స్వీయంగా ప్రకటనలు సమర్పించినట్లు తెలిపింది. వినియో గదారులను తప్పుదారి పట్టించే, మోసపూరిత ఆన్‌లైన్ డిజైన్ పద్ధతులను అరికట్టేలా కేంద్రం చర్యలు చేపట్టింది. దీంతో సంబంధితకంపెనీలు అంతర్గతంగా లేదా థర్డ్ పార్టీ ఆడిట్ నిర్వహించి డార్క్ ప్యాటర్న్స్‌ను గుర్తించి తొలగించినట్లు కేంద్రం పేర్కొంది. డార్క్ ప్యాటర్న్స్ ఏవీ తమ ప్లాట్ ఫారాల్లో లేవని ఈ 26 కంపెనీలు ప్రకటించినట్లు సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ సిసిపిఎ పేర్కొంది. ఫాల్స్ అర్జెన్సీ, బాస్కెట్ స్నీకింగ్, కన్‌ఫర్మ్ షేమింగ్, సబ్‌స్క్రిప్షన్ ట్రాప్, ఫోర్డ్స్ యాక్షన్, ఇంటర్ ఫేస్ ఇంటర్ ఫియ రెన్స్, బైట్ అంట్ స్విచ్, డ్రిప్ ప్రైసింగ్, డిస్‌గైజ్డ్ అడ్వర్టైజ్మెంట్స్, ట్రిక్ వర్డింగ్, నాగింగ్, సాస్ బిల్లింగ్, రోగ్ మాల్వేర్స్ వంటివి డార్క్ ప్యాటర్న్స్ కిందకు వస్తాయని తెలిపింది.




ఫార్మ్ ఈజీ, జెప్టో మార్కెట్ ప్లేస్, మింత్రా, ఫ్లిప్ కార్ట్, వాల్ మార్ట్ ఇండియా, బిగ్ బాస్కెట్, మేక్ మై ట్రిప్, జియో మార్ట్, స్విగ్గీ, జొమాటో, బ్లింకిట్, పేజ్ ఇండస్ట్రీస్, విలియమ్ పెన్, రిలయన్స్ జ్యూవెల్స్, క్రియర్ ట్రిప్, రిల యన్స్ డిజిటల్, టాటా 1ఎంజీ, మీషో, ఇక్సిగో, నెట్ మెడ్స్, హోమ్ లెస్, అజియో, డ్యూరో ఫ్లెక్స్, టిరా బ్యూటీ, కూరాడెన్ వంటి సంస్థలు ఈ జాబితాలో ఉన్నాయి. ఆయా ప్లాట్ ఫామ్స్ సొంత ఆడిట్లు పూర్తి చేసి డార్క్ ప్యాటర్న్స్ తొలగించిట్లు ప్రకటనలు చేశాయని కేంద్ర వినియోగదారుల మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది.



# రూ.9వేల కోట్ల అనిల్ అంబాని ఆస్తులు జప్తుచేసిన ఇడి

**ముంబయి, నవంబరు 20:** ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్‌నకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) మరో గట్టి షాక్ ఇచ్చింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) కింద కొనసాగుతున్న దర్యాప్తులో భాగంగా, తాజాగా రూ.1400కోట్ల విలువైన ఆస్తులను ప్రొవిజనల్‌గాజప్తుచేసింది. దీంతో ఈ కేసులో ఇప్పటివరకు జప్తు చేసిన మొత్తం ఆస్తుల విలువ సుమారు రూ.9000కోట్లకు చేరినట్లు అధికార వర్గాలు తెలిపాయి. తాజాగా జప్తు చేసిన ఆస్తులు నవీ ముంబై,చెన్నై,పూణె, భువనేశ్వర్‌లలో ఉన్నట్లు సమాచారం. అనిల్ అంబానీ నేతృత్వంలోని కంపెనీలలో జరిగిన ఆర్థిక అవకతవకలపై ఇడి కొంతకాలంగా విచారణ జరుపుతోంది. ఈ దర్యాప్తులో భాగంగానే తాజా చర్యలు తీసుకున్నారు. ఇదే కేసులో గతంలో ఇడి సుమారు రూ.7500 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసిన విషయం తెలిసిందే.

# లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ



**ముంబయి, నవంబరు 20:** సెన్సెక్స్,నిఫ్టీసూచీలు గురువారం లాభాల్లోనే ముగిసాయి. వరుసలాభాల అనంతరం నష్టాల్లోనుంచి కోలుకున్న సూచీలు రెండోసారి కూడా లాభాల్లోనే నడిచాయి. గ్లోబల్ సెంటిమెంట్ మెరుగుపడటం, ఎన్విడియా పటిష్టమైన ఫలితాలు సాధించడం వంటివి కొంత తోడయ్యాయి. విదేశీ పెట్టుబడులు కూడా దేశీయ మార్కెట్లలోకి పెరిగాయి. సెన్సెక్స్ డెరివేటివ్స్ కాలపరిమితి ముగింపు కూడా కీలకం అయింది. సెన్సెక్స్ నిఫ్టీలు రెండూ కూడా 52 వారాల గరిష్టాన్ని తాకాయి. నిఫ్టీ 26,150 ఎగువనముగిసింది. ఆర్థికసేవలు, ఇంధనం, ఆటో స్టాక్స్‌మద్దతిచ్చాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 446.21 పాయింట్లు లాభపడి 85,632.68 పాయింట్లవద్ద నిలిచింది. నిఫ్టీ 50 కూడా 139.50 పాయింట్లుపెరిగి 26,192,15 పాయింట్లవద్ద ట్రేడింగ్ ముగించింది. ఇంట్రాడేలో రెండుసూచీలు కూడా 52 వారాల గరిష్టాన్ని బ్రేక్‌చేసాయి. గడచిన రెండు సెషన్లలోను సెన్సెక్స్ 1.13శాతం, నిఫ్టీ 1.08శాతం లాభపడ్డాయి. బజాజ్‌ఫైనాన్స్ 2.28శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.01శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 1.42శాతం నిఫ్టీకి మద్దతుగా నిలిచాయి. ఇక బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీ 0.13శాతం ర్యాలీ తీస్తే స్మాల్‌కాప్ సూచీ 0.17శాతం క్షీణించింది. బిఎస్ఇలో 1872 స్టాక్స్ పెరిగాయి. 2304 షేర్లు క్షీణించగా 186 కంపెనీలు స్థిరంగా కొనసాగాయి. పదేళ్ల బెంచ్‌మార్క్ బాండు 0.17శాతంపెరిగి 6.543కి చేరింది. విదేశీ కరెన్సీ మార్కెట్‌లో డాలరుతో రూపాయి మారకం విలువలు 88.71వద్ద తచ్చాడింది. అంతకుముందు రోజు 88.48 వద్దముగిస్తే తాజాగా 88.71వద్దకు చేరింది. ఎంసిఎక్స్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ డిసెంబరు 5నాటికి 0.28శాతం క్షీణించి 1,22,710రూపాయలుగా నమోదయ్యాయి. ఇక కమోడిటీ మార్కెట్‌లో బ్రెంట్‌ముడిచమురు జనవరి సెటిల్‌మెంట్‌చేసింది 49 సెంట్లు లాభపడి బ్యారెల్‌కు 64 డాలర్లుగా కొనసాగింది. బయోకాన్ సంస్థ నేటి మార్కెట్‌లో 3.50శాతం క్షీణించి 395.50వద్ద నడిచింది. లోకేష్ మెషిన్స్‌కూడా 4.89శాతం క్షీణించింది. తిలక్‌నగర్ ఇండస్ట్రీస్ 3.40శాతం లాభపడితే ట్రాన్స్‌రైల్‌లైటింగ్ కూడా 2.26శాతం లాభపడింది.ఈప్యాక్ ప్రిఫబ్ టెక్నాలజీస్ 4.85శాతంపెరిగింది. మహీంద్ర హాలిడేస్ అండ్ రిసార్ట్సు కూడా 3.26శాతం పెరిగింది. అలాగే గ్లోబస్ స్పిరిట్స్ 2.22శాతం క్షీణించింది. మాన్ ఇండస్ట్రీస్ 4.04శాతం, గుజరాత్ ఇండస్ట్రీస్ పవర్‌కంపెనీ 1.56శాతం చొప్పున పెరిగాయి. ఇక ఐపిఒలపరంగా ఎక్సెల్‌సాఫ్ట్ టెక్నాలజీస్ 6.72 రెట్లు ఎక్కువ కొనుగోళ్ల బిడ్లు వచ్చాయి. 19 నవంబరున ప్రారంభించిన 21వ తేదీ ముగిసింది. ఐపిఒ ఇష్యూధర రూ.11 నుంచి రూ.120 చొప్పున ప్రకటించింది.

# మందగమనంలో కీలకరంగాల ఉత్పాదకత!

**న్యూఢిల్లీ, నవంబరు 20:** భారత్‌లోని కీలకరంగాల ఉత్పత్తి స్థిరంగా కొనసాగింది. అక్టోబరులో ఎనిమిది కీలక పరిశ్రమల ఉత్పత్తి 162.4 పాయింట్లవద్దనే నిలిచింది. గత ఏడాది అక్టోబరుతో పోలిస్తే యధాతథస్థితిని నమోదు చేసింది. ఎరువులు, ఉక్కు, సిమెంట్, పెట్రోలియం రిఫైనరీ ఉత్పత్తులు అక్టోబరులో సానుకూల వృద్ధిని నమోదుచేసాయి. ఎనిమిది కీలక రంగాలు కూడా భారత పారిశ్రామిక ఉత్పత్తికి 40శాతం వాటా అందిస్తున్నాయి. సెప్టెంబరులో 3.3శాతం వృద్ధినమోదుచేసినా అక్టోబరులో నిలకడగా కొనసాగింది. ఏప్రిల్‌నుంచి అక్టోబరు వరకూ సమిష్టివృద్ధి 2.5శాతంగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. బొగ్గు ఉత్పత్తి 8.5శాతం క్షీణించింది. ముడిచమురు ఉత్పత్తికూడా 1.2 శాతం తగ్గింది. గత ఏడాదితో పోలిస్తే క్షీణత నమోదుచేసింది. సమిష్టిగా ఏప్రిల్ అక్టోబరు వరకుకూడా 1.1శాతం క్షీణించింది. ఇక సహజ వాయు ఉత్పత్తికూడా 5శాతంక్షీణించింది. పెట్రోలియం శుద్ధి ఉత్పత్తులు మాత్రం 4.6 శాతం పెరిగింది. ఇక ఎరువులు ఉత్పత్తి పరంగా 7.4 శాతం పెరిగింది. ఉక్కు ఉత్పత్తిలో కూడా 6.7శాతం వృద్ధిని నమోదుచేసింది. ఏడునెలల కాలంలో సమిష్టిగా 10.3శాతంవృద్ధిని నమోదు చేసింది. ఇక సిమెంట్ ఉత్పత్తిపరంగా చూస్తే 5.3శాతంగా ఉంది. ఏడునెలల కాలానికికూడా 7.3శాతం వృద్ధిని నమోదుచేసినట్లు ప్రభుత్వ గణాంకాలు చెపుతున్నాయి.

# ఐదేళ్లలో 500 బిలియన్ డాలర్లకు భారత్ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిరంగం!



**న్యూఢిల్లీ, నవంబరు 20:** భారత్ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిరంగం 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు చేరుకోగలదని ప్రైస్‌వాటర్‌కూపర్స్ అంచనావేసింది. ప్రస్తుతం ఉన్న 282 బిలియన్ డాలర్ల టర్నోవర్‌కు మంచి వృద్ధి అవకాశాలున్నాయని అంచనావేసింది. ప్రపంచస్థాయిలో సరఫరా చెయిన్స్, దేశీయంగా కూడా పటిష్టమైన డిమాండ్, పాలసీ ఆధారిత ప్రోత్సాహకాలు వంటివి ఇందుకు దోహదంచేస్తున్నట్లు అంచనావేసింది. నీతి ఆయోగ్ పాలసీ లక్ష్యాలు, ప్రభుత్వ మద్దతు, మౌలికవసరుల ఆధునీకరణ, వ్యూహాత్మక పెట్టుబడులతో ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు భారీగా ఉంటాయని పిడబ్ల్యుసి అంచనావేసింది. మొబైల్‌ఫోన్లు, సెమికండక్టర్లు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ వంటివాటిలో వృద్ధికి అవకాశాలు ఎక్కువ ఉన్నట్లు అంచనావేసింది. భారత్‌ప్రపంచంలోనే రెండో అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌తో ఉంది. ఈ మొబైల్‌మార్కెట్, వేరబుల్స్ రంగాన్ని 2030 నాటికి 159 బిలియన్ డాలర్లకు పెంచాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఐటి హార్డ్‌వేర్ మార్కెట్ 32 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈ రంగంలో డేటా సర్వర్లకు అత్యధిక డిమాండ్ ఉంది. డిజిటైజేషన్ వృద్ధి, కృత్రిమమేధ అమలు, క్లౌడ్ సేవలతో మరింత వృద్ధికి ఆస్కారం ఉందని ప్రైస్‌వాటర్‌కూపర్స్ తెలిపింది. ఇక భారత టెలికాం మార్కెట్ గడచిన ఐదేళ్లలో ఆరురెట్లు పెరిగింది. 65శాతం 5జి డేటా 2026నాటికి వృద్ధిచెందుతుందని అంచనా. అందువల్లనే నెట్‌వర్క్ ఇన్‌ఫ్రా, ఎలక్ట్రానిక్స్ సంబంధిత పరికరాలకు డిమాండ్ పెరుగుతుందని అంచనావేసింది. ఇక ఈవీఛార్జర్లు, స్మార్ట్ ఉత్పత్తి వ్యవస్థలు ఆటోమేషన్ టెక్నాలజీలు మరింతగా పెరుగుతాయని పిడబ్ల్యుసి అంచనావేసింది. అయితే ఇందుకు మూలధన వ్యయం సవాలుగా మారుతుంది. ఇన్‌ఫ్రా ఆధునీకరణ, రవాణా వ్యవస్థలు, దీర్ఘకాలిక పాలసీల అమలు, సులభశైలి వాణిజ్యం అమలుకు రావాలి. అందువల్లనే భారత్ పబ్లిక్‌ప్రవేటు భాగస్వామ్యాన్ని ఎక్కువ ప్రోత్సహిస్తోంది. దీనికి తోడు మేకిన్ ఇండియా, మేడిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ ప్రణాళికలు కార్యాచరణలతో విదేశీ కంపెనీలు భారత్ భాగస్వామ్యంతో దేశంలోనే ఉత్పత్తికి ముందుకువస్తున్నాయి. లేదా టెక్నాలజీని నూరుశాతం బదలీకిసైతం అంగీకరిస్తున్నాయి. వాటిలో ఫాక్స్‌కాన్, యాపిల్, వేదాంత వంటి భారీ సంస్థలు పెట్టుబడులకు వస్తున్నాయి. వారు విస్తరణకు వెళ్లడం లేదా సెమికండక్టర్, ఎలక్ట్రానిక్స్ హార్డ్‌వేర్‌లో ప్రవేశించడం వంటివిచేస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps